**మంచిమాట**

తన ధన నష్టాన్ని, తన మానసిక దురవస్థను, తన ఇంట్లోని కలహాల్ని, తనకు జరిగిన మోసాన్ని, తాను పొందిన అవమానాన్ని... నలుగురికీ తెలియనివ్వకపోవడం వివేకి లక్షణం.



నిజాల నిగ్గు తేల్చే

# చర్చ

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155



తెలంగాణ , సంపుటి : 28 సంచిక : 66 ఆదివారం, నవంబర్ 30, 2025 , పేజీలు - 12 వెల : 2/-




# సింగరేణి భవిష్య(త్తో)త్తు అంధకారం

- పారదర్శానికి పాతర - అవినీతి జాతర
- 25 సంవత్సరాల సుదీర్ఘ టెండర్ ప్రక్రియ పై ఆందోళన
- పెద్ద ఎత్తున లాబీయింగ్
- తలొగ్గిన యాజమాన్యం
- తెర వెనుక కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఉన్నారా ?

**చర్చ, హైదరాబాద్ :** 120 సంవత్సరాలకు పైగా ఘన చరిత్ర కలిగిన సింగరేణి సంస్థలో ప్రస్తుతం జరుగుతున్న కొన్ని పనుల వల్ల అవినీతి మరకలు అంటుకున్నయన్న వార్త కార్మికుల్లో "చర్చ"జరుగుతుంది. దేశంలో రెండో అతిపెద్ద బొగ్గును ఉత్పత్తి చేసే సంస్థగా పేరున్న సింగరేణిలో వేల కోట్ల రూపాయల పనులు ప్రతీ ఏటా జరగడం సర్వసాధారణం. బొగ్గు ఉత్పత్తిపరంగా టెక్నాలజీని అందిపుచ్చుకోవడం ఆ సంస్థ ఎప్పుడూ ముందే ఉంటుంది. అందుకే దేశంలో ఆన్‌లైన్ కోల్ లింకేజ్‌ను మొదటిగా సారిగా అమలు చేసిన సంస్థగా సింగరేణికి పేరుంది. సింగరేణి సంస్థ అంటే పీఎస్ యూ (పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్) కింద ఉంది. అంటే ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా 51 శాతం, కేంద్ర ప్రభుత్వ వాటా 49 శాతంగా ఉంటుంది. అయితే ఇక్కడే అసలు తతంగం...దాగి ఉంటుంది. రాష్ట్రంలో ఒకరిద్దరు మంత్రులను, కేంద్రంలో ఒకరిద్దరు మంత్రులను తమ చెప్పుకోతల్లో పెట్టుకున్న బాడా సంస్థలు పారదర్శకంగా సాగాల్సిన కొన్ని టెండర్లను తమకు అనుకూలంగా మలుచుకుని ప్రజల సొమ్మును, సంస్థ పై ఆశలు పెట్టుకున్న కార్మికుల, వారి కుటుంబాలపై మోయలేని భారాన్ని మోపుతున్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలకు నిజం చేకూర్చే విధంగా ఇటీవల కాలంలో ఆ సంస్థ తీసుకున్న నిర్ణయాలు ఒక రకంగా పెద్ద దుమారాన్నే రేపుతున్నాయి. సింగరేణి సంస్థ భవిష్యత్తు ఏ దిశలో వెళ్తుందో అనే ప్రశ్న కార్మికుల్లో ప్రస్తుతం నెలకొని తీవ్రంగా చర్చనీయాంశమైంది. సంస్థలో గని అభివృద్ధి కార్యక్రమాల పేరుతో ఏకంగా 25 సంవత్సరాలపాటు ఓవర్ బర్డెన్ రిమూవల్, బొగ్గు తవ్వకాలు, డెవలప్మెంట్ పనులను ఒకే టెండర్ పేరుతో ఒకే సంస్థకు అప్పగించేందుకు యాజమాన్యం రంగం సిద్ధం అవుతున్నట్టు సమాచారం. ఒకవేళ ఇదే జరిగితే ఒకే సంస్థకు 25 ఏళ్ల వరకు గుండు"గుత్తా"గా పనులు అప్పగించిన అపకీర్తిని ఆ సంస్థ మోయకతప్పుదు. ఈ ప్రతిపాదన వెలుగులోకి రావడంతో సంస్థలో పనిచేస్తున్న కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.

### 25 ఏళ్ల రేట్లు ఎలా నిర్ణయించారు...?

కేవలం రాజకీయ నాయకుల ఒత్తిళ్ల కారణంగానే ఒక సంస్థకు లాభం చేకూర్చే విధంగా సింగరేణి యాజమాన్యం గుడ్డిగా ఈ నిర్ణయం తీసుకుందని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, సంస్థను నమ్ముకుని ప్రత్యక్షంగా పరోక్షంగా తెలంగాణ రాష్ట్రంలో కొన్ని వేల కుటుంబాలు ఆధారపడ్డాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ద్రవ్యోల్బణం, మార్కెట్ మార్పులు, డీజిల్ ధరలు, యంత్రాల రేట్లు ఇవన్నీ సంవత్సరానికొక రూపంలో మారుతుంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో 25 ఏళ్ల కాలానికి రేట్లు ఎలా ఫిక్స్ చేశారనే దానిపై సవాలక్ష సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థల్లో టెండర్ ప్రక్రియను కనీసం ఐదు సంవత్సరాలు కేటాయిస్తారు. లేదంటే పదేళ్ల కాలపరిమితి విధించడం కూడా అత్యంత అరుదుగా జరిగే ఘటన. అయితే ఎందుకో సింగరేణి సంస్థ ఈ టెండర్ ప్రక్రియ విషయంలో మాత్రం కొంత అనాలోచిత మిగతా 2లో...

## డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు

- అప్రమత్తంగా ఉండాల్సిన తరుణం - ఫేక్ కాల్స్ ఎత్తి సమాచారం ఇవ్వరాదు - అనుమానం ఉటే 1930కు ఫిర్యాదు చేయాలి - ప్రజలను అప్రమత్తం చేసిన హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్



**హైదరాబాద్,నవంబర్ 29:** డిజిటల్ అరెస్ట్ పేరుతో దేశవ్యాప్తంగా పెరుగుతున్న కొత్త రకం సైబర్ మోసాల నేపథ్యంలో హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ యూనిట్ తాజాగా ప్రజలకు ముఖ్య హెచ్చరిక జారీ చేసింది. ఇలాంటి మోసాలు హైదరాబాద్‌లో కూడా విస్తరిస్తున్నాయి. నకిలీ పోలీస్, సీబీఐ, ఈడీ, కస్టమ్స్, లేదా కోరియర్ కంపెనీల అధికారులుగా నటిస్తూ కాల్‌చేసే మోసగాళ్లు, మనీ మిగతా2లో...




## భూములు అమ్ముకునే కుట్ర

గ్లోబల్ సమ్మిట్ పేరుతో రియల్ వ్యాపారం

సిఎం రేవంత్‌పై సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ ఆరోపణలు

## వేగంగా మామునూరు విమానాశ్రయ నిర్మాణం

- ముందుగా ఏటీఆర్ విమానాలు నడుపుతాం
- చురుకుగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు
- అమృత్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు మంజూరు
- వరంగల్ పర్యటనలో మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి




## శ్రీలంకను ఉక్కిరిబిక్కిరి చేసిన దిత్వా..


- 123 మంది దుర్మరణం




## తిరుమల కల్తీనెయ్యి కేసు

- మరో 11మందిని నిందితులుగా చేర్చిన అధికారులు





## తెలంగాణలో రాజకీయ కోలాహలం

**ముగిసిన తొలిదశ నామినేషన్ల గడువు**

**హైదరాబాద్,నవంబర్ 29 :** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోలాహలం కొనసాగుతోంది. రాష్ట్రంలో తొలి విడత పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ పక్రియ గురువారం ప్రారంభమైన విషయం తెలిసిందే. శనివారంతో మొదటి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల గడువు ముగిసింది. తొలి రోజే సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు అభ్యర్థుల నుంచి భారీ స్పందన మిగతా2లో...

## 1 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

రాజ్‌నాథ్ అధ్యక్షతన నేడు అఖిలపక్ష భేటీ






## కెసిఆర్ ఎప్పుడు రావాలో అప్పుడే వస్తారు

కొందరు మూర్ఖులు కనిపించడం లేదంటున్నారు

కెసిఆర్‌ది దొంగదీక్ష అన్న వారికి ఉద్యమం ఏంతెలుసు

కాంగ్రెస్ నేతలపై మండిపడ్డ బిఆర్‌ఎస్ నేత కెటిఆర్

**హైదరాబాద్,నవంబర్ 29 :** కొందరు మూర్ఖులు కేసీఆర్ కనిపించడం లేదని అంటున్నారని.. గోడకు వేలాడదీస్తే తుపాకీ కూడా మౌనంగానే ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెం ట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ లేకపోతే తెలం గాణ లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వారు కేసీ ఆర్‌ను విమర్శిస్తున్నారని మండిపడ్డారు. పీసీసీ అధ్యక్షుడు కేసీఆర్ దీక్ష.. దొంగ దీక్ష అని మాట్లాడుతున్నారని.. అడ్డమైన మాటలు కొం దరు మాట్లాడు తున్నారంటూ ఫైర్ అయ్యారు. సింహం తన గాధను తాను చెప్పుకోకపోతే, వేటగాడు చెప్పే పిట్టకథనే నిజం అనుకుంటారు అంటూ కేటీఆర్ పేర్కొన్నారు. దీక్షా దివస్ మిగతా2లో...

# సింగరేణి భవిష్యత్తు అంధకారం !

(మొదటి పేజీ తరువాయి)

విధానాలతో ముందుకు వెళ్లినట్లు ఆర్థిక నిపుణులు తీవ్ర సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. వారి అంచనాల ప్రకారం, ఈ విధానం కొనసాగితే సింగరేణికి రూ10 వేల కోట్లు పైగా నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

**టెండర్ ప్రక్రియ చేయాల్సింది ఇలా**

సింగరేణి సంస్థలో అన్ని టెండర్లను అధికారికంగా ఎస్సీసీఎల్ ఈ– ప్రొక్యూర్మెంట్ పోర్టల్, టీఎస్ టీఎస్ తెలంగాణ స్టేట్ ఈ ప్రొక్యూర్మెంట్, సింగరేణి సంస్థ నడుపుతున్న అధికారిక వెబ్సైట్లో అదేవిధంగా దినపత్రికలలో అధికార ప్రకటన వెలబడుతుంది. ఆయా టెండర్లకు సంబంధించిన పని విధానం, అంచనా వ్యయం, అర్హతలు, డెడ్లైన్ వేర్వేరుగా ఇచ్చి ఉంటాయి. ఎస్సీసీఎల్ ఈ– ప్రొక్యూర్మెంట్ (ఆన్ లైన్) విధానంలో ఎన్ఐటీ (నోటీస్ ఇన్విటింగ్ టెండర్), బిడ్ సమర్పించడం, కోరిజండం, బిడ్ ఓపెనింగ్, వర్క్ ఆర్డర్ ఇష్యూ ఇవన్నీ ఈ– ప్రొక్యూర్మెంట్ ద్వారా జరుగుతాయి. దాదాపుగా అనేక ప్రభుత్వ రంగ సంస్థల్లో నాలుగు రకాలుగా టెండర్లను విభజిస్తారు. అందులో ఓపెన్ టెండర్ విధానం ఇందులోఎవరైనా అర్హత ఉన్న కాంట్రాక్టర్ ఫైల్ చేయవచ్చు. ఈ విధానంలో ఎక్కువగా పారదర్శకంగా టెండర్ ప్రక్రియ కొనసాగే అవకాశం ఉంటుంది. రెండోది లిమిటెడ్ టెండర్ ప్రక్రియ ఇందులో కేవలం ప్రీ–క్వాలిఫైడ్, షార్ట్లిస్ట్ అయిన కాంట్రాక్టర్లకే అవకాశం ఉంటుంది. గతంలో పని చేసిన విధానం, వర్క్ క్వాలిటీ ఆధారంగా పనులు అప్పగిస్తారు. మూడోది స్పాట్ ఈ– టెండరింగ్ విధానం ఇందులో అర్జెంట్ వర్క్ లేదా మెటీరియల్ కోసం తక్షణం టెండర్ పెడతారు. రివర్స్ ఆక్షన్ విధానం చాలా తక్కువ సందర్భాల్లో ఒక కాంట్రాక్టు పనిని ఒకరి లేదా ఒక సంస్థకు లబ్ది జరిగేలా పనులు అప్పగించారని భావిస్తే రివర్స్ ఆక్షన్ కు వెళ్ళే అవకాశం ఉంటుంది. గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఇచ్చిన టెండర్లను వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రివర్స్ ఆక్షన్ విధానంలో తిరిగి టెండర్లను ఆహ్వానించింది. ఈ విధానంలో ఆన్లైన్లో నమోదు చేసిన ధరను కిందకు తీసుకొచ్చే అవకాశాలు ఉంటాయి.

**ఎండీఓ మోడల్తో ప్రాజెక్టులన్నీ ప్రైవేటైజేషన్ వైపు...?**

సింగరేణి సంస్థ ఆధీనంలో ఉన్న ప్రస్తుత ఓవర్ బర్డెన్ రిమూవల్ కాంట్రాక్టులు ముగిసిన తర్వాత, ప్రతి కోల్ బ్లాక్ను ఎండీఓ ( మైన్ డెవలప్మెంట్ అండ్ ఆపరేషన్స్) మోడల్లో 25 ఏళ్లకు ప్రైవేట్ సంస్థలకు అప్పగించే అవకాశం ఉందన్న వార్తలు ఉద్యోగుల్లో భయాందోళన కలిగిస్తున్నాయి. ఒకవేళ ఇదే ధోరణి కొనసాగితే సింగరేణి రాష్ట్ర ఆధీనాన్ని కోల్పోయే ప్రమాదం ఉందనేది బహిరంగ రహస్యమే. మెలిమెల్లిగా సంస్థ ప్రైవేట్ కంపెనీల ఆధీనంలోకి వెళ్లిపోయే అవకాశం కూడా లేకపోలేదు. కార్మికుల ఉద్యోగ భవిష్యత్తు గాఢ అంధకారంలో పడిపోవటం ఖాయంగా కనిపిస్తోందని కార్మికులు చెబుతున్నారు.

**సింగరేణి ట్రాన్స్పోర్టేషన్ టెండర్లపై మరో వివాదం**

సింగరేణి లో ట్రాన్స్పోర్టేషన్ టెండర్లపై వివాదాలు మరోమారు వెలుగులోకి వస్తున్నాయి. కోల్ ట్రాన్స్పోర్టేషన్, ఇసుక ట్రాన్స్పోర్టేషన్ వంటి కీలక టెండర్లను ఎన్ఐటీ (నోటీస్ ఇన్వైటింగ్ టెండర్) రూపంలో పిలుస్తున్నప్పటికీ, రివర్స్ ఆక్షన్ విధానంలో జరిగే రేటు నిర్ణయ ప్రక్రియలో అనుమానాస్పద మార్పులు చోటుచేసుకున్నాయన్న ఆరోపణలు కార్మికుల్లో, కాంట్రాక్టర్ వర్గాల్లో చర్చకు దారి తీశాయి.

**కాంట్రాక్టర్లకు అనుకూలంగా టెండర్ షరతుల్లో మార్పులా...?**

టెండర్లోని షరతులు, అర్హతలు, పరిమాణాల్లో మార్పులు చేయడం ద్వారా కొందరు కాంట్రాక్టర్లకు లబ్ధి చేరేలా వారికి అనుకూలమైన విధంగా సింగరేణి యాజమాన్యం వ్యవహరిఒచిందన్న వార్తలు బయటకు వస్తున్నాయని తెలుస్తోంది. ట్రాన్స్పోర్టేషన్ సెక్టార్లో పెద్ద మొత్తంలో డబ్బు, పలుకుబడి నడుస్తుండటంతో ఈ పరిణామాలు సింగరేణికి నేరుగా కోట్ల రూపాయల నష్టం కలిగించాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**విజిలెన్స్ విభాగానికి ఫిర్యాదులు విచారణ జరిగినా చర్యలేవీ...?**

ఈ టెండర్ ప్రక్రియపై వచ్చిన ఫిర్యాదులను సింగరేణి విజిలెన్స్ విభాగానికి పంపినట్లు తెలిసింది. విజిలెన్స్ అధికారులు టెండర్ డాక్యుమెంట్లు, రివర్స్ ఆక్షన్ రికార్డులు, నిర్ణయాలను పరిశీలించినట్లు సమాచారం. అంతేకాకుండా కొంతమంది కాంట్రాక్టర్లు కూడా స్వయంగా విజిలెన్స్కు ఫిర్యాదులు చేసినట్టు తెలుస్తోంది. అయితే, విచారణలు జరిగినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం కార్మికుల్లో అసంతృప్తికి దారితీస్తోంది.

**సింగరేణికి కోట్ల రూపాయల నష్టమా?**

రేట్లు కృత్రిమంగా పెరగడంతో లేదా టెండర్ షరతులు మార్పు చేయడంతో, ట్రాన్స్పోర్టేషన్ ఖర్చు గత సంవత్సరాలతో పోలిస్తే గణనీయంగా పెరిగినట్లు కార్మికులు చెబుతున్నారు. దీంతో సంస్థకు కోట్ల రూపాయల నష్టం జరిగిందని అంచనా వేస్తున్నారు. ఇక విజిలెన్స్ రిపోర్టులు బయటకు రాకపోవడం పట్ల కూడా కార్మిక సంఘాలు ప్రశ్నిస్తున్నారు. పారదర్శకత కోసం రివర్స్ ఆక్షన్ రికార్డులపై శ్వేత పత్రం విడుదల చేయాలని, విజిలెన్స్ రిపోర్టులను వెలువరించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నప్పటికీ ఈ నష్టానికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కార్మికులు కాంట్రాక్టర్లు డిమాండ్ చేస్తున్నారు. సంస్థ ప్రతిష్ఠ, పారదర్శకత, నిధుల రక్షణ ఇలాంటి కీలకమైన అంశాలు పరిగణలోకి తీసుకొని సింగరేణి యాజమాన్యం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాల్సి ఉంది.

**ఉద్యోగ భద్రతపై కార్మికుల్లో ఆందోళన**

25 ఏళ్లపాటు ఒకే సంస్థకు అన్ని పనులను అప్పగిస్తే, ప్రస్తుత కార్మికులకు పని భద్రత తీవ్రమైన సమస్యగా మారుతుందని కార్మికులు చెబుతున్నాయి. ప్రైవేట్ కంపెనీలకు ప్రాజెక్టులు అప్పగిస్తే, వారికి నచ్చిన వారినే పనుల్లో తీసుకునే ప్రమాదం ఉందని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. తమకు అనుకూల కాంట్రాక్టర్లను మాత్రమే పనిలోకి తీసుకునే అవకాశం పెరుగుతుందని వారు స్పష్టం చేస్తున్నారు. ఇటీవల కాలంలో టెండర్ దక్కించుకున్న సంస్థలు ఆ పనులు వారు చేయకుండా సబ్ టెండర్లు వేసి మరొక సంస్థకు అప్పగించడం ఒక ఆనవాయితీగా మారుతోంది. నూతన నియామకాలపై దృష్టి కేంద్రీకరించి స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించాల్సిన సింగరేణి సంస్థ ఆ దిశగా అడుగులు వేయడంలో మాత్రం తప్పటడుగులు వేస్తోంది.

# వేగంగా మామునూరు విమానాశ్రయ నిర్మాణం

**హన్మకొండ,నవంబర్ 29 :** వరంగల్ విమానాశ్రయం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని నిర్ణయించామని కేంద్రమంత్రి కిషన్రెడ్డి వెల్లడించారు. ఇక్కడి నుంచి ముందుగా ఏటీఆర్ విమా నాలు నడపాలని భావిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్రెడ్డి శనివారం వరంగల్లో పర్యటిం చారు. పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీ క్షించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఆ తర్వాత పౌరుల స్పందన బట్టి మరిన్ని సర్వీసులు నడుపుతాం అన్నారు.. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు కూడా వేగంగా సాగుతున్నాయి. అమృ త్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు మంజూరయ్యాయి. కాజీపేట రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని చెప్పామని అన్నారు. హృదయ్ పథకం కింద పురాతన ఆలయాల పునరుద్ధ రణకు కేంద్రం నిధులు ఇచ్చింది. రామప్ప ఆలయం అభివృద్ధి కోసం కేంద్రం రూ.146 కోట్లు ఖర్చు చేస్తోందని కిషన్రెడ్డి వివరించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్కి చిత్తశుద్ధి లేదని కిషన్రెడ్డి విమర్శలు చేశారు. బీసీలకు కాంగ్రెస్ అన్యాయం చేసిందని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్దే పూర్తి బాధ్యత అని.. ఈ విషయంలో ఆ పార్టీది కపటనాటకమని ఎద్దేవా చేశారు. బీజేపీకి ప్రధాన శత్రువు కాంగ్రెస్ మాత్రమే అని స్పష్టం చేశారు. రిజర్వేషన్లపై బీఆర్ఎస్కు మాట్లాడే నైతికత లేదని ఆక్షేపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు బీసీలకే కేటాయిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఫిరాయింపులను ప్రోత్స హించాయని మండిపడ్డారు. బీసీలకు ఇచ్చే సీట్లలో ముస్లింలు పోటీచేసే అవకాశం ఉందని.. ఇది బీసీలకు అన్యాయం చేసినట్లు కాదా...? అని ప్రశ్నించారు. మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందని స్పష్టం చేశారు కిషన్రెడ్డి.మామునూరు ఎయిర్పోర్ట్కు సంబంధించిన భూసేకరణ చివరి దశలో ఉందని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ నుంచి పరిశ్రమలు పోతే మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడతారని.. ఈ విషయంపై తాము పోరాడుతున్నామని చెప్పుకొచ్చారు. పరిశ్రమలపై సీఎం రేవంత్రెడ్డి ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని కిషన్రెడ్డి పేర్కొన్నారు.

# 1 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

**న్యూఢిల్లీ,నవంబర్ 29 :** పార్లమెంటు శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 19వ తేదీ వరకూ ఈ సమావేశాలు జరుగుతాయి. సమావేశాలకు ముందు సంప్రదాయంగా నిర్వహించే అఖిలపక్ష సమావేశాన్ని ఆదివారం ఉదయం 11 గంటలకు నిర్వహించ నున్నారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ అఖిలపక్ష సమావేశం జరుగనుంది. పార్లమెంటు సమావేశాలు సజావుగా జరిగేలా సహకరించాలని కేంద్రం కోరనుంది. సోమవారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పలు అంశాలపై చర్చకు విపక్షం కసరత్తు చేస్తోంది. సర్తో సహా ఢిల్లీ కాలుష్యం తదితర అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. ఇకపోతే కీలకమైన పౌర అణు ఇంధన రంగంలో ప్రైవేటు రంగానికి ఆహ్వానం పలికేందుకు ఉద్దేశించిన 'ది ఆటమిక్ ఎనర్జీ బిల్లు–2025'తో సహా 10 కీలక బిల్లులు సభ ముందుకు రానున్నాయి. పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న కీలకమైన బిల్లులలో 'ది ఆటకమిక్ ఎనర్జీ బిల్లు–2025'తో పాటు సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు (ఎస్ఎంసి)–2025, జాతీయ రహదారుల (సవరణ) బిల్లు, అర్బిట్రేషన్, కాన్సిలియేషన్ (సవరణ) బిల్లు, ఇన్సూరెన్స్ చట్ట (సవరణ) బిల్లు, ఇన్సాల్వెన్సీ, దివాలా కోడ్ (సవరణ) బిల్లు, కార్పొరేట్ చట్ట (సవరణ) బిల్లు, ది హైయర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లు–2025, ది మణిపూర్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (సవరణ) బిల్లు–2025, జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు–2025 ఉండనున్నాయి. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా చట్టం–1992, డిపాజిటరీస్ చట్టం–1996, సెక్యూరిటీస్ కాంట్రాక్ట్స్ (నియంత్రణ) చట్టం–1956లను విలీనం చేసేందుకు 'సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు–2025'ను కేంద్రం తీసుకువస్తోంది. జాతీయ రహదారుల విస్తరణ, పొడిగింపుకోసం అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగంగా, అత్యంత పారదర్శకంగా జరిగేందుకు వీలుగా నేషనల్ హైవేస్ (సవరణ) బిల్లును తెస్తోంది. చేయని తప్పులకు కంపెనీ డైరెక్టర్లు బాధ్యులు అవుతున్నందున అవాంఛనీయ దర్యాప్తు, విచారణల నుంచి రక్షణ కల్పించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఆర్బిట్రేషన్, కాన్సిలేషన్ చట్ట సవరణ బిల్లును పార్లమెంటులో కేంద్రం ప్రవేశపెట్టనుంది. దీనిపై సూచనల కోసం కమిటీకి సిఫారసు చేసే అవకాశం ఉంది. కాగా, ది హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లుతో ఏకీకృత ఉన్నత విద్యా కమిషన్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం కొత్త బిల్లు తీసుకురానుంది. కాగా, చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంతాన్ని రాజ్యాంగంలోని 240వ అధికరణ పరిధిలోకి తెచ్చే బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడతారని అనుకున్నప్పటికీ అలాంటి ఆలోచన ఏదీ లేదని ఇటీవల కేంద్రం ప్రకటించింది.

# తిరుమల కల్తీనెయ్యి కేసు

## - మరో 11మందిని నిందితులుగా చేర్చిన అధికారులు

**తిరుమల,నవంబర్ 29 :** తితిదే కల్తీ నెయ్యి కేసులో సీబీఐ నేతృత్వంలోని సిట్ విచారణ వేగవంతం చేసింది. కేసు నమోదు చేసిన సమయంలో 15 మందిని, ఆ తర్వాత 9 మందిని నిందితులుగా పేర్కొన్న సిట్.. తాజాగా మరో 11 మందిని నిందితులుగా చేరుస్తూ నెల్లూరు ఏసీబీ కోర్టులో మెమో దాఖలు చేసింది. వారిలో ఏడుగురు తితిదే ఉద్యోగులు ఉన్నారు. 2019–2024 మధ్య తితిదే కొనుగోలు విభాగంలో పని చేసిన జీఎంలు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లపై సిట్ కేసులు నమోదు చేసింది.

# కెసిఆర్ ఎప్పుడు రావాలో అప్పుడే వస్తారు

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ... కేసీఆర్ ఎప్పుడు బయటకు రావాలో అప్పుడే వస్తారని తెలిపారు. ఎదురుదాడి ఎలా చెయ్యాలో కేసీఆర్కు తెలిసినంతగా ఇంకెవరికీ తెలియదన్నారు. నాయకుడిని నాయకుడే అంటారని.. అర్భకుడిని అర్భకుడే అంటారంటూ వ్యాఖ్యలు చేశారు. ఇలా మాట్లాడితే తనకు అహంకారం అంటారని.. కానీ తాను ఇలానే మాట్లాడుతానని.. ఏం చేసుకుంటారో చూసుకోండి అని అన్నారు. మహాభారతంలో పాండవులు హీరోలు.. విలన్లు కౌరవులు అని.. అలాగే రామాయణంలో హీరో శ్రీరాముడు... విలన్ రావణుడని తెలిపారు. ఇప్పుడు తెలంగాణ కథలో హీరో ఉన్నాడు... శకునులు, మారీచులు ఉన్నారంటూ కామెంట్స్ చేశారు. చరిత్రను మలుపు తిప్పిన రోజు కేసీఆర్ దీక్ష చేసిన రోజు అని చెప్పుకొచ్చారు. సచ్చుడో తెలంగాణ వచ్చుడో అన్న కేసీఆర్ నినాదం సునామీ సృష్టించిందన్నారు. కేసీఆర్ దీక్ష విఫలం కావాలని చాలా మంది ప్రయత్నం చేశారని ఆరోపించారు. తెలంగాణ ఉన్నంత కాలం కేసీఆర్ అనే పదాన్ని ఎవరూ తుడిచివేయలేరని స్పష్టం చేశారు. టైం బాగాలేనప్పుడు గ్రామ సింహాలు కూడా పులుల్లా గర్జిస్తాయంటూ ఎద్దేవా చేశారు. ఎన్నడూ జై తెలంగాణ అననోళ్ళు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. మొదటి నుంచి విలన్ పాత్ర పోషిస్తున్నది కాంగ్రెస్ పార్టీ అంటూ విరుచుకుపడ్డారు. పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి బైఎలక్షన్స్కు రావాలంటూ సీఎం రేవంత్కు మాజీ మంత్రి సవాల్ విసిరారు.

# కర్నాటకలో మళ్లీ రాజకీయ సెగ

**బెంగళూరు,నవంబర్ 29 :** కర్నాటక సీఎం సిద్ధరామయ్య ఇంట్లో ఇవాళ డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ బ్రేక్ఫాస్ట్ చేశారు. గత కొన్నాళ్ల నుంచి కర్నాటకలో అధికార మార్పిడి జరిగే అవకాశం ఉంటుందని ఊహాగానాలు వినిపిస్తున్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత సంతరించు కున్నది. వచ్చే ఏడాది ఏప్రిల్ వరకు శివకుమార్ సీఎం బాధ్యతలు అప్పగిస్తారన్న వార్తలు వ్యాపిస్తు న్నాయి.ఆ ఇద్దరు నేతల భేటీ కీలకంగా మారింది. డీకే శివకుమార్తో ఇవాళ బ్రేక్ఫాస్ట్ చేశానని సీఎం సిద్ధరామయ్య తన ఎక్స్ అకౌంట్లో పోస్టు చేశారు. కావేరి రెసిడెన్స్లో సీఎం సిద్ధరామయ్యతో ఉదయం అల్పాహారం తీసుకున్నట్లు శివకుమార్ కూడా ట్వీట్ చేశారు. కర్నాటక ప్రభుత్వ ప్రాధాన్య తలు, ముందున్న సవాళ్ల గురించి చర్చించనున్నట్లు ఆ పోస్టులో పేర్కొన్నారు.ఉప్మా, ఇడ్లీ, కేసరీ బాత్ తింటున్న ఆ ఇద్దరు ఫోటోలు ప్రస్తుతం ఆన్లైన్లో వైరల్ అవుతున్నాయి. అయితే శివకుమార్ వైపు కాంగ్రెస్ అధిష్టానం మొగ్గుచూపుతున్నట్లు కొన్ని విశ్వాస వర్గాల ద్వారా తెలుస్తోంది. అయితే బ్రేక్ఫాస్ట్ భేటీలో శివ–సిద్దు ఫార్ములా బయటకు వస్తుందని కొందరు భావిస్తున్నారు.అధికార మార్పిడి జరిగే వరకు మాత్రం ఇద్దరు నేతలు తమ పదవుల్లో కొనసాగనున్నారు.

# కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)



తరలించారు. కర్ణాటక నుంచి శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం దర్శనం కోసం మంత్రాలయం వెళ్తుండగా.. కోటేకల్ గ్రామ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. వీరిని కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా చిక్కహోసల్లి గ్రామానికి చెందిన.. వెంకటేశప్ప(60), ఆయన కూతురు మీనాక్షి(32), అల్లుడు సతీశ్(36), మనవళ్లు రుత్విక్, బన్నీగౌడ్లుగా తేల్చారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బెంగళూరు నుంచి మంత్రాలయం వెళున్న కర్ణాటక బస్సు పత్తికొండ పరిధిలోని తుగ్గలి, రాతన గ్రామాల మధ్య బోల్తాపడింది. ఆ సమయంలో బస్సులో 29 మంది ప్రయాణికులు ఉన్నట్టు సమాచారం. వారిలో ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి.

# తీరం దాటనున్న దిత్వా తుఫాన్..

(మొదటి పేజీ తరువాయి)

అందుకని ఈ రెండు రాష్ట్రాల్లో, కేంద్రపాలిత ప్రాంతానికి భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది.బంగాళాఖాతంలో ఏర్పడిన దిత్వా తుఫాన్ ప్రస్తుతం ఉత్తరం, వాయువ్యం దిశగా దూసుకొస్తుంది. దాంతో.. తమిళనాడు, పుదుచ్చేరితో పాటు ఆంధ్రప్రదేశ్కు భారీ వర్ష సూచన పొంచి ఉంది. నవంబర్ 30న దిత్వా తుఫాన్ తీరం దాటనున్న నేపథ్యంలో రెడ్ అలర్ట్ జారీ చేసింది వాతావరణశాఖ. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచించింది. వాతావరణ శాఖ హెచ్చరికలతో ఏపీ, తమిళనాడు, పుదుచ్చేరిలో జాతీయ విపత్తు నియంత్రణ బృందాలు రంగంలోకి దిగాయి.

# శ్రీలంకను ఉక్కిరిబిక్కిరి చేసిన దిత్వా..

**శ్రీలంక,నవంబర్ 29 :** దిత్వా తుఫాను శ్రీలంకను ఉక్కిరిబిక్కిరి చేసింది. తుఫాను కారణంగా భారీ వర్షాలు కురవడం, కొండచరియలు విరగిపడటం, వరదలు పోటెత్తడం లాంటి ఘటనలతో జనం ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటివరకు 123 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. మరో 100 మంది గల్లంతయ్యారు.శ్రీలంక నుంచి ఉత్తర నైరుతి దిశగా తుఫాను కదులుతోంది. భారత దేశం దక్షిణ అంచుకు సమీపంలోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ దక్షిణ తీరంపై కూడా తుఫాను ప్రభావం చూపనుంది. ఈ నెల 30 నుంచి డిసెంబర్ 4 వరకు తుఫాను కారణంగా ఏపీ దక్షిణ ప్రాంతంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది.అదేవిధంగా తమిళనాడులో కూడా దిత్వా తుఫాను ప్రభావంతో రాగల 48 గంటల్లో భారీ వర్షాలు కురుస్తాయని, బలమైన గాలులు వీస్తాయని ఐఎండీ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో చెన్నై విమానాశ్రయం అధికారులు ఇప్పటికే షెడ్యూల్ అయి ఉన్న 54 విమానాలను రద్దుచేశారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించారు.

# భూములు అమ్ముకునే కుట్ర

**సిద్దిపేట,నవంబర్ 29 :** గ్లోబల్ సమ్మిట్ పెట్టి భూములు అమ్ముకునేందుకు రేవంత్రెడ్డి ప్లాన్ చేస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిపై మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. కేవలం రియల్ వ్యాపరమం కోసమే ఈ సమ్మిట్ అని ఆరోపణలు చేశారు. సిద్దిపేటలో హరీశ్రావు మీడియాతో మాట్లాడుతూ..నవంబర్ 29వ తేదీ ఒక చరిత్ర.. ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజు ఇదని చెప్పుకొచ్చారు. ఉద్యమానికి సిద్దిపేటకు అవినాభావ సంబంధం ఉందని గుర్తుచేశారు. సిద్దిపేటలో జరిగిన ఉద్యోగుల గర్జన ఒక చరిత్ర అని వివరించారు. కేసీఆర్ ఆమరణ దీక్ష ఒక చరిత్ర.. ఎన్నో త్యాగాలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని పేర్కొన్నారు.'తెలంగాణ రాష్ట్రం కోసం మాజీ సీఎం కేసీఆర్ పోరాడారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కేసీఆర్ పోరాటం గురించి మూర్ఖంగా మాట్లాడుతున్నారు. డిసెంబర్ 9వ తేదీ తెలంగాణ రాష్ట్ర ప్రకటన కేసీఆర్ దీక్ష ఫలితమే. మిలియన్ మార్చ్ మా వంతు.. మిలియన్ల కొద్దీ డబ్బు మూటలు కట్టి ఢిల్లీకి పంపుడు కాంగ్రెస్ వంతు. తెలంగాణ ఉద్యమ ద్రోహి రేవంత్రెడ్డికి కోదండ రామ్ దగ్గర అయ్యారు. మన నిధులు, మన నీళ్లు మనకు దక్కేలా చేసింది కేసీఆర్. హరీశ్రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, యాదవ రెడ్డి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఇటీవల మరణించిన ఉద్యమకారుడు అందెశ్రీకి నివాళులు అర్పించారు నాయకులు. అంతకుముందు దీక్షా దివస్ సందర్భంగా సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ చౌరస్తా నుంచి పొన్నాల బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.

# తెలంగాణలో రాజకీయ కోలాహలం

(మొదటి పేజీ తరువాయి)

సర్పంచి పదవుల కోసం 3,242 నామినేషన్లు, వార్డు సభ్యుల స్థానాలకు 1,821 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. రెండో రోజు సర్పంచ్ స్థానాలకు 4901 నామినేషన్లు దాఖలు. రెండో రోజు వార్డు మెంబర్ల స్థానాలకు 9643 నామినేషన్లు దాఖలు అయినట్లు తెలిపారు. రెండు రోజుల్లో సర్పంచ్ స్థానాలకు 8198 నామినేషన్లు, 11502 వార్డు మెంబర్ నామినేషన్లు దాఖలు అయినట్లు వెల్లడించారు. మొదటి విడతలో 189 మండలాల్లోని 4,236 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికల కమిషన్ ఎన్నికలు నిర్వహించనున్నది. 30వ తేదీన నామినేషన్ పత్రాల పరిశీలన చేపడతారు.


# కలిసొచ్చే పార్టీలతోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రయాణం టీడీపీ



చర్చ:- అశ్వారావుపేట :స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీతో కలిసి నడిచే వారితోనే దమ్మపేట మండల తెలుగుదేశం పార్టీ నడుస్తుందని మండల టీడీపీ అధ్యక్షుడు వలిపాషా అన్నారు. దమ్మపేట మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల టీడీపీ అధ్యక్షుడు ఎండి వలీపాషా ఆధ్వర్యంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ గత పాలకులను గద్దె దించడానికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు మన సహకారంతోనే జరిగిందనే విషయం అందరికి తెలిసిందే అన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయాలని, గ్రామ, మండల నాయకత్వం మొత్తం శ్రమించి తమతో కలిసి వచ్చే పార్టీలతో గ్రామ నేతలు ఎవరికి వారు సమన్వయం కుదుర్చుకుని స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలబడి పోటీ చేసి గెలుపు దిశగా నడవాలని దమ్మపేట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఎండి వలీపాషా పార్టీ కార్యదర్శి పల్లెల గాంధీ, సొసైటీ వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప, తెలుగు రైతు అధ్యక్షులు గడ్డిపాటి సత్యనారాయణ,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేరళలో అశ్వారావుపేట వ్యవసాయ విద్యార్థులు పర్యటన





చర్చ:- అశ్వారావుపేట :శాస్త్రీయ అధ్యయన యాత్రలో భాగంగా కేరళలోని అల్లాపుజా జిల్లా, కలపూర్ ప్రాంతంలో ఉన్న సెంట్రల్ కోయిర్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ప్రొఫెసర్ జయశంకర్ విశ్వ విద్యాలయం పరిధిలోని తృతీయ సంవత్సర విద్యార్థులు సందర్శించారు. సంప్రదాయ పరిశ్రమల ఆధునికీకరణ, తాడి ఫైబర్ (కోయిర్) తయారీ సాంకేతికత, విలువ ఆధారిత ఉత్పత్తుల రూపకల్పనపై సంస్థ పరిశోధకులు కీలక అంశాలను వివరించారు. తాడి పీచు నుంచి మెట్రస్లు, మ్యాట్లు, తాదులు, జియోటెక్స్టైల్ ఉత్పత్తులు తయారీ విధానాన్ని ప్రాక్టికల్ డెమో రూపంలో, చూపించగా విద్యార్థుల్లో ఆసక్తి నెలకొంది. తాడి పరిశ్రమకు దేశీయంగా మరియు విదేశాల్లో ఉన్న డిమాండ్, మార్కెట్ విస్తరణ, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలపై కూడా సంస్థ శాస్త్రవేత్తలు విశ్లేషణాత్మకంగా వివరించారు. సందర్శనలో భాగంగా వ్యవసాయ కళాశాల నుండి 102 మంది విద్యార్థులు ఈ వైజ్ఞానిక యాత్రలో పాల్గొన్నారు. చదువుతో పాటు పరిశ్రమల ప్రాక్టికల్ అవగాహన పెంపు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని అధ్యాపకులు అభిప్రాయ పడ్డారు. విద్యార్థులు కూడా ఈ పర్యటన ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది అంటూ ఆనందం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ నేతలు



చర్చ :- కరీంనగర్ :ఇల్లంతకుంట మండలం పత్తికుంటపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో మానకొండూర్



ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకున్న వారిలో జుట్టు భాస్కర్, జుట్టు శేఖర్, మధు, నరేష్, సింగిరెడ్డి మనోహర్ రెడ్డి, బట్టు లక్ష్మణ్, నవీన్,అశోక్, ఓరుగంటి రవి, రాజు, వినోద్, పర్శరాములు, జేరిపోతుల అభిలాష్ తదితరులు ఉన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ లో చేరిన వారంతా పార్టీశ్రేణులతో కలిసి మెలిసి పని చేయాలని కోరారు.ముఖ్యంగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతల గెలుపు కోసం కృషి చేయాలన్నారు. పంచాయతీ ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దని, కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో పటిష్టం చేయాలంటే పంచాయతీలను కైవసం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ఉట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, పత్తికుంటపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు బి.తిరుపతిరెడ్డి, పార్టీ నాయకులు ఎల్క రామస్వామి, నగేష్, జి.నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జీపీ ఎన్నికల ఫేజ్ 1 నామినేషన్లకు నేడే ఆఖరు

- రాజన్న సిరిసిల్ల ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్



చర్చ :- ప్రత్యేక ప్రతినిధి కరీంనగర్ :ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక ప్రతినిధి... గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా జిల్లాలో ఫేజ్ - 1 నామినేషన్ల దాఖలుకు శనివారం సాయంత్రం 05.00 గంటల వరకు గడువు ఉందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి ఫేజ్ లో రుద్రంగి మండలంలో 10 సర్పంచ్, 86 వార్డు సభ్యులు, వేములవాడ అర్బన్ మండలంలో 11 సర్పంచ్, 104 వార్డు సభ్యులు, వేములవాడ రూరల్ మండలంలో 17 సర్పంచ్, 146 వార్డు సభ్యులు, కోనరావుపేట మండలంలో 28 సర్పంచ్, 238 వార్డు సభ్యులు, చందుర్తి మండలంలో 19 సర్పంచ్, 174 వార్డు సభ్యులు స్థానాలకు వచ్చే నెల డిసెంబర్ 11వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నారు. ఆయా మండలాల్లోని అర్హులైన అభ్యర్థులు నామినేషన్లు ఈ రోజు 05.00 గంటల వరకు దాఖలు చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆయా ఆర్ఓ కేంద్రాల్లో అభ్యర్థుల కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, నామినేషన్లు వేసే అభ్యర్థులకు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహిస్తామని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు.

# 48 గంటల్లో 11 కాన్పులు

- అశ్వారావుపేట ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి ఘనత



చర్చ, అశ్వారావుపేట:సాధారణంగా ఒక కాన్పు చెయ్యాలి అంటేనే ఎంతో కష్టకాలమైన ఈ రోజుల్లో ప్రభుత్వ వైద్యులు 48 గంటలలో 11 మందికి కాన్పు చేసి తల్లీ బిడ్డలను సురక్షితంగా వారి కుటుంబ సభ్యులకు అప్పాజెప్పారు. ఇది ఎక్కడో అన్ని వసతులు సమృద్ధిగా ఉండే ఏ జిల్లా కేంద్రమో అనుకోకండి. అశ్వారావుపేటలోని ఏరియా ప్రభుత్వ ఆస్పత్రిలో జరిగింది. సూపరింటెండెంట్ డాక్టర్ రాధ రుక్మిణి, ప్రసూతి వైద్యరాలు డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో 48 గంటల్లో 11 మందికి పురుడు పోసి ఔరా అనిపించారు. తల్లీ బిడ్డలను కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పాజెప్పారు. ఈ కాన్పులలో ఎనిమిది సాధారణ కాన్పులు కాగా, మూడు ఆపరేషన్ చేసి పురుడు పోశారు. రోగులకు, ప్రజలకు ప్రభుత్వ వైద్యాశాలల మీద నమ్మకానికి ఈ సంఘటన నిదర్శనంగా చెప్పొచ్చు. ఎంతో ఖర్చుతో కూడుకున్న వైద్యాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చేస్తున్నారు. బిడ్డ ఎదుగుదల చూపే టిఫా స్కాన్ వంటి అత్యాధునిక యంత్రాలు అందుబాటులో ఉండడం, ఇతర సదుపాయాలు కల్పించడంతో రోగుల తాకిడి పెరిగింది. ఇటీవల అశ్వారావుపేటలో స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సూచనల మేరకు ఒక పిల్లల వైద్యుడు, అదనంగా ఒక ప్రసూతి వైద్యురాలు, మత్తు వైద్యుడిని డి.సి.హెచ్.ఎస్ డాక్టర్ రవిబాబు నియమించారు. నాటినుండి ప్రసూతి వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండడంతో ప్రసూతి సేవలు మెరుగుపడి నెలకి 10 నుండి 50కి పైగా ప్రసవాల సంఖ్య పెరిగింది. ఆసుపత్రి సేవల పట్ల అశ్వారావుపేట పరిసర ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గైనిక్ డాక్టర్ మౌనిక, పిల్లల డాక్టర్ ప్రకాష్, మత్తు డాక్టర్ కృష్ణ ప్రసాద్, ఆసుపత్రి హెడ్ నర్సింగ్ ఆఫీసర్ మంగ తాయమ్మ, ఓటి నర్సింగ్ ఆఫీసర్ సుజాత, నర్సింగ్ ఆఫీసర్లు వీరాకుమారి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## బొట్టుగూడ ఉన్నత పాఠశాలకు నూతన భవనాన్ని నిర్మిస్తున్న మంత్రి కోమటి రెడ్డి ని ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థులు





హైదరాబాద్, చర్చ ప్రతినిధి నవంబర్ 29: నల్గొండ పట్టణంలో అత్యంత ప్రాముఖ్యత చెందిన బొట్టుగూడ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణాన్ని కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టడం పట్ల బొట్టుగూడ పాఠశాల పూర్వ విద్యార్థులు నేడు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి ని నేడు హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలసి ఘనంగా సన్మానించారు.దాదాపు ఏడు దశాబ్దాల చరిత్ర గలిగి జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు, ఎందరో ప్రముఖ ఉపాధ్యాయులు బోధించిన బొట్టుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్నేళ్ళుగా ప్రయివేటు భవనంలో కొనసాగుతోంది. ఈ పాఠశాలకు శాశ్వత భవనం కావాలని మంత్రికి పూర్వ విద్యార్థులు విజ్ఞప్తి చేయగా ప్రకాశం బజార్ సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో రూ. 8 కోట్లకు పైగా వ్యయంతో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టారు.కార్పొరేట్ స్థాయి సౌకర్యాలతో డిజిటల్ క్లాసులు, కంప్యూటర్ విద్య, ఇంగ్లీష్ %ఁ% ఉర్దూ మీడియం బోధనకు ప్రాధాన్యత ఇస్తూ నిర్మాణం చేపట్టారు. ఇందుకు కృతజ్ఞతగా, బొట్టుగూడ పాఠశాల పూర్వ విద్యారులైన నల్గొండ జిల్లా వక్ఫ్ బోర్డు ప్రెసిడెంట్ హఫీజ్ ఖాన్, జీహెచ్ఎంసీ అడిషనల్ కమీషనర్ ఎన్. రఘుప్రసాద్, అడిషనల్ ఎస్.పి. పూర్ణ చందర్, సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ కన్నెకంటి వెంకట రమణ, అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్ హలీం, గొట్టిపర్తి వేణుగోపాల్, ఏ. విశ్వేశ్వర్ రావు తదితరులు మంత్రి వెంకట రెడ్డిని కలసి ఘనంగా సన్మానించారు. కాగా, నూతనంగా నిర్మిస్తున్న బొటుగూడ పాఠశాల నిర్మాణ పనులు దాదాపుగా పూర్తయ్యాయని త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీద దీన్ని ప్రారంభించనున్నట్లు మంత్రి కోమటి రెడ్డి వెల్లడించారు.

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వరంగల్ జిల్లాలో పర్యటించారు






వరంగల్ జిల్లా చర్చ ప్రతినిధి నవంబర్ 29 : ఉదయం వందేభారత్ రైలులో వరంగల్ రైల్వే స్టేషన్ కు చేరుకున్న ఆయన.. అక్కడి అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం వరంగల్ రైల్వేస్టేషన్ క్యాంటీన్‌లో 'ఛాయ్ పే' చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ తర్వాత భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కేంద్ర మంత్రికి పూర్ణకుంభంతో అర్చకులు స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు చేశారుఅనంతరం వెయ్యి స్తంభాల గుడికి చేరుకొని గతంలో తాను సాంస్కృతిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు మంజూరు చేసిన అభివృద్ధి పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం రుద్రేశ్వరా స్వామికి పూజలు నిర్వహించారు అనంతరం కిషన్ రెడ్డి.. గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పేయితో పాటు ఉన్నతాధికారులతో కలిసి హరిత ప్లాజాలో సమీక్ష నిర్వహించారు. కాకతీయ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ(కుడా) పరిధిలోని వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన అభివృద్ధి పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెయ్యి స్తంభాల గుడి ఆవరణలో బ్యూటిఫికేషన్ పనులు చేపట్టాలని అధికారులను కిషన్ రెడ్డి ఆదేశించారు.

పాత మట్టి కోటపై తీసుకోవాల్సిన చర్యలపై ఆరా తీశారు. భద్రకాళి ఆలయ పరిధిలో టూరిజం డెవలప్ మెంట్ కు సంబంధించిన వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.

మామునూరు ఎయిర్ పోర్టు భూ సేకరణకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూ సేకరణ పూర్తికాగానే ప్రధాని మోదీతో భూమి చేయిద్దామని అధికారులకు ఆయన తెలిపారు. కాకతీయ మెగా టెక్స్ టైల్స్ పార్కుకు సంబంధించి భూమి వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఏఎస్పై అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి రిపోర్ట్ ఇవ్వాలని కిషన్ రెడ్డి ఆదేశించారు. అనంతరం కాజీపేటలోని రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ను సంభంధిత అధికారులతో కలిసి సందర్శించారు పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు

## ప్రతి విద్యార్థికి ప్రీ మెట్రిక్ ,పోస్టుమట్రిక్ ఉపకార వేతనాలు

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





నల్గొండ జిల్లా చర్చ ప్రతినిధి నవంబర్ 29 :ప్రి మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ ల విషయమై శనివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో విద్యాశాఖ, సంక్షేమ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు . జిల్లాలో ప్రీ, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ లు పొందే విద్యార్థుల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని, ఇందుకుగాను తక్షణమే ఎంఈఓ లు హెడ్మాస్టర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని, హెడ్మాస్టర్లు తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి స్కాలర్షిప్ ల విషయాన్ని తెలియజేసి స్కాలర్షిప్ పొందేందుకు అవసరమైన ఆధార్ ,బ్యాంకు ఖాతా, కులము, ఆదాయ ధ్రువపత్రాలు వంటివి సమర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. స్కాలర్షిప్ ల మంజూరు విషయంలో బ్యాంకు ఖాతా ప్రారంభించేందుకు బ్యాంక్ అధికారులతో మాట్లాడాలని, అదేవిధంగా కులము, ఆదాయ ధ్రువపత్రాల జారీ విషయంలో తహసిల్దార్ తో మాట్లాడిన తర్వాత సమస్య ఉంటే నేరుగా రెవెన్యూ అదనపు కలెక్టర్ కు తెలియజేయాలన్నారు. ఎంఈవోలు ఒక చెక్ లిస్టు ను తయారు చేసుకొని చెక్ లిస్ట్ ప్రకారం అన్ని ధ్రువపత్రాలు, ఫోటోతో సహా ఆన్లైన్ చేయాలని, స్కాలర్షిప్ లు పొందడం విద్యార్థుల హక్కు అని అన్నారు. స్కాలర్షిప్ ల విషయమై మండల విద్యాశాఖ అధికారులు తక్షణమే హెడ్మాస్టర్లతో సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. వారం రోజుల్లో ఉపకార వేతనాల దరఖాస్తుల అప్లోడింగ్ లో పురోగతి కనిపించాలని ఆమె ఎంఈఓ లను ఆదేశించారు. స్కాలర్షిప్ ల పై ప్రతిరోజు తనకు నివేదిక సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతిని ఆదేశించారు. ఎంఈఓ లు స్కాలర్షిప్ ల పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించారు. గ్రామాలలో బాల్య వివాహాలను అరికట్టేందుకు కృషి చేయాలని చెప్పారు. మండల విద్యాశాఖ అధికారులు, హెడ్ క్వార్టర్ లోనే ఉండాలని ఆదేశించారు. ఎంఈఓల సమావేశానికి ఆలస్యంగా వచ్చిన ఎంఈఓ లకు సోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, సాం ఘిక సంక్షేమ డిడి శశికళ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రునాయక్,

## అమరుడు పోలీసు కిష్టయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించాలి



చర్చ:- హుస్నాబాద్: తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతిని డిసెంబర్ 1న గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలి తెలంగాణ ముదిరాజ్ మహాసభ హుస్నాబాద్ మండల అధ్యక్షులు పొన్నబోయిన శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన లో అమరులైన అమరవీరులకు జోహార్లు తెలియచేస్తూ ఉద్యమంలో పోలీస్ క్రిష్టయ్య ముదిరాజ్ పోలీస్ వృత్తిలో (కానిస్టేబుల్) ఉద్యోగిగా ఉన్నప్పటికీ నా భావితరాలు బాగుండాలంటే, విద్యా, ఉద్యోగం,ఉపాధి రంగాలలో పేద ప్రజలు బాగుండాలంటే తెలంగాణ రాష్ట్రం సిద్ధించాలని ఉద్యోగస్థులు కూడా ఉద్యమం లో మరింత ఉద్వేగం,ఉత్సాహంతో పాలుపంచుకోవాలని పిలుపునిస్తూ జై తెలంగాణ నినాదం తో సెల్ టవర్ పైకెక్కి తన సర్వీస్ రివాల్వర్ తో పాయింట్ బ్లాంకు లో కాల్చుకుని రాష్ట్రం కోసం తన ఉన్నత భవిష్యత్తును, భార్య పిల్లలను వదిలి ప్రాణ బలిదానం చేసుకోవడం జరిగినది. కావున ఆయన మరణానికి గుర్తింపు నిస్తూ ట్యాంక్ బండ్ పై క్రిష్టయ్య ముదిరాజ్ గారి విగ్రహాన్ని నెలకొల్పా లని కోరుతున్నామని కెసి ఆర్ క్రిష్టయ్య ముదిరాజ్ కుటుంబానికి అండగా నిలిచారాని, నేటి ప్రభుత్వం కూడా అండగా నిలవాలని అన్నారు ముదిరాజ్ జాతి లో పుట్టి పేదలకొరకు, జాతి కొరకు, దేశ సేవ కొరకు అమరులైన ప్రతీ ఒక్కరి ని తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావం నుండి కూడా వారి చరిత్రలను,వెలికి తీస్తూ వారికి నివాళిలర్పించడమే కాదు వారి ఆశయాల సాధన కొరకు అను నిత్యం ప్రయత్నాలు చేస్తుందని అన్నారు.

## శాతవాహన యూనివర్సిటీ లో ఘనంగా "దీక్షా - దీవస్ " కేసీఆర్ గారికి పాలాభిషేకం చేసి దీక్షను ప్రారంభించిన మాజీ మంత్రి కరీంనగర్ ఎంఎల్ ఏ గంగుల కమలాకర్





**చర్చ :- బ్యూరో కరీంనగర్ :**శాతవాహన యూనివర్సిటీ లో గౌరవ బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు గంగుల కమలాకర్ సూచన మేరకు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముందుగా కెసిఆర్ గారి చిత్రపటానికి ఎం ఎల్ ఏ గంగుల కమలాకర్ గారు మరియు మాజీ ఎంఎల్సీ నారదాసు లక్ష్మణ్ రావు , నగర బీ ఆర్ ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్లా హరిశంకర్ గ , రాష్ట్ర పార్టీ దీక్ష దీవస్ ఇంచార్జ్ చిరుమిల్ల రాకేష్ హాజరు అయి కెసిఆర్ గారి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి లాంగ్ లైవ్ కెసిఆర్ అంటూ నినదించారు అనంతరం అక్కడ దీక్షకు కూర్చున్నటువంటి విద్యార్థి నాయకులకు పూల మాల వేసి దీక్షా శిబిరాన్ని ప్రారంభించారుఈ సందర్భంగా ఎం ఎల్ ఏ గంగుల కమలాకర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో తెలంగాణ రాష్ట్రం పూర్తిగా వివక్షకు గురి అయిందని ఆంధ్ర పెత్తం దారుల చేతిలో అడిగడుగునా ఇబ్బందులకు గురి అయ్యే సమయమది అది గమనించిన కేసీఆర్ గారు అప్పుడు తన డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేసి ఆంధ్ర దోపిడీని అరికట్టి తెలంగాణ స్వాభిమానాన్ని కాపాడుకుందాం అని టీ ఆర్ ఎస్ అనే ఒక బలమైన శక్తి లాంటి పార్టీ తో ముందుకు వచ్చి సబ్బండ వర్ణాలను కలుపుకుని ముందుకు కదిలి చివరకు నవంబర్ 29 , 2009 రోజున కరీంనగర్ వేదికగా ఆమరణ నిరాహార దీక్షకు బయలుదేరి వెళ్లి తన ప్రాణాన్ని సైతం లెక్క చేయకుండా చావు నోట్లో తల పెట్టి కేసీఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో ముందుకు కదిలి తెలంగాణ రాష్ట్రాన్ని రాజ్యాంగ ప్రక్రియ ద్వారా మాత్రమే సాధించగలమనీ రాజకీయ నాయకులందరికీ తెలంగాణకు జై కొట్టించిన ఒక మహా యోధుడి చరిత్ర లో ఒక మరుపురాని మధుర ఘట్టం దీక్షా దీవాస్ అని అన్నారు. అలాంటి కేసీఆర్ గారి ఆలోచన విధానమే ఈ రోజు ఈ మనమంతా తెలంగాణ రాష్ట్రం లో పీలుస్తున్న స్వేచ్ఛా వాయువులు అని అన్నారు , కేసీఆర్ గారి ఆధ్వర్యంలో బీ ఆర్ ఎస్ పార్టీ మాత్రమే తెలంగాణ ప్రజల పార్టీ అని అన్నారు పొన్నం అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కెసిఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో అని కెసిఆర్ గారు అన్న రోజు నుండి వారి వెన్నంటే ఉన్న గులాబీ సైనికులుగా మేము అప్పటి నుండి ఇప్పటి వరకు వారి ఆశయ సాధనలో భాగంగా ముందుకు కదులుతున్నామని అన్నారు , శాతవాహన విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన దీక్షా దీవాస్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియ చేశారు .ఈ కార్యక్రమం మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరుగగా , అతిథిలుగా ఎం ల్ ఏ గంగుల కమలాకర్ గారు , మాజీ ఎం ఎల్ సి నారదాసు లక్ష్మణ్ రావు గారు , రాష్ట్ర పార్టీ నుండి దీక్షా దీవాస్ఇంచార్జ్ గా వచ్చిన మాజీ చైర్మన్ చిరుమిళ్ల రాకేష్, నగర బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చల్లా హరిశంకర్ , మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ , మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి , కార్పొరేటర్ లు బండారు వేణు , కర్ర సూర్య శేఖర్ ,మీర్ షౌకత్ అలీ , నేతి రవి వర్మ , నయీం ,కేమసారం తిరుపతి , మిడిదొడ్డి నవీన్ ,రుద్ర రాధ తదితరులు పాల్గొన్నారు దీక్షలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ , బీ ఆర్ ఎస్ వీ కోఆర్డినేటర్ ద్యావ మధు సుధన్ రెడ్డి, శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ చుక్కా శ్రీనివాస్ , రాష్ట్ర బీ ఆర్ ఎస్ వీ ప్రదాన కార్యదర్శి సబ్బని హరీష్, గంగాధర చందు ,బండవేణు , బొంకూరి మోహన్ , మల్లెంకి శ్రీనివాస్ , మోగిలోజు వెంకట్ , పొన్నం రాజు , నారదాసు వసంత్ , అంజి పటేల్ , ఉప్పు శివ , ఒడ్నాల రాజు , అఫ్రోజ్ , పటేల్ శ్రవణ్ రెడ్డి , నరేష్ రెడ్డి , గుర్రం కిరణ్ గౌడ్ , దినేష్ తదితరులు పాల్గొన్నారు .

## ఆధార్ కేంద్రాలకు వెళ్ళక్కర్లేదు మొబైల్ నెంబర్ కు కొత్త సౌకర్యం

- ఆధార్‌లో మొబైల్ నంబర్ మార్పునకు కొత్త సౌకర్యం

ఓటీపీ, ఫేస్

- అథెంటికేషన్‌తో ఇంటి నుంచే అప్‌డేట్
- త్వరలో ఈ సదుపాయం తీసుకురానున్నట్లు యూఐడీఏఐ ప్రకటన




**చర్చ:- హుస్నాబాద్ : ఆధార్ కేంద్రాలకు వెళ్ళక్కర్లేదు ఇక ఇంటి నుంచే మొబైల్ నెంబర్ సౌకర్యాలు :**ఎం-ఆధార్ యాప్ ద్వారా అందుబాటులోకి రానున్న కొత్త ఫీచర్ఆధార్ కార్డ్ వినియోగదారులకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) ఒక ముఖ్యమైన శుభవార్త చెప్పింది. ఇకపై ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నంబర్‌ను మార్చుకోవడానికి ఆధార్ సేవా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా,ఇంట్లో నుంచే అప్‌డేట్ చేసుకునే సౌలభ్యాన్ని త్వరలో తీసుకురానున్నట్లు శుక్రవారం ప్రకటించింది. ఈ కొత్త విధానం అమల్లోకి వస్తే ప్రజలకు ఎంతో సమయం ఆదా అవుతుంది. ఈ కొత్త ఫీచర్‌పై యూఐడీఏఐ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్'ఎక్స్'వేదికగా వివరాలు వెల్లడించింది. వినియోగదారులు ఓటీపీ వెరిఫికేషన్,ఫేస్ అథెంటికేషన్ ద్వారా సులభంగా తమ మొబైల్ నంబర్‌ను మార్చుకోవచ్చని తెలిపింది. ఈ సేవ 'ఎం-ఆధార్' యాప్‌లో అందుబాటులో ఉంటుందని,ఈ యాప్‌ను ఆండ్రాయిడ్,ఐఓఎస్ ప్లాట్‌ఫామ్‌ల నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించింది.

## కోహెడ డంపింగ్ యార్డ్ ను మార్చాలని ఆర్డీవో కి వినతి పత్రం



**చర్చ:- కోహెడ :** సర్వే నంబర్ 998 కోహెడడంపింగ్ యార్డ్ ను మార్చాలని సామాజిక కార్యకర్త వెంకటేశ్వర్ల పల్లి గ్రామస్తులు పిడిశెట్టి రాజు కోహెడలో ఉన్న డంపింగ్ యార్డ్ ను వెంకటేశ్వర్ల పల్లి మా గ్రామానికి మార్చడాన్ని తక్షణమే రద్దు చేయాలని కోరుతూఆర్. డీ. వో కీ వినతిపత్రం సమర్పించినసామాజిక కార్యకర్త, వేంకటేశ్వరపల్లి గ్రామస్థుడు పిడిశెట్టి రాజు సామాజిక కార్యకర్త, కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు ఈరోజు హుస్నాబాద్ ఆర్ డీ వో రాంమూర్తికీ వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....అక్కడ మార్కెట్ కమిటీ ఆఫీస్ మరియు గోదాం మరియు మిషన్ భాగీరథకు సంబంధించిన వాటర్ స్టోరేజ్ సంపు,పెద్దమ్మ తల్లి దేవాలయం ,చేపల చెరువు,పబ్లిక్ వుండే దగ్గర్లో మరియు చుట్టూ వ్యవసాయం చూసుకొని బ్రతికే వారు వ్యవసాయ కూలీలు, గోదాంలో మండల రైతులు పండించిన పంటను అమ్ముకునే రైతులు మిషన్ భగీరథ అధికారులు,మార్కెట్ అధికారులు,జనాలు తిరుగే సమీపంలో కోహెడ గ్రామనికి చెందిన డంపింగ్ యార్డ్ చేస్తే భయంకరంగా వుంటుంది. వెంకటేశ్వపల్లి గ్రామం వరకు కాలుష్యం, దుర్వాసన వస్తుంది. ఇట్టి డంపింగ్ యార్డుకు ఒక్క కిలోమీటరు దూరంలో కోహెడ క్రాసింగ్ వుంటది అక్కడ వున్న కుక్కలు వెంకటేశ్వరపల్లి కుక్కలు చెత్త చెదారం తిని కుక్కలకు ఎర్రి లేసి మను షులకు మరియు పిల్లలకు దగ్గర్లో వుండే వ్యవసాయ కూలీలకు,
గొదాంలో వుండే రైతులకు పబ్లిక్ కీ ప్రాణ భయం ఉంటుంది. మా వెంకటేశ్వరపల్లి నివాసుల పక్షాన కోరుతున్నాం.. దయచేసి మా గ్రామంలో కోహెడ గ్రామానికి చెందిన డంపింగ్ పెట్టవద్దని దీనిని తక్షణమే మార్చాలని మా వెంకటేశ్వర పల్లి గ్రామస్థుల అందరి పక్షాన వేడుకుంటున్నామని రాజు పేర్కొన్నారు.

## బీసీలకు రిజర్వేషన్ కల్పించి న్యాయం చేయాలి



**చర్చ:- హుస్నాబాద్:** తెలంగాణ పంచాయతీ ఎన్నికలను రద్దుచేసి బీసీలకు రిజర్వేషన్లు కల్పించి న్యాయం చేయాలని బీసీ కమిషనర్ డిమాండ్ 2019 పంచాయితి ఎన్నికల్లో బీసీలకు బిఆర్ఎస్ పార్టీ 22.78% రిజర్వేషన్లు కల్పించాయి. ఇప్పుడు దీనికంటే తక్కువ రిజర్వేషన్లు బీసీలకు కల్పించారుబీసీల సంఖ్య జనాభాలో 56.33% అని కులగణన సర్వేలో తేలిన తర్వాత కూడా.. 2019 ఎన్నికల కంటే తక్కువ రిజర్వేషన్లు కల్పించడం ఆశ్చర్యానికి గురి చేసిందిరిజర్వేషన్లను నిర్ధారించే ప్రక్రియలో జరిగిన పొరపాటు వల్లనే బీసీ రిజర్వేషన్లు గతంలో కంటే తక్కువ అయ్యాయిపంచాయతీ ఎన్నికలను నిలిపివేసి, ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసి, రిజర్వేషన్లలో జరిగిన తప్పులను సవరించాలిఅప్పుడు ఎన్నికలకు వెళ్లాలి. లేకుంటే బీసీలకు తీవ్రమైన నష్టం జరుగుతుంది బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ తెలిపారు

## బిసిలను నిండ ముంచిన కాంగ్రెస్ పార్టీ

- బిసిలకు నలబై రెండు శాతం రిజర్వేషన్ పేరుతో ద్రోహం తలపెట్టింది.
- కామారెడ్డి డిక్లరేషన్ పచ్చి మోసం.
- కరీంనగర్ జిల్లాలో రోజు రోజుకు పెరుగుతున్న ఆదరణ.
- ప్రజా సమస్యల పరిష్కార వేదిక తెలంగాణ జాగృతి.
- ఈరోజు కరీంనగర్ జాగృతిలో పలువురి చేరిక.
- గుంజపడుగు హరిప్రసాద్
- జిల్లా అధ్యక్షుడు
- తెలంగాణ జాగృతి




**చర్చ :- కరీంనగర్ :**కరీంనగర్ జిల్లా కార్యలయంలో జాగృతి సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్ ఆధ్వర్యంలో సుభాష్ నగర్ ముదిరాజ్ సంఘం సీనియర్ నాయకులు బసవేణి రాజేందర్, జంగా సాగర్ పిట్టల వెంకటేష్, బోండ్ల అజయ్, బోయిని దిలీప్, అరిగే ప్రేమ్ సాగర్, కుంభం శివ తదితరులు జాగృతిలో చేరడం జరిగింది. వారందరికీ జిల్లా జాగృతి అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ కండువాలు కప్పి జాగృతి లోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో తెలంగాణ జాగృతి బలోపేతంలో భాగంగా ప్రజా సమస్యలపై జాగృతి అధ్యక్షురాలు కవితక్క నాయకత్వంలో పోరాటం చేయడం జరుగుతుందని కరీంనగర్ జిల్లాలో అన్ని వర్గాల ప్రజలు మద్దతుగా జాగృతిలో చేరటానికి ముందుకు వస్తున్నారని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ బిసిలకు నలబై రెండు శాతం బీసీ రిజర్వేషన్ ఇవ్వకుండా మోసం చేస్తుందని ఈ నయవంచన కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు జరుగుతున్న సర్పంచ్ ఎన్నికలలో బుద్ది చెప్పాలని వారు అన్నారు.
బిసిల హక్కుల సాధన కోసం కవితక్క పోరాటం చేస్తుందని వారు అన్నారు బిసిలకు న్యాయంగా చట్టబద్ధంగా రిజర్వేషన్ ఇచ్చేంతవరకు తెలంగాణ జాగృతి కవితక్క నాయకత్వంలో పోరాటంలో చేయడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ వారు ఈ కార్యక్రమంలో జిల్లా ఆదివాసి విభాగం అధ్యక్షులు కుతాడి శ్రీనివాస్, జాగృతి మహిళ విభాగం నాయకురాలు జంగ అపర్ణ, యువజన నాయకులు హుస్నాబాద్ రాజ్ కుమార్, జిల్లా నాయకులు గర్షకుర్తి విద్యాసాగర్ తదితరులు.

## రామగుండం మణుగూరు రైల్వే లైన్ కు గ్రీన్ సిగ్నల్

- ఫలించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పోరాటం




रवनीत सिंह
Ravneet Singh

राज्य मंत्री
रेल एवं खाद्य प्रसंस्करण उद्योग मंत्रालय
भारत सरकार
Minister of State of Railways
& Food Processing Industries
Government of India

No. 2024/W2/SCR/Rule-377/19

19 NOV 2025

Dear Shri Gaddam Ji,

Kindly recall the matter you had raised under Rule-377 in Lok Sabha on 27/11/2024 regarding early completion of Peddapalli-Manuguru railway line.

I have had the matter examined and would like to inform you that Peddapalli–Manuguru railway line is a part of the Manuguru–Ramagundam rail line. The survey for the proposed Manuguru–Ramagundam (208 km) new line has been completed, and the Detailed Project Report has been prepared. The assessed cost of the project is ₹3,998 crore.

I hope you will appreciate the position.

With warm regards,

Yours sincerely,
(Ravneet Singh)

Shri Vamsi Krishna Gaddam
Hon'ble Member of Parliament
Lok Sabha (Peddapalle, Telangana)
6-3-1238/A, Renuka Enclave Somajiguda Hyderabad
Telangana-500082.

Room No. 239, Rail Bhawan, Raisina Road, New Delhi-110 001

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా: ప్రత్యేక ప్రతినిధి :**దాదాపు పదేళ్లకుగా పెండింగ్‌లో ఉన్న రామగుండంమణుగూరు కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్ర రైల్వే శాఖ నుండి సూత్రప్రాయ ఆమోదం లభించిందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఒక ప్రకటనలో మీడియాకు తెలిపారు. గత పదేళ్లలో వెనుకబడిన పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంలో భాగంగానే తాను ఈ ప్రాజెక్ట్‌పై దృష్టి పెట్టానని తెలిపారు ఎంపీ వంశీకృష్ణ. పెద్దపల్లిమంచిర్యాల ప్రాంతాల్లో రైల్వే లైన్స్, రోడ్లు, -63 అభివృద్ధి చేయడమే మా ప్రధాన అజెండా అని తెలిపారు. ఎంపీ గడ్డం వంశీకృష్ణ పోరాట ఫలితంగానే రైల్వే సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం అవుతున్నాయని పెద్దపల్లి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌కు సంబంధించిన డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ఇప్పటికే సిద్ధమైందని, సుమారు 4,000 కోట్ల వ్యయంతో ఈ కొత్త రైల్వే మార్గాన్ని త్వరలో ప్రారంభించేందుకు రైల్వే శాఖ ముందుకు రావడం చారిత్రక పరిణామమని ఎంపీ వంశీకృష్ణ తెలిపారు. ఈ రైల్వే లైన్ సింగరేణి కార్మికులకు, సింగరేణి ప్రాంత ప్రజలకు, బొగ్గు రవాణాకు ఎంతో ఉపయోగపడటమే కాకుండా ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడతాయని అన్నారు. దేశంలోనే అతిపెద్ద పండగ అయిన సమ్మక్క సారక్క జాతరకు వెళ్ళే వేలాదిమంది ప్రయాణికులకు ఈ రైల్వే లైన్ ఉపయోగపడుతుందని అన్నారు. దీంతో మంథని,మేడారం భక్తులకు ప్రత్యేక కనెక్టివిటీ పెరుగుతుందని తెలిపారు.

## విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలు పెంచుకోవాలి

- సమాజానికి మేలు చేసే సైన్స్ ప్రాజెక్టులను రూపొందించాలి
- స్థానిక సమస్యల పరిష్కారం దిశగా విద్యార్థుల ఆలోచనలు సాగాలి
- మానవ జీవితాన్ని ప్రకృతితో అనుసంధానించడమే సైన్స్ ఉద్దేశం
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- ఘనంగా ప్రారంభమైన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2025- 26
- విద్యార్థులు ప్రకృతితో మమేకమవుతూ సమాజానికి మేలు చేసే ఆవిష్కరణలు, ప్రాజెక్టులు రూపొందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.








**చర్చ బ్యూరో కరీంనగర్ :**జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో 2025-26 సంవత్సర జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శిన, ఇన్స్పైర్ అవార్డ్స్ మనాక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 10 ఏళ్లుగా క్రమం తప్పకుండా మన జిల్లా నుండి సైన్స్ ఎగ్జిబిట్ లు రాష్ట్ర స్థాయిలో ఎంపిక కావడం, అక్కడి నుండి జాతీయస్థాయికి ఎంపిక కావడం మనందరికీ గర్వకారణం అని అన్నారు. ఏ జిల్లాలో లేని విధంగా కరీంనగర్ లో సైన్స్ మ్యూజియం ఉందని, ప్రభుత్వ, ప్రైవేట్ పిల్లలు ఎవరైనా మ్యూజియం సందర్శించవచ్చని పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ లో భాగంగా విద్యార్థులు బాలశాస్త్రవేత్తలుగా ఎదగడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని కాబట్టి విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని తెలియజేశారు. మన దేశం కోసం, మన ప్రజల కోసం ఏం మంచి చేయగలుగుతామో ఆ దిశగా ఆలోచించడమే ఆత్మనిర్భర్ భారత్, వికసిత భారత్ లక్ష్యమన్నారు. విద్యార్థులే దేశ భవిష్యత్తు కావున ఇప్పటి విద్యార్థుల ఆలోచనలు, ఆవిష్కరణలు, విలువలే భావి తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని స్పష్టం చేశారు. వ్యవసాయాభివృద్ధి, ప్లాస్టిక్ నివారణ, పునరుత్పాదక శక్తి, శాస్త్ర సాంకేతికత, నీటి సంరక్షణ, ఆరోగ్యం - పరిశుభ్రత, గణిత నమూనాలు మొదలైన అంశాలలో ఈ విజ్ఞాన మేళ నిర్వహిస్తున్నామన్నారు. మన వనరులను కాపాడుకోవడం, నీరు, ఆహారం, విద్యుత్ శక్తి మొదలైన వాటిని వృధా చేయకపోవడం మన నిత్యజీవితంలో భాగం కావాలన్నారు.విద్యార్థుల విజ్ఞాన శాస్త్ర ఆలోచనలు ప్రపంచ స్థాయిలోనే ఉండాలని ఏమీ లేదని, మన చుట్టూ ఉన్న స్థానిక సమస్యల గురించి ఆలోచించడం, వాటిని గుర్తించడం, వాటి పరిష్కారం దిశగా ఆవిష్కరణలు చేయడం విద్యార్థుల ప్రధాన లక్ష్యంగా ఉండాలన్నారు. సమస్య పెద్దది కాకముందే గుర్తించి, దాన్ని తొలి దశలోనే పరిష్కరించడం వల్ల దానివల్ల ఏర్పడే దుష్పరిణామాలని తొలగించుకోగలుగుతామని స్పష్టం చేశారు. ప్రకృతిని తల్లిలాగా చూసుకుంటే, ప్రకృతి కూడా మంచి ఫలితాలను ఇస్తుందన్నారు.
ప్రకృతితో మానవ జీవితం అనుసంధానించబడినప్పుడే నూతన ఆవిష్కరణలకు శాస్త్ర సాంకేతిక రంగ అభివృద్ధికి సార్ధకత ఉంటుందని ప్రకృతికి అనుగుణంగా జీవన విధానం ఏర్పరచుకొని భవిష్యత్ తరాలకు నూతన ఆవిష్కరణలను అందించాలని సూచించారు.
జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరామ్ మొండయ్య మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలన్నింటి నుంచి ఈ ప్రదర్శనలో భాగస్వామ్యం ఉండడం సంతోషదాయకమని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతి అంశాన్ని శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించాలని, ఆలోచనల్,లో ప్రవర్తనలో వైజ్ఞానికత ఉండాలన్నారు. ఉపాధ్యాయులు కూడా పాఠశాలల్లోని విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలలను వినియోగిస్తూ విద్యార్థుల్లో శాస్త్రపరమైన ఆలోచనలు పెంపొందించడానికి కృషి చేయాలని సూచించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రభుత్వం విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి, వారిని బాల శాస్త్రవేత్తలుగా రూపొందించడానికి ఇన్స్పైర్ పురస్కారాల పేరుతో అధిక నిధులు వెచ్చిస్తున్నదని, దానిని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. సమాజం మొత్తం ఇంజనీరింగ్ వైపు, వైద్యరంగం వైపు మాత్రమే కాకుండా విజ్ఞాన శాస్త్రం వైపు కూడా దృష్టి సారించాలని, తద్వారా శాస్త్రవేత్తలుగా ఎదిగి భారతదేశ శాస్త్ర సాంకేతికతను మరింత ఉన్నత దిశకు తీసుకువెళ్లే ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు. జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాస్థాయిలో బాల వైజ్ఞానిక ప్రదర్శన కొరకు మొత్తం 807 సైన్స్ ఎగ్జిబిట్ లు, 126 ఇన్స్పైర్ మనక్ ఎగ్జిబిట్లు వచ్చాయని తెలిపారు. ఈ ప్రదర్శనలో ఏడు అంశాల్ని ప్రదర్శనకు పెట్టామని, ప్రతి అంశం నుంచి ఉత్తవ ంంగా వచ్చిన ఒక ప్రదర్శనను రాష్ట్ర స్థాయికి పంపిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి ఎస్. భగవంతయ్య, సెక్టోరియల్ అధికారులు కర్ర అశోక్ రెడ్డి, ఆంజనేయులు, మిల్కూరి శ్రీనివాస్, కృపారాణి, కొత్తపల్లి మండల విద్యాశాఖాధికారి ఆనందం, అన్ని మండలాల మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. 1

నిజాల నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
నవంబర్ 30, 2025


## ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్. లత




**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక ప్రతినిధి:**ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలకు రాగానే వేగవంతంగా కొనుగోలు చేయాలని జగిత్యాల అదనపు కలెక్టర్ బి.ఎస్.లత తెలిపారు. శనివారం జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం, వెల్గటూర్ మండలంలో శ్రీనిధి, కృష్ణ రైస్ మిల్లులను, గొల్లపల్లి మండలంలోని సూర్య రైస్ మిల్లును అదనపు కలెక్టర్ (రెవిన్యూ) ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... వాతావరణ పరిస్థితుల దృష్ట్యా నాణ్యత ప్రమాణాల ప్రకారం వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి అదే రోజు రైస్ మిల్లులకు తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం నాణ్యతను రెగ్యులర్ గా చెక్ చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో సన్న, దొడ్డు రకం ధాన్యం 17 శాతం తేమ ఉన్నా కొనుగోలు ప్రక్రియ కొనసాగించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, రైతులకు 48 గంటల్లోగా చెల్లింపులు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని సూచించారు. రైస్ మిల్లుల వద్ద ఎలాంటి జాప్యం లేకుండా దిగుమతి అయ్యేలా చూడాలని అన్నారు. హమాలీల సమస్య లేకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. రైస్ మిల్లుకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని, సెంటర్ నిర్వహకులతో సమన్వయం చేసుకోవాలని రైస్ మిల్లు యజమానులకు సూచించారు. రికార్డులు పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని తెలిపారు.

## జగిత్యాల టూ శబరిమలకు ప్రత్యేక రైలు సౌకర్యం కల్పించండి

- మంత్రి లక్ష్మణ్ కుమార్ ను కోరిన పిసిసి సేవాదళ్ కార్యదర్శి బోగోజి ముకేష్ కన్నా



**చర్చ,జగిత్యాల:** ఉత్తర తెలంగాణ నుండి పెద్ద సంఖ్యలో అయ్యప్ప దీక్షపరులు స్వాములు మకర విలక్కు, మకర సంక్రాంతి పూజలకు అయ్యప్ప స్వామి దర్శనానికై శబరిమలకు వెళ్తుంటారని జగిత్యాల నుంచి శబరిమలై కి ప్రత్యేక రైలు సౌకర్యం కల్పించాలని పిసిసి సేవాదళ్ కార్యదర్శి బోగోజి ముకేష్ కన్నా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. శనివారం స్థానిక ఓ అయ్యప్ప పూజ కార్యక్రమాని హాజరైన మంత్రి కి ముకేశ్ కన్నా వినతిపత్రం అందజేశారు. వరంగల్, సికింద్రాబాద్ రైల్వే ప్రాంతాల నుంచి, ప్రైవేట్ వాహనాలలో శబరిమలకు వేలాది మంది భక్తులు పోతారని పేర్కొన్నారు. స్వాముల రద్దీ దృష్ట్యా సికింద్రాబాద్ డివిజన్ ప్రాంతాల్లో ప్రత్యేక రైలు సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అదే జగిత్యాల నుండి వయా కరీంనగర్ మీదుగా నాందేడ్ నుండి శబరిమలకు ప్రత్యేక రైలు సౌకర్యం కల్పించినట్లయితే నిజామాబాద్, జగిత్యాల్, కరీంనగర్ ప్రాంత అయ్యప్ప దీక్షపరులకు, ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని రైల్వే అధికారులకు ప్రత్యేక రైలు సౌకర్యం కల్పించే విధంగా చొరవ తీసుకోవాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ముకేశ్ కన్నా విన్నవించారు. సమస్యను సావధానంగా విన్న మంత్రి వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి జగిత్యాల నుండి శబరిమలకు అయ్యప్ప దీక్ష స్వాములకు ప్రత్యేక రైలు సౌకర్యం కల్పించే విధంగా కృషి చేస్తానని సికింద్రాబాద్ జిఎం దృష్టికి వెంటనే సమస్యను తీసుకెళ్లి ప్రత్యేక రైలు సౌకర్యం కల్పిస్తానని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్, డిసిసి జగిత్యాల అధ్యక్షులు గాజంగి నందయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, తోపాటు పెద్ద సంఖ్యలో స్వాములు తదితరులున్నారు.

## కరీంనగర్‌లో ఘనంగా పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మానం




**కరీంనగర్, నవంబర్ 29, 2025:చర్చ :- కరీంనగర్ :**కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలంపాటు విశేష సేవలందించిన ఇద్దరు పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మాన కార్యక్రమం శనివారంనాడు కరీంనగర్ కమీషనరేట్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఆర్.ఎస్సై కాంతయ్య ఏ.ఆర్. పోలీస్ హెడ్ క్వార్టర్స్ విభాగం నుండి, ఎస్సై అజ్మత్ కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ నుండి పదవీ విరమణ పొందారు.కరీంనగర్ డీసీపీ శ్రీ భీంరావు గారు ముఖ్య అతిథిగా హాజరై, పదవీ విరమణ పొందిన అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీపీ గారు మాట్లాడుతూ, అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా, నిబద్ధతతో పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు. అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని, ఆ సహకారం వల్లే వారు సమర్థవంతంగా పనిచేయగలిగారని గుర్తు చేశారు. పదవీ విరమణ తర్వాత అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.డీసీపీ శ్రీ భీంరావు స్వయంగా పదవీ విరమణ పొందిన ఇరువురు ఎస్సైలకు పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. వారికి జ్ఞాపికలను అందజేసి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ (సంక్షేమం) శ్రీ మేడ కిరణ్ కుమార్, కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై శ్రీ మామిడి సురేందర్ మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ కు సన్మానం చేసిన వలస సుభాష్



**చర్చ:- కోహెడ :** బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ రియాజును మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానం చేసిన ప్రముఖ సంఘ సేవకులు బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్
ఈరోజు కరీంనగర్ జిల్లా కేంద్రం వచ్చిన తెలంగాణ రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ రియాజ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రముఖ సంఘ సేవకులు బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ గారు ఓకే ఇచ్చి సన్మానం చేయడం జరిగింది గంధాలయాలు విజ్ఞాన కేంద్రాలని వారన్నారు పాఠకులు విద్యార్థులు కూడా గ్రంధాలయాలకు వెళ్లి పుస్తక పటన పేపర్లు మేధాశక్తి పొందాలని చదవాలని ఆయన పిలుపునిచ్చారు వారిని కలిసి వారిలో లింకన్ దినేష్ సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారులి

## చర్ల మేజర్ సర్పంచ్ పదవి పోటీకి నామినేషన్ వేసిన బీఎస్పీ బలపరిచిన అభ్యర్థి శ్రీమతి గుర్రాల దుర్గ భవాని



**చర్చ బ్యూరో,భద్రాద్రి కొత్తగూడెం :**చర్ల లో సర్వసమానత్వ, బహుజనుల అధికారం రావాలంటే శ్రీమతి గుర్రాల దుర్గ భవాని సర్పంచ్ గా గెలిపించాలి. చర్ల అభివృద్ధి గాలికి వదిలేసి, ఎన్నికల హామీలను నెరవేర్చకుండా పబ్బం గడుపుతున్న కాంగ్రెస్, బిఆర్ఎస్ కూటములను చిత్తు గా ఓడించండి. చర్ల మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచి పదవికి బీఎస్పీ బలపరిచిన అభ్యర్థిగా శ్రీమతి గుర్రాల దుర్గాభవాని నామినేషన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా బీఎస్పీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ మాట్లాడుతూ చర్ల మేజర్ గ్రామ పంచాయతీ భరిలో బీఎస్పీ బలపరిచిన అభ్యర్థి శ్రీమతి గుర్రాల దుర్గాభవాని పోటీ చేస్తున్నారని చర్ల ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని కృషి చేస్తున్న ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని అన్నారు. ఏనుగు అభ్యర్థుల గెలుపు బహుజనలకు అధికారం తెస్తుందని శ్రీమతి గుర్రాల దుర్గాభవాని ని అత్యధిక మెజారిటీతో చర్ల ప్రజలు గెలిపించాలని తద్వారా చర్ల మండలం లో సర్వ సమానత్వ బహుజనుల రాజ్యం సాధించుకోవాలని విజ్ఞప్తి చేశారు బహుజనులు (ఎస్సీ ఎస్టీ బీసీ మత మైనారిటీ ప్రజలు) ఐకమత్యం తో ఈ చర్ల సర్పంచ్ పదవిని గెలవాలని తద్వారా బహుజనుల ఐక్యత చట్టాలని పిలుపునిచ్చారు చర్ల అభివృద్ధి గాలికి వదిలేసి, ఎన్నికల హామీలను నెరవేర్చకుండా పబ్బం గడుపుతున్న కాంగ్రెస్, బిఆర్ఎస్ కూటములను చర్ల ప్రజానీకం చిత్తు గా ఓడించలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ చర్ల మండల అధ్యక్షులు పడిగల వెంకటేశ్వర్లు పార్టీ సీనియర్ నాయకులు కొండా చరణ్ పార్టీ నాయకులు చెన్నం పవన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ల కోసమే లేబర్ కోడ్‌లు

- నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి
- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్




**చర్చ, కొత్తగూడెం సింగరేణి:** కార్మికుల హక్కులను కాలరాస్తూ శ్రామిక రంగాన్ని దేశ, విదేశీ పెట్టుబడిదారులకు బలవంతంగా అప్పగించేందుకు, దోపిడీ శక్తులకు ఎదురులేకుండా చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. శనివారం పార్టీ శ్రేణులతో కలిసి సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదుట ప్లకార్డులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ కార్మికులు అనేక త్యాగాలతో సాధించిన కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దుచేసి కార్పొరేట్ పెద్దల లాభాలకు అనుగుణంగా చట్టాల్లో మార్పులు చేసిందని, కార్పొరేట్ వ్యక్తులకు ఊడిగం చేసేలా, కార్పొరేట్ శక్తుల కోసమే కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను సవరిస్తుందని విమర్శించారు. బ్రిటిష్ పాలనలో అంబేద్కర్ 14 గంటల పని దినాన్ని ఎనిమిది గంటలకు కుదించారని, అటువంటి చట్టాలను మార్చి కార్మికుల మీద ఎక్కువ పని గంటల ఒత్తిడి తీసుకొస్తుందని, కార్మికవర్గం పోరాడి సాధించిన లేబర్ చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో లేబర్ కోడ్ లను అమలు చేయడం సరైందికాదన్నారు. కార్మిక వర్గంపై మోడీ వివక్ష వీడాలని కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఇటీవల తీసుకొచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జునరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు వీరునాయక్, అసెంబ్లీ అధ్యక్షులు నాగుల రవికుమార్, గజ్జల శంకర్, భూక్యా శంకర్, మూడు భద్రి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు

- ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలు చేయాలి
- నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్





**తేదీ : 29.11.2025 జగిత్యాల :**జిల్లాలో తొలివిడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ముగింపు సందర్భంగా కోరుట్ల మండలం యూసుఫ్ నగర్ గ్రామం మరియు మెట్ పెల్లి మండలంలోని మేడిపెల్లి, బండలింగాపూర్ మరియు వెల్లుల్ల గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం రిజర్వేషన్ల వివరాలు నోటీస్ బోర్డుపై సక్రమంగా ప్రదర్శించబడ్డాయా అనే విషయాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం వరకు ఎన్ని నామినేషన్లు స్వీకరించ బడ్డాయి, అలాగే నామినేషన్ల ఫార్మ్స్ ఎంతమంది అభ్యర్థులు తీసుకున్నారనే వివరాలను సంబంధిత అధికారుల నుంచి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు.
దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు.
నామినేషన్ స్వీకరణ, రికార్డు నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, అభ్యర్థులకు అందిస్తున్న సౌకర్యాలపై ఆయన పలు సూచనలు అందించారు. నామినేషన్ ప్రక్రియ చట్టబద్ధంగా, ఎవరికీ ఇబ్బందులు లేకుండా పూర్తయ్యేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. హెల్ప్ డెస్క్, పోలీస్ బందోబస్తు మరియు తదితర అంశాలను పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై అతికించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేశారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు.నవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు తొలి విడత ఎన్నికల ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 వరకు నామినేషన్ పత్రాలు సమర్పించవచ్చని తెలిపారు. నవంబర్ 30 రోజున వీటి పరిశీలన ఉంటుందని తెలిపారు. డిసెంబర్ 3 వరకు ఉపసంహరణ గడువు ఉంటుందని తెలిపారు. మొదటి విడతలో 7 మండలాల్లోని 122 గ్రామాలు, 1172వార్డుల్లో డిసెంబర్ 11 న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరగనుందని అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు. ఈ పరిశీలనలో కోరుట్ల, మెట్ పెల్లి ఆర్డీవోలు జివాకర్ రెడ్డి, శ్రీనివాస్,ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


## ఆలకుంట సమ్మయ్య మరణం సిపిఐ పార్టీకి తీరనిలోటు



**చర్చ, కొత్తగూడెం:**సిపిఐ సీనియర్ నాయకులు ఆలకుంట సమ్మయ్య అకాల మరణం భారత కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటు అని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, గిరిజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి భూక్య శ్రీనివాస్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం రామవరంలోని వనందాస్ గడ్డలో ఆలకుంట సమ్మయ్య భౌతికాయంపై ఎర్ర జెండా కప్పి, పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అమరహే కామ్రేడ్ ఆలకుంట సమ్మయ్య అంటూ నినాదాలు చేసిన అనంతరం వారు మాట్లాడుతూ సమ్మయ్య పాల్వంచలోని ఒక బట్టల షాపులో విధి నిర్వహణలో ఉండగా ప్రమాదవశాత్తు కింద పడి హైదరాబాదులో చికిత్స పొందుతూ మరణించాలని తెలిపారు. విద్యార్థి, యువజన నాయకుడుగా పనిచేస్తూ బొగ్గగని కార్మిక ప్రాంతాల్లో క్రియాశీలక నాయకుడిగా అనేక పోరాటాలు చేశారని అన్నారు. యూనియన్ కొమరయ్య, కూనంనేని సాంబశివరావుల నాయకత్వంలో సమ్మయ్య ప్రజల పక్షాన అనేక పోరాటాల్లో భాగస్వామ్యం వహించి ప్రజా, కార్మిక సమస్యల సాధనలో ఎనలేని కృషి చేశారని గతాన్ని స్మరించుకున్నారు. స్థానిక శాసనసభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు హైదరాబాదులో ఉండటంవల్ల ఫోన్‌లో సమ్మయ్య మరణానికి సంతాపం ప్రకటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేయాలని చెప్పారని అన్నారు. సమ్మయ్య మరణ వార్త తెలుసుకొని భద్రాచలంలో ఉన్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా హుటాహుటిన అక్కడ నుండి వచ్చి ఖననం జరిగే ప్రాంతానికి వెళ్లి ఆయన భౌతిక గాయంపై పుష్పగుచ్చాలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. సమ్మయ్య మరణించినా ఆయన ఆశయాలు, ఆయన భావాలు ప్రజలలో సజీవంగా ఉంటాయని, ఆయన ఆశయ సాధన కోసం మనమందరం కృషి చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు మాటేటి గోపాల్, వన్నందాస్ గడ్డ శాఖ 1 కార్యదర్శి తోగరు నరేంద్ర కుమార్, సీనియర్ నాయకులు భయన ఈశ్వరయ్య, ఆది మల్లయ్య, ఎస్.వి.రామారావు, అంతోటి అజరయ్య, సత్తార్, ప్రవీణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో సర్పంచి స్థానాలను కైవసం చేసుకుందాం

- ప్రతీస్తానం నుంచి నామినేషన్లు దాఖలు చేయండి
- ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరంగా చేపట్టండి
- నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి
- సర్దుబాట్లు, పొత్తులపై చర్చలు జరుగుతున్నాయి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- నాలుగు మండలాల ముఖ్యకార్యకర్తల సమావేశంలో దిశా, నిర్దేశం చేసిన కూనంనేని




**చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం :**కొత్తగూడెం నియోజకవర్గంలో రెండో, మూడోదఫా జరగనున్న సర్పంచ్, వార్డుసభ్యుల ఎన్నికలలో సమిష్టి కృషితో సర్పంచి స్థానాలను కైవసం చేసుకోవడానికి సిపిఐ శ్రేణులు సమాయత్తం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్, కొత్తగూడెం టౌన్ల ముఖ్య కార్యకర్తలతో జరిగిన సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశా, నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ సిట్టింగ్ స్థానాలను పదిలం చేసుకోవడంతోపాటు మరిన్ని స్థానాలు గెలుసుకునేందుకు కృషి చేయాలని, పార్టీ బలోపేతానికి, విజయానికి ప్రతీ కార్యకర్త ప్రజాక్షేత్రానికి పరిమితంకా వాలన్నారు. ప్రతీ స్థానం నుంచి పార్టీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయాలి అని ఆదేశించారు. నామినేషన్ దాఖలు చేసిన వెంటనే ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరంగా చేపట్టాలని కార్యకర్తలకు సూచించారు. నియోజకవర్గంలో మనం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, అందించిన సంక్షేమపథకాలు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా ఇతర పార్టీలతో సర్దుబాట్లు, పొత్తులపై చర్చలు తుదిదశకు చేరుకున్నాయని, బలమున్న ప్రతీచోటా పోటీచేసేందుకు సిద్ధం కావాలని కూనంనేని తెలిపారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, జి వీరాస్వామి, భూక్యా దస్రు తదితరులు పాల్గొన్నారు.

# చారిత్రాత్మక వేడుకకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి







● **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం :**చారిత్రాత్మక వేడుకకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 2న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి 'డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ' ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి చేపట్టాల్సిన చర్యలపై శనివారం యూనివర్సిటీ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రతిష్టాత్మకంగా, ఎలాంటి లోపాలూ లేకుండా నిర్వహించేందుకు ప్రతి శాఖ అత్యంత సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని కలెక్టర్ స్పష్టం చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 2న మధ్యాహ్నం 2 గంటలకు ఐడిఓసి కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన హెలిపాడ్‌లో హెలికాప్టర్ ల్యాండింగ్ ఉంటుందని, హెలిపాడ్ పరిసరాల్లో గ్రీన్ రూమ్ వాహనం, భద్రతా చర్యలు, పరిశుభ్రత వంటి అంశాలను కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. స్టేట్ చాంబర్ వద్ద కూడా పరిశుభ్రతను నిర్ధారించి సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ శిలాఫలకం వద్దకు చేరుకునే వివిఐపీల రవాణా కోసం మినీ బస్సులు ఏర్పాటు చేసి, ఈ ప్రక్రియను పాల్వంచ తాసిల్దార్ పర్యవేక్షించాలని ఆదేశించారు. శిలాఫలకం వద్ద పూల అలంకరణ, గ్రీన్ మ్యాట్ ఏర్పాట్లు, వీఐపీల ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు ఉండేలా మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవంలో భాగంగా నిర్వహించాల్సిన పూజా కార్యక్రమాల ఏర్పాట్లపై కళాశాల ప్రిన్సిపాల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సింగరేణి మైనింగ్ కాలేజ్ ఏర్పాటుతో ప్రారంభమైన ఈ విద్యాసంస్థ డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీగా అభివృద్ధి చెందే వరకు జరిగిన చారిత్రాత్మక ఘట్టాలను ప్రతిబింబించేలా ప్రత్యేక ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాట్లు కూడా ప్రిన్సిపాల్ పర్యవేక్షణలో జరగాలని తెలిపారు. వీఐపీల స్వాగతం మరియు సన్మాన కార్యక్రమాల్లో పాల్గొనబోయే విద్యార్థులు, ప్రొఫెసర్లు ముందుగానే ఖరారుచేయాలని సూచించారు. ఉదయం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించి ఏర్పాట్లు కూడా చేయాలని సూచించారు.

అగ్నిమాపకశాఖ తగిన సంఖ్యలో ఫైర్ ఇంజిన్లను సిద్ధంగా ఉంచి అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్యశాఖ అధికారులు హెలిపాడ్, కాన్వాయ్ మార్గం, సభా ప్రాంగణం వద్ద అంబులెన్స్ సేవలు, అత్యవసర వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి తగిన వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అంతర్గత రహదారుల మరమ్మత్తులు, అకాడమిక్ బ్లాక్ భవనాల వైట్‌వాష్ వంటి మౌలిక పనులను పంచాయతీ శాఖ అత్యవసరంగా పూర్తిచేయాలని పేర్కొన్నారు. రహదారులు, వేదిక, సౌండ్ సిస్టమ్ వంటి పనులు నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని ఆర్అండ్‌బి శాఖకు ఆదేశాలు జారీ చేశారు. మిషన్ భగీరథ అధికారులు సభా ప్రాంగణం, గ్యాలరీలలో తాగునీటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ శాఖ జనరేటర్లు మరియు నిరంతర విద్యుత్ సరఫరా ఏర్పాట్లను కట్టుదిట్టంగా చేయాలని కలెక్టర్ సూచించారు.సభకు హాజరయ్యే ప్రజలు మరియు విద్యార్థుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక సర్వీసులు నడపాలని సూచించారు. ఇంటర్ కళాశాల, ఐటీఐ, పాలిటెక్నిక్, అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు సభలో విచ్చేలా రవాణా శాఖ అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు భోజన సదుపాయం మహిళా సంఘాల సభ్యుల సమీకరణ పర్యవేక్షించాల్సిందిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనను ఆదేశించారు. సభా ప్రాంగణం వద్ద పుట్టగొడుగుల పెంపకం, సోలార్ డ్రైయర్, లైవ్లీహుడ్ ప్రాజెక్టులకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.ముఖ్యమంత్రి పర్యటనకు అవసరమైన అనుమతులు రేపటి కల్లానే పూర్తిచేయాలని, డిసెంబర్ 1 నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని కలెక్టర్ సంబంధిత శాఖలను ఆదేశించారు. ప్రోటోకాల్ అమలు, వీఐపి ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పర్యవేక్షణలో వ్యవహరించాలని సూచించారు. సమీక్ష అనంతరం కలెక్టర్, ఎస్పీ, అధికారులు కలిసి శిలాఫలకం పరిసరాలు, సభా ప్రాంగణం, వేదిక, రవాణా మార్గాల ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించి, తగిన సూచనలు జారీ చేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ అభివృద్ధికి ముఖ్యమంత్రి పర్యటన ఓ కీలక మైలురాయిగా నిలుస్తుందని, ఈ పర్యటనను ఘనవిజయవంతం చేయడానికి శాఖలు సమిష్టిగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకుగాను భద్రతా చర్యలను కట్టుదిట్టం చేసినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి కార్యక్రమం మొత్తం ప్రోటోకాల్‌కు పూర్తిస్థాయిలో అనుగుణంగా సాగేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని విభాగాల సమన్వయంతో బలమైన భద్రతా ప్రణాళికను సిద్ధం చేసిందని పేర్కొన్నారు. సీఎం కాన్వాయ్ ఆగే ప్రతి స్థలం, మార్గమధ్య ప్రాంతాలు, సభా ప్రాంగణం, శిలాఫలకం వద్ద ఏర్పాటు చేసిన వేదికల వద్ద సిబ్బందిని తగిన బందోబస్తుతో మోహరించామని వివరించారు. అలాగే వీఐపీల రాకపోకలకు సంబంధించిన ప్రత్యేక వాహన పాసులు, వాహనాల నిల్వ, ప్రవేశ నియంత్రణ, గేటు నిర్వహణ వంటి అంశాలను ఖచ్చితమైన పరిశీలనతో అమలు చేయనున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సమయంలో ఎటువంటి అంతరాయం కలగకుండా ఇంటెలిజెన్స్ వింగ్, ట్రాఫిక్ వింగ్, లా అండ్ ఆర్డర్ విభాగాలు పరస్పరం సమన్వయంతో పని చేయనున్నాయని చెప్పారు. సభకు భారీగా వచ్చే ప్రజలను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ డైవర్షన్లు, పార్కింగ్ ఏర్పాట్లు ముందుగానే ప్రణాళిక చేసినట్టు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్డీవో మధు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ గ్రామ పంచాయతీ ఎన్నికలు: తొలి విడత నామినేషన్ ప్రక్రియ ప్రారంభం

**– సీపీ గౌష్ ఆలం పర్యవేక్షణలో పటిష్ట బందోబస్తు**







**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక ప్రతినిధి :**కరీంనగర్ జిల్లాలో మూడు దశల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా, మొదటి విడత ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, నిస్పక్షపాతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు.నామినేషన్ కేంద్రాల వద్ద బందోబస్తుమొదటి విడతలో చొప్పదండి, రామడుగు, గంగాధర, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ (05) మండలాల్లో నామినేషన్ల స్వీకరణ జరుగుతోంది. దీనికోసం జిల్లావ్యాప్తంగా 33 నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, వాటి వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ పేర్కొన్నారు. సీపీ గౌష్ ఆలం ఈ కేంద్రాల్లో పలు చోట్ల భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల సందర్శన అంతేకాకుండా, పలు గ్రామాల్లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను స్థానిక పోలీసు అధికారులతో కలిసి సీపీ గురువారంనాడు సందర్శించారు. ఎన్నికలు సజావుగా సాగేలా ఈ కేంద్రాల వద్ద పోలింగ్ రోజు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ఎన్నికల నియమావళి అమలు, బైండోవర్ చర్యలుఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చినందున శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు చేపడుతున్నట్లు సీపీ తెలిపారు. ఇందులో భాగంగా, గతంలో నేర చరిత్ర ఉన్న ఎన్నికల నేరస్థులను బైండోవర్ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.ప్రశాంత వాతావరణంలో, నిస్పక్షపాతంగా ఎన్నికలు సజావుగా సాగేందుకు అవసరమైన అన్నీ చర్యలు చేపడతామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయకుమార్, చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, ఎస్సైలు రామడుగు (రాజు ), గంగాధర (వంశీకృష్ణ), చొప్పదండి (నరేష్ రెడ్డి ) తో ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రెండో విడత నామినేషన్ల కొరకు ప్రత్యేక ఏర్పాట్లు

● **ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన సహాయ ఎన్నికల అధికారి అప్పారావు**



**చర్చ, అశ్వారావుపేట:**స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఆదివారం నుండి రెండవ విడత నామినేషన్ ప్రక్రియ మొదలు కాబోతున్న సందర్భంగా అశ్వారావుపేట మండలంలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్లు సమర్పించడానికి మండలంలో ఎన్నికల కార్యాలయాలను ఏర్పాటు చేశారు. నారంవారిగూడెం కాలని, నారంవారిగూడెం, పాత అల్లిగూడెం గ్రామాలకుగాను నారంవారిగూడెం కాలనీ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జమ్మిగూడెం మద్దికొండ, అచ్యుతాపురం గ్రామ పంచాయతీలకుగాను జమ్మిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద, ఊట్లపల్లి వేదాంతపురం, కేశప్పగూడెం గ్రామ పంచాయతీలకుగాను ఊట్లపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద, అనంతారం, రామన్నగూడెం గాండ్లగూడెం, మల్లాయిగూడెం గ్రామ పంచాయతీలకుగాను అనంతారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద, వినాయకపురం, అసుపాక నారాయణపురం, బచ్చువారిగూడెం గ్రామ పంచాయతీలకుగాను వినాయకపురం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద, తిరుమలకుంట, కొత్తమామిళ్ళవారిగూడెం పాతరెడ్డిగూడెం, మొద్దులమడ, దిబ్బగూడెం గ్రామ పంచాయతీలకుగాను తిరుమలకుంట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద, నందిపాడు, కోయరంగాపురం, గుమ్మడవల్లి గ్రామ పంచాయతీలకుగాను నందిపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద, కన్నాయిగూడెం, కావడిగుండ్ల గ్రామ పంచాయతికిగాను కన్నాయిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నామినేషన్లు స్వీకరించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు సహాయ ఎన్నికల అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి అప్పారావు వివరించారు. ఆదివారం ఉదయం గం. 10.30 నుండి మంగళవారం సాయంత్రం గం.5.00 వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటు అయ్యే నామినేట్ అయిన అభ్యర్థుల జాబితా బుధవారం సాయంత్రం 5 గంటల తర్వాత వెల్లడిస్తామన్నారు. ఏమైనా అప్పీల్ చేయాలనుకుంటే గురువారం సాయంత్రం 5 గంటల వరకు సమయం ఉందని, అభ్యర్థిత్వం ఉపసంహరణ కొరకు శనివారం మధ్యాహ్నం 3 గంటల వరకు సమయం ఉందని, అదే రోజు అభ్యర్థుల తుది జాబితా వెల్లడిస్తామన్నారు. డిసెంబర్ 14వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు మాత్రమే ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకుని సర్పంచ్, వార్డు సభ్యులను ఎన్నుకోవాల్సి ఉంటుందన్నారు. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు అనంతరం ఫలితాలు వెల్లడిస్తామని సహాయ ఎన్నికల అధికారి అప్పారావు వెల్లడించారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి 15వ వార్డు బరిలో నామినేషన్ వేసిన యువ నాయకుడు నగావత్ కిరణ్



**చర్చ ములుగు జిల్లా బ్యూరో నవంబర్ 29:ఏటూరు నాగారం:** ఏటూరు నాగారం మండలంలోని ఆకులవారికి ఘనపురం కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకుడు నగవత్ కిరణ్ ఈ ప్రాంత ప్రజలకు కష్టం వస్తే నేను ఉన్న అంటూ 24 గంటలు తన సమయాన్ని కేటాయిస్తూ గ్రామంలో ఉన్న సమస్యలను అధికారులు మరియు స్థానిక మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి ఏ సమస్య వచ్చిన ఒక్క ఫోన్ కాల్ తో వారి ముందు వాలిపోయి వారి యొక్క సమస్యను తీర్చే గొప్ప నాయకుడు నాగవత్ కిరణ్ నామినేషన్ లో భాగంగా ఈరోజు మూడవరోజు చివరి రోజు అయిన ఈ రోజు ప్రజల అభిప్రాయం మేరకు ఏటూరునాగారం గ్రామపంచాయతీ 15వ వార్డు మెంబర్గా నామినేషన్ వేసి ప్రజలకు తమ వంతు సేవలు అందించడానికి ముందుకు వచ్చిన యువ నాయకుడిని గెలిపించుకోవాలని ఆకుల వారి ఘనపురం చెందిన యువకులు మహిళలు అందరూ కూడా ఏకధాటిపై వచ్చి 15వ వార్డు మెంబర్ గా నగవత్ కిరణ్ నీ భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరడం జరిగింది.

# క్రీడా స్ఫూర్తిని చాటిన దివ్యాంగులు, ఉల్లాసంగా జిల్లా స్థాయి దివ్యాంగుల ఆటల పోటీలు







**చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం :**అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో భాగంగా దివ్యాంగులకు జిల్లా స్థాయి ఆటల పోటీలు ప్రగతి మైదానం కొత్తగూడెం నందు జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లెనినా జెండా ఊపి, బెలూన్లు ఎగురవేసి ప్రారంభించారు. దివ్యాంగులు అందరితో సమానంగా అన్ని క్రీడలలో రాణించాలని, జిల్లా నుండి రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో ఆటల పోటీల్లో రాణించాలని, అందుకు అనుగుణంగా ప్రభుత్వము జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక శిక్షణ ఇస్తారని, దివ్యాంగులు ప్రతిరోజూ ఆటలు ఆడడం ద్వారా వారిలో మానసికొల్లాసంతో పాటు శారీరక సామర్థ్యం, ఆత్మ స్థైర్యం పెరుగుతుందని, దివ్యాంగులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారని కొనియాడారు. షాట్ పుట్ లో సందీప్, అనిత, అఖిల్, సాయి కౌశిక్, రవి, జావెలిన్ త్రో లో రవి, సావిత్రి, అఖిల్, మోక్షిత్, రన్నింగ్ లో సందీప్, అనిత, అఖిల్, నాగరాజు, హేమంత్ చౌదరి, క్యారమ్ బోర్డు లో శైలు, సందీప్, ప్రవీణ్, రాజు ప్రథమ స్థానంలో గెలుపొందారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పద్మ శ్రీ, పి.ఈ.టి.లు నరేష్, మంగీలాల్, మదన్, బావ్ సింగ్, జిల్లా దివ్యాంగుల సంఘాల నాయకులు సతీష్, నయీం, ప్రవీణ్, రాజేందర్, ముజాహిద్దీన్, దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలల నిర్వాహకులు ప్రసాద్, అరుణ, నాగలక్ష్మి, గౌతమి, సుబ్బ లక్ష్మీ, కార్యాలయ సిబ్బంది వర ప్రసాద్, నాగేశ్వర రావు, నరేష్, ప్రవీణ్, దివ్యాంగులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారుడిపై టిప్పర్ డ్రైవర్ ఉమ్మివేత




**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**కొత్తగూడెం పట్టణంలోని పోస్టాఫీస్ సెంటర్ వద్ద శనివారం వెర్రి చేష్టలతో ఓ టిప్పర్ డ్రైవర్ దుమారం రేపాడు. రుద్రంపూర్ దిశగా వెళ్తున్న బొగ్గు టిప్పర్ డ్రైవర్ నోట్లో ఉన్న పాన్ గుట్కాను రోడ్డుపై ఉమ్మగా పక్కనే వెళ్తున్న వాహనదారుడిపై నేరుగా పడింది. వెంటనే ఇద్దరు రోడ్డుమీదే వాగ్వాదానికి దిగారు. అదే సమయం అక్కడే విధుల్లో ఉన్న ట్రాఫిక్ పోలీసులు టిప్పర్‌ను ఆపి విషయం తెలుసుకున్నారు. గుట్కా నిషేధం ఉన్నా డ్రైవర్లు పాన్ మసాలా, గుట్కా, అంబర్ వంటివి నోట్లో వేసుకొని వాహనాలు నడపడం రోజువారీ అలవాటైపోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొందరు ఆటో, కార్లు, డీసీఎంలు, బస్సులు, బొగ్గు టిప్పర్ల డ్రైవర్లు ఎక్కడ పడితే అక్కడ ఉమ్మి వేస్తూ పక్కన వెళ్లే వాహనదారులు, పాదచారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇలాంటి అసభ్య ప్రవర్తనపై ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ?

# ఫోక్సో కేసు కేసులో ఇద్దరు యువకులు అరెస్టు



**చర్చ, సత్తుపల్లి:**పట్టణానికి చెందిన ఓ మైనర్ బాలికను పఠాన్ షకీర్, షేక్ లాల్ మౌలా షరీఫ్ అనే యువకులు ప్రేమించమని వెంటపడి వేధిస్తూ బెదిరించడమే కాకుండా గురువారం రాత్రి మైనర్ బాలికపై దాడి చేయడంతో ఆమె సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాలిక ఫిర్యాదు మేరకు ఎస్ఐ ప్రదీప్ నిందితులు ఇద్దరిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆ కేసులో నిందితులైన పఠాన్ షకీర్, షేక్ లాల్ మౌలా షరీఫ్‌లను పోలీసులు శనివారం అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం సత్తుపల్లి కోర్టులో హాజరు పరిచారు.

# ఖమ్మంలో ఘనంగా దీక్షా దివస్



**చర్చ బ్యూరో, ఖమ్మం :** దీక్షా దివస్ సందర్భంగా ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు తాత మధుసూదన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దీక్ష దివాస్ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు వెంకటవీరయ్య, ఉపేందర్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ, వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లకావత్ గిరిబాబు మాట్లాడుతూ 2009 నవంబర్ 29న తెలంగాణ చరిత్రలో తిరుగుబాటు జ్వాల పుట్టిన రోజు అని, కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అన్న ఒక్క మాటతో మిలియన్ల హృదయాలు ఒక్కటయ్యాయన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం, వారి గౌరవం కోసం, వారి భవిష్యత్తు కోసం ఉద్యమనేత కేసీఆర్ చేపట్టిన అమరణ నిరాహార దీక్షే నేడు ప్రజా శక్తికి నాంది అన్నారు. తెలంగాణ కోసం ఆయన శ్వాస, తెలంగాణ కోసం ఆయన జీవితం, తెలంగాణ కోసమే ఆయన పోరాటం అ న్నారు. ఈ కార్యక్రమానికి వైరా నియోజకవర్గంలోని అన్ని మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయ కులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, విద్యార్థి యువజన నాయకులు, సోషల్ మీ డియా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో గులాబీ శ్రేణులు పాల్గొన్నారు.

# హెల్మెట్లు, సీట్ బెల్టులు డ్రైవర్లకు రక్షణ కవచాలు: ఎస్సై కవిత



**చర్చ, సత్తుపల్లి:**హెల్మెట్లు, సీట్ బెల్టుల వినియోగంతో డ్రైవర్లకు రక్షణ కవచాలుగా పనిచేస్తాయని వేంసూరూ ఎస్సై కవిత అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ భాగంగా వేంసూరు మండలం మర్లపాడులో వాహనాల తనిఖీలో ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి పట్టుబడిన పలువురు వాహనదారులకు శనివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ముఖ్యంగా వేగపరిమితులను పాటించడం, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఫోన్‌లను ఉపయోగించకపోవడం వంటి నియమాలతో ప్రమాదాల అవకాశాలను పూర్తిస్థాయిలో తగ్గిస్తాయని అన్నారు. తరచుగా పరధ్యానంలో వాహనాలునడుపుతూ ప్రమాదాలకు గురి అవుతున్నారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం అనేది వ్యక్తిగత భద్రతకు సంబంధించిన విషయం మాత్రమే కాకుండా సమాజానికి దోహదపడే మార్గమని అన్నారు.

నిజాలు నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక

ఆదివారం,
నవంబర్ 30, 2025



# పంచాయతీ ఎన్నికల్లో కలిసికట్టుగా కమ్యూనిస్టులు

- భవిష్యత్తులో పేదవారికి అండగా ఉండేది ఎర్రజెండానే
- మూడు పార్టీల ముఖ్యనేతల సమావేశం



**చర్చ ములకలపల్లి :**రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మండల వ్యాప్తంగా 20 గ్రామ పంచాయతీలలో కమ్యూనిస్టులు కలిసికట్టుగా పోటీ చేయనున్నారు. సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీలు కలిసికట్టుగా పోటీ చేయనున్నట్లు మూడు పార్టీల ముఖ్యనేతల సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నరాటి ప్రసాద్, మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్ తెలియజేశారు. ములకలపల్లి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. మండలంలో అనేక సమస్యలు పరిష్కారాలకు పోరాటాలు నిర్వ హిస్తున్న కమ్యూనిస్తులను గెలిపించాలని కోరారు.

భవిష్యత్తులో పేదవారికి అండా,దండ ఒక్క ఎర్ర జెండా మాత్రమేనని మండల వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను అత్యధిక మె జారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కల్లూరి కిషోర్, ముదిగొండ రాం బా బు, పోతుగంటి లక్ష్మణ్, కోర్స రామకృష్ణ,గౌరి నాగేశ్వరావు, రవికుమార్, రావుజా, పి వెం కటేశ్వర్లు, మధు, అమల, నారటి రమేష్, సి హె చ్ వెంకటేశ్వర్లు, సాయి, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

# జూలూరుపాడు గ్రామపంచాయతీ స్థానిక ఎన్నికను ఆపండి అధికారులను ఆదేశించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్




**చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం :**జూలూరుపాడుగ్రామ పంచాయతీ స్థానిక ఎన్నిక ను నిలుపుదల చేస్తూ జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మండల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. హైకోర్టులో జూలూరుపాడు గ్రామ పంచాయితీ పై ఉన్న కేసు కారణంగా పంచాయతీ ఎన్నికలు జరపవద్దని ,హై కోర్టు ఆదేశాలు వచ్చేవరకు చర్యలు చేపట్టవద్దని సూచించారు. ఆ గ్రామనికి చెందిన రామారావు అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. గతంలో జూలూరుపాడు గ్రామపంచాయతీ మధిర తాలూకాలో ఉన్నందున దాన్ని ఏజెన్సీ పంచాయతీగా ప్రకటించడం సరికాదన పిటిషన్లో పేర్కొన్నారు. జూలూరుపాడుకు సంబంధించి హైకోర్టులో పిటిషన్ ఉన్నందున ఎన్నికల ప్రక్రియ నిలిపి వేయాలంటూ కలెక్టర్ మండల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

- అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్




**చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం:** ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అధిక మొత్తంలో ధాన్యం వచ్చే అవకాశాలు ఉన్నందును వెంటనే కొనుగోళ్ల చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ పౌర సరఫరాల శాఖాధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల ఏజెన్సీల విభాగాల అధిపతులతో, ధాన్యం కొనుగోలు సేకరణకు అధికారులతో సమీక్ష నిర్వహించారు. సీఎం డిసెంబర్ 2వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకి వస్తున్న కారణంగా తీసుకోవలసిన జాగ్రత్తలు, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండ తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఉప తహసిల్దార్లు పౌరసరఫరాల శాఖకు సంబంధించి, డిఆర్డిఏ, డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ శాఖ, జిసిసి డీసీఎంఎస్ శాఖల ప్రతినిధులు వారి శాఖలకు సంబంధించి కార్యాచరణ నివేదించారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తుకుండ కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని ధాన్యం కొనుగోలు సక్రమంగా చేపట్టాలని అడిషనల్ కలెక్టర్ సూచనలు జారీ చేశారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

**చర్చ: ములకలపల్లి :** మండలంలోని జగన్నాధపురం ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం స్థానిక పోలీసులు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మధు ప్రసాద్ మాట్లాడుతూ డిజిటల్ అరెస్ట్ అంటే ఏంటో తెలుపుతూ జరుగుతున్న క్రైమ్ లపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఫోన్ ద్వారా సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని తొలూత విద్యార్థులు అవగాహన పెంచుకొని తల్లిదండ్రులను అప్రమత్తంగా ఉండేలా చూడాలన్నారు. విద్యార్థి దశ నుంచే ప్రతిఒక్కరూ పేపర్ చదివే అలవాటు చేసుకోని సమాజం పై బాధ్యతగా మెలగాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



**చర్చ: ములకలపల్లి :** మండలంలోని జగన్నాధపురం ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం స్థానిక పోలీసులు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మధు ప్రసాద్ మాట్లాడుతూ డిజిటల్ అరెస్ట్ అంటే ఏంటో తెలుపుతూ జరుగుతున్న క్రైమ్ లపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఫోన్ ద్వారా సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని తొలూత విద్యార్థులు అవగాహన పెంచుకొని తల్లిదండ్రులను అప్రమత్తంగా ఉండేలా చూడా లన్నారు. విద్యార్థి దశ నుంచే ప్రతిఒక్కరూ పేపర్ చదివే అలవాటు చేసుకోని సమాజం పై బాధ్య తగా మెలగాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# న్యూ స్టార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయవంతంగా ఉచిత మెగా వైద్య శిబిరం










**చర్చ, అశ్వారావుపేట:** స్థానిక పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సురేష్ రామాల సారథ్యంలో నడుస్తున్న న్యూ స్టార్ చిల్డ్రన్ హాస్పిటల్ అండ్ ఫౌండేషన్ మేనేజర్ యర్రంశెట్టి రవి ఆధ్వర్యంలో మామిళ్లవారిగూడెం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో శనివారం ఉచిత ఆరోగ్య షవగాహన సదస్సు, వైద్య పరీక్షల మెగా శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ముఖ్యంగా చిన్నారులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర పరీక్షలు నిర్వహించారు. ఈ అరుదైన ఉచిత వైద్య అవకాశాన్ని మామిళ్లవారి గూడెం పరిసర గ్రామాలైన తిరుమలకుంట, రెడ్డిగూడెం, బండారిగుంపు, సుద్దగోతులగూడెం, ఉసెర్లగూడెం ల నుండి వచ్చిన ప్రజలు పెద్ద సంఖ్యలో వినియోగించుకున్నారు. ఈ శిబిరంలో దాదాపు 200 మందికి పైగా పిల్లలు, విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందించారు. డాక్టర్ సురేష్ రామాల నేతృత్వంలోని అనుభవజ్ఞులైన వైద్య బృందం స్వయంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, చిన్నారులకు ఆరోగ్య సలహాలు అందించారు. ఆరోగ్య పరీక్షలు పూర్తయిన తర్వాత, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు, మెరుగైన ఆరోగ్య జీవనశైలిపై విలువైన సలహాలు అందించారు.

**లక్ష్యం నెరవేరింది: యర్రంశెట్టి రవి**

న్యూ స్టార్ మేనేజర్ యర్రంశెట్టి రవి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు, ముఖ్యంగా చిన్న పిల్లలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతోనే ఈ ఉచిత శిబిరాన్ని నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా అనేక మంది చిన్నారుల ఆరోగ్య సమస్యలను గుర్తించి, పరిష్కరించగలిగాం అని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన పాఠశాల సిబ్బందికి, గ్రామ పెద్దలకు, సహకరించిన వైద్య బృందానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పేట' బీఆర్ఎస్‌లో అంతర్గత కుమ్ములాటలు

- మాజీ ఎమ్మెల్యేకు, కార్యకర్తకు మధ్య అడ్డుగోడలా మాజీ మండల అధ్యక్షుడు
- ఎన్నికలవేళ 200 కుటుంబాలు పార్టీకి దూరం
- పని చేసే వారికి ప్రాధాన్యం లేదని ఆవేదన
- ఒంటెద్దు పోకడలు సహించలేకే రాజీనామాలు
- ద్వితీయ శ్రేణి అలకలు కొలిక్కి వచ్చేనా



**చర్చ, అశ్వారావుపేట:** బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత కుమ్ములాట తారాస్థాయికి చేరింది. ఎన్నికల వేళ రాజకీయ పార్టీల్లో అలకలు బుజ్జగింపులు సర్వసాధారణం. కానీ అశ్వారావుపేట బిఆర్యస్‌లో పరిస్థితి మరోలా ఉంది. టిక్కెట్ ఎవరికైనా ఇచ్చుకోండి, బీఫామ్ ఎవరికైనా ఇవ్వండి, బరిలో ఎవరినైనా నిలబెట్టండి కానీ మాకు చెప్పి చేయండి అని ద్వితీయ శ్రేణి నాయకుల మాటను అధినాయకత్వం పెడచెవిన పెట్టి ఒంటెద్దు పోకడతో బాధ్యతలన్నీ ఓ నమ్మిన బంటుకి అప్పచెప్పాడని మండలంలోని ద్వితీయ శ్రేణి నాయకులు అసంతృప్తితో రగిలిపోతున్నారు. స్థానిక ఎన్నికలవేళ క్యాడర్‌లో ఇలాంటి అసంతృప్తి జ్వాలలు ప్రతిపక్ష పార్టీకి అనుకూలంగా మారతాయని కొందరు సీనియర్ నాయకులు చర్చించుకుంటున్నారు. మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ప్రధాన అనుచరుడిగా గుర్తింపు పొందిన రెడ్డి సామాజిక వర్గ నేత వింత పోకడలు, ఇష్టానుసారం తీసుకుంటున్న నిర్ణయాలు, ఎవ్వరికి విలువ లేకుండా చేయడం, గ్రామ నాయకులను కలుపుకుపోవడం లేదని, తమకు గుర్తింపు లేకపోవడంతో అవమాన భారంతో వినాయకపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు బిర్రం వెంకటేశ్వరరావుతోసహా అనుచరులు, నాయకులు, కార్యకర్తలు సుమారు 200 మంది వరకు ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఈ నాయకుడి కారణంగా తమకు పార్టీలో విలువలేకుండా పోయిందని, మా గ్రామాల్లోకి అతను వచ్చి పెత్తనం చేయడం ఏమిటని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ఆయన స్పందించకపోవడంతో మండల నాయకులు అసంతృప్తితో పార్టీకి రాజీనామా చేస్తున్నామని మండల నాయకులు అంటున్నారు. స్థానిక ఎన్నికలలో సర్పంచ్, వార్డు అభ్యర్థుల ఎంపిక స్థానికంగా ఉన్న నాయకులతో కనీసం చర్చించకుండా వాళ్ళకు ఇష్టం వచ్చినట్టు నిర్ణయం తీసుకుని వాళ్ళతో నడవండి అని అదేశాలు ఇవ్వడం నచ్చడంలేదని వారు వాపోతున్నారు. సమస్యను ఎన్నిసార్లు వివరించిన నియోజకవర్గ ఇన్‌చార్జి పట్టించుకోకపోవడంతో రాజీనామా నిర్ణయం తీసుకున్నామని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బిర్రం వెంకటేశ్వరరావు వాపోయారు. బీఆర్ఎస్‌లోకి వచ్చిన నాటి నుండి మేము తుమ్మల, మెచ్చా వెనుకనే నడిచామని, తుమ్మల కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లినా మేము అందరం మెచ్చాతోనే కొనసాగుతున్నామని, స్థానిక ఎన్నికల వేళ అభ్యర్థుల ఎంపిక అనేది మా గ్రామానికి చెందిన విషయం, ఆ విషయంలో బయటి వారు కల్పించుకుని అన్ని వారే అన్నట్టు ప్రవర్తిస్తూ మా ప్రమేయం లేకుండా చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. వాళ్లలో వాళ్లకు ఎంత అభిమానం అయినా ఉండొచ్చుగాని అది కార్యకర్తల మీద రుద్దడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తూ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశామని తెలిపారు.

# సైబర్ క్రైమ్ బారినపడిన భాదితుడిని కాపాడిన సైబర్ సెక్యూరిటీ

- బ్యాంక్ అఫ్ బరోడా మేనేజర్‌ను సత్కరించిన డిఎస్పీ అశోక్



**చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం:** సైబర్ క్రైమ్ బాధితుని గుర్తించి, అతని రూ. 5 లక్షల నగదును కాపాడిన బ్యాంక్ ఆఫ్ బరోడా కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్ ఐ.నరేందర్‌కి కృతజ్ఞతలు తెలుపుతూ భద్రాద్రి కొత్తగూడెం సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పి బి.అశోక్, సిఐ సముద్రాల జితేందర్‌లు బ్యాంకు మేనేజర్‌ను సత్కరించారు. శుక్రవారం జిల్లా కేంద్రానికి చెందిన వ్యక్తి నకిలీ ఇన్వెస్ట్‌మెంట్ యాప్‌లో పెట్టుబడులు పెట్టడాన్ని గుర్తించిన బ్యాంక్ ఆఫ్ బరోడా కొత్తగూడెం బ్రాంచ్ సిబ్బంది, మేనేజర్ నరేందర్ కొత్తగూడెం సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులకు సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన సైబర్ బ్యూరో సిబ్బంది బాధితుడిని చేరుకుని, కౌన్సిలింగ్ నిర్వహించి, అతడు పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగా ఉన్న రూ. 5 లక్షలను కాపాడడం జరిగింది. బాధితునికి 10 రోజుల క్రితం టెలిగ్రామ్ యాప్‌లో ఇన్వెస్ట్‌మెంట్‌కి సంబంధించి సైబర్ నేరగాళ్లు ఒక మెసేజ్ రూపంలో ఇన్వెస్ట్మెంట్ యాప్ లింకును పంపి, యాప్‌లో పెట్టుబడి పెడితే డబ్బు రెండు మూడు రెట్లు అవుతాయని చెప్పారు. బాధితుడు అది సైబర్ నేరస్తుల పన్నాగమని గ్రహించక, లింకు ద్వారా యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని, మొదట రెండు విడుతలుగా రూ.10 వేలు, రూ.20 వేలు పెట్టుబడులు పెట్టాడు. సైబర్ నేరగాళ్లు బాధితున్ని నమ్మించడం కోసం మొదటగా చెప్పినట్లుగా అతనికి రెండు విడతల్లో డబ్బును రెట్టింపు చేసి రూ.20 వేలు ఒకసారి, రూ.40 వేలలు మరోసారి యాప్ అకౌంట్లో డిపాజిట్ చేశారు. ఆ డబ్బును అతడు విత్ డ్రా చేసుకునే అవకాశం కల్పించారు. సైబర్ నేరగాళ్లను పూర్తిగా నమ్మిన బాధితుడు ఆ తరువాత రూ.3.85 లక్షలు ఆ యాప్ లో పెట్టుబడి పెట్టగా, రూ. 7 లక్షలు వచ్చినట్లుగా, వాటిని విత్ డ్రా చేసుకోవడానికి మరో రూ.5 లక్షలు డిపాజిట్ చేసి మొత్తం రూ.16 లక్షలు విత్ డ్రా చేసుకోవచ్చని నమ్మించారు. ఆ ఇన్వెస్ట్‌మెంట్ యాప్‌లో సైబర్ నేరగాళ్లకు సంబంధించిన మరికొంతమంది వ్యక్తులు తమకు అట్టి యాప్‌లో ఇన్వెస్ట్‌మెంట్ చేయడం ద్వారా అత్యధిక లాభాలు వస్తున్నట్లు కొన్ని ఫేక్ బ్యాంక్ ట్రాన్సాక్షన్లను మెసేజ్‌ల ద్వారా పోస్ట్ చేపిస్తూ బాధితుడిని నమ్మించారు. దీంతో బాధితుడు 16 లక్షలు రూపాయలు డబ్బులు వస్తాయనే అత్యాశతో ఇంట్లో బంగారాన్ని బ్యాంక్ ఆఫ్ బరోడా, కొత్తగూడెం బ్రాంచ్‌లో తాకట్టు పెట్టి రూ.5 లక్షలు సైబర్ నేరస్తులకు చెందిన రాజస్థాన్ బ్యాంక్ అకౌంట్‌కి ట్రాన్స్‌ఫర్ చేయడానికి అదే బ్యాంక్ అధికారులను సంప్రదించాడు. పెద్ద మొత్తంలో డబ్బులు వేరే రాష్ట్రానికి చెందిన అకౌంట్ కి ట్రాన్స్‌ఫర్ చేస్తుండడంతో అనుమానం వచ్చిన బ్యాంక్ సిబ్బంది, మేనేజర్ నరేందర్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులకు సమాచారం ఇచ్చారు. బ్యాంకుకు సిబ్బంది బాధితున్ని విచారించి జరుగుతున్న మోసాన్ని వివరించి రూ.5 లక్షలు నగదు ట్రాన్స్‌ఫర్‌ను అడ్డుకున్నారు. అంతకుముందే బాధితుడు సైబర్ నేరగాళ్లకు పంపిన రూ.3,85,000/%-% గురించి సైబర్ క్రైమ్ నమోదు చేసి పోయిన నగదును రిఫండ్ చేసే కార్యాచరణను సైబర్ సెక్యూరిటీ అధికారులు చేపట్టారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి తక్షణమే స్పందించిన బ్యాంక్ ఆఫ్ బరోడా కొత్తగూడెం బ్రాంచ్ సిబ్బందిని, బ్రాంచ్ మేనేజర్ నరేందర్‌ను కొత్తగూడెం జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పి బి.అశోక్, సిఐ ఎస్ జితేందర్‌లు అభినందించారు. =

**యాప్‌లలో పెట్టుబడులు పెట్టవద్దు: డీఎస్పీ అశోక్**

ఇటీవల కాలంలో సైబర్ నేరగాళ్లు టెలిగ్రామ్, వాట్సప్, ఇంటర్నెట్, సోషల్ మీడియా యాప్, బిజినెస్ ఇన్వెస్ట్మెంట్, స్టాక్ మార్కెట్, షేర్ మార్కెట్‌కి సంబంధించిన మోసపూరిత ప్రకటనలను పంపిస్తూ సైబర్ బాధితులను రెట్టింపు లాభాన్ని పొందవచ్చని అత్యాశను కల్పిస్తూ నమ్మిస్తున్నారని, ఆ విధమైన మోసాలకు బలి కావద్దని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పీ అశోక్ తెలిపారు. సైబర్ నేరాలలో ఎక్కువగా ఉద్యోగులు, వ్యాపారస్తులు లక్షలు, కోట్లలో పెట్టుబడులు పెట్టి మోస పోతున్నారని, సైబర్ నేరాలలో బాధితులు పోగొట్టుకుంటున్న నగదు 90 శాతం ఇలాంటి మోసాలలోనే కోల్పోతున్నారని, కాబట్టి బిజినెస్ ఇన్వెస్ట్మెంట్ యాప్‌లలో పెట్టుబడులు పెట్టేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, బిజినెస్ నిపుణులను ప్రత్యక్షంగా కలుసుకొని సలహాలు తీసుకొని, ఇన్వెస్ట్మెంట్ చేసే కంపెనీల గురించి విచారణ చేపట్టిన తర్వాత ముందుకు వెళ్లడం ద్వారా ఇలాంటి నేరాలను అరికట్టవచ్చని తెలిపారు.

# జిల్లాస్థాయి ఇన్స్పైర్ మరియు విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2025






**చర్చ :- బ్యూరో కరీంనగర్ :**స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు గీత నగర్ లో నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన రెండవ రోజు ముగింపు కార్యక్రమం కనుల పండుగగా నిర్వహించడం జరిగింది. దాదాపు ఆర్ఎస్బీవీబీ మరియు ఇన్స్పైర్ కు గాను జిల్లా వ్యాప్తంగా 500 పైగా వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులు తీసుకురావడం జరిగింది. ఈ ముగింపు కార్యక్రమం పాముల దేవయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సభాధ్యక్షులు జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్య మాట్లాడుతూ విద్యార్థులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచడం జరిగిందని ఈ సంవత్సరం నిర్వహించిన సైన్స్ ప్రదర్శన నుండి మరొకసారి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులు తమ ప్రతిభ కనబరచాలని యంగ్ సైంటిస్టులు ఎంతోమంది రాజన్న సిరిసిల్ల నుండి తయారు కావలసిన అవసరం ఉందని తెలిపారు. 25 ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కాబడినట్లుగా తెలియజేయడం ఉపాధ్యాయుల నుండి ఒకరు రాష్ట్రస్థాయిలో నిర్వహించే ఇన్స్పైర్ మరియు విద్యా విజ్ఞాన ప్రదర్శనకు ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్స్ శ్రీమతి వి.శైలజ, శ్రీమతి పద్మజ, సిరిసిల్ల మండల విద్యాధికారి దూసర ఘుపతి మరియు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బూర సదానందం, చంద్రశేఖర్ , వేంకటేశ్వర్లు ,కిషన్ తదితరులు పాల్గొనడం జరిగింది. కోఆర్డినేటర్ శైలజ మాట్లాడుతూ విద్యార్థులు చాలా చక్కని ప్రదర్శనలు తీసుకొని రావడం జరిగిందని భవిష్యత్తులో ఇలాగే ఇన్స్పిరేషన్ పొంది మంచి శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరారు. పద్మజ మాట్లాడుతూ విద్యార్థులు

ఓపికతో సంయమనంతో ఉండడం చాలా సంతోషకరమని ఈ ఓపిక ప్రయోగాలలో కూడా చూపించడం ఇంకా సంతోషంగా ఉందని భవిష్యత్తులో విజ్ఞాన శాస్త్రవేత్తలుగా రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి అధిక సంఖ్యలో ఎదగాలని కోరడం జరిగింది. సిరిసిల్ల మండల విద్యాధికారి దూస రఘుపతి మాట్లాడుతూ ఎన్నో స్టార్ట్ అప్ ప్రారంభించాల్సిన అవసరం ఉందని భవిష్యత్తు అవసరాలు తీరాలంటే కొత్త ఆవిష్క రణలతో స్టార్టర్స్ ప్రారంభించి ముందుకు వెళ్లాలని కోరడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి శారద మాట్లాడుతూ విజ్ఞానం ఎంత అభివృద్ధి చెందినా ..వివేచనతో, వివేకంతో విద్యార్థులు నేర్చుకోవాలని వినయ విధేయతలతో మెల గడం వల్ల విజ్ఞానంలోనే కాదు సమాజ నిర్మాణంలో కూడా పిల్లలు చక్కని క్రమశిక్షణయుతమైన సమాజాన్ని నిర్మించడంలో తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. విజేతలకు సర్టిఫికెట్ మరియు మెమొంటో అందించడం జరిగింది. విజేతలందరూ రాష్ట్రస్థాయిలో నిర్వహించే ఇన్స్పైర్ కార్యక్రమంలో గైడ్ టీచర్లతో సహా పాల్గొనవలసి ఉంటుందని తెలియజేయడం జరిగింది.


ఆదివారం,
నవంబర్ 30, 2025
చర్చ
తెలుగు దిన పత్రిక



# సబ్ కలెక్టర్ ఆదేశాలతో పోస్ట్ ఆఫీస్ ముందు ఫుట్పాత్ ఆక్రమణల తొలగింపు

- ఫుట్ పాత్ ఆక్రమణల్లో అధికారుల పాత్ర ఎంత
- అధికారం ఉందనే ధీమాతో ఆక్రమణలు
- తరచూ ప్రమాదాలకు నిలయాలు
- ఆక్రమణదారులే మరొకరికి అద్దెకు ఇచ్చి దోపిడీ



చర్చ, సత్తుపల్లి:సత్తుపల్లి పట్టణంలోని స్థానిక పోస్ట్ ఆఫీస్ ఎదురుగా ఫుట్పాత్ ఆక్రమణలను కల్లూరు ఆర్డీవో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆదేశాల మేరకు సత్తుపల్లి మున్సిపల్ అధికారులు తొలగించారు. గత సంవత్సరం డిసెంబర్ నెలలో సత్తుపల్లి సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ జి.రాజేష్ పోస్ట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న అక్రమణల గురించి సత్తుపల్లి మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. సంవత్సర కాలంగా మున్సిపల్ అధికారులు ఆక్రమణదారుల ను తొలగించడానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఆర్టిఐ ద్వారా సంబంధిత శాఖల నుండి సమాచారం తీసుకున్న సత్తుపల్లి పోస్టల్ డివిజన్ ఇన్స్పెక్టర్ జి. రాజేష్ ఆధ్వర్యంలో పోస్టల్ సిబ్బందితో కలిసి శనివారం నాడు కల్లూరు ఆర్డీఓ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ను స్వయంగా కలుసుకొని ఫిర్యాదు చేయడం జరిగింది. వెంటనే స్పందించిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఫుట్ పాత్ ఆక్రమణలను వెంటనే తొలగించవలసిందిగా మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఫుట్ పాత్ లు ఆక్రమించుకుని వ్యాపారం చేసుకునే కొందరిని తొలగించి మరి కొందరి పట్ల మెతక వైఖరి చూపడం ఏమిటి అని సత్తుపల్లి పట్టణంలో తొలగించబడిన చిరువ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఆక్రమణదారుల్లో కొందరు పట్టణానికి చెందిన విలేకరులు కూడా ఉన్నారు అని చర్చించుకుంటు న్నారు.పంచాయతీ, గ్రామపంచాయతీ, నగర పంచాయతీ స్థాయి నుండి నేడు మున్సిపాలిటీగా కొనసాగుతున్న సత్తుపల్లి పట్టణంలో ఫుట్పాత్ ల ఆక్రమణల పరంపర కొనసాగుతూనే ఉంది. ఉదాహరణకు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్ కి ఇరువైపులా ఆర్టీసీ కాంప్లెక్స్ లను నిర్మించి టెండర్ ప్రాతిపదికన అద్దెల కు ఇవ్వడం జరిగింది. దానిని వారే మళ్లీ రెన్యువల్ చేయించుకుని కొనసాగుతున్నారు. అందులో తప్పిదం ఏమీ లేదు. కానీ అద్దెల కు తీసుకున్న వ్యాపారస్తులు ఒక అడుగు ముందుకు వేసి ఫుట్పాత్ లపై ఆయా చిరు వ్యాపారస్తులకు నెలకు ఇంత అని ఒప్పందం కుదుర్చుకుని దుకాణదారులు చెల్లించే నెలసరి అద్దె ఫుట్పాత్ వ్యాపారస్తుల నుంచి వస్తున్న అద్దెల నుంచే కావడం గమనార్హం. పంచాయతీ గా ఉన్న సత్తుపల్లిలో దివంగత సర్పంచ్ కోటగిరి మురళి కృష్ణారావు ఉన్న సమయంలో ఆక్రమణలు లేవని చేప్పటంలో అతిశయోక్తి లేదు. కాలక్రమేణా ఫుట్ పాత్ ఆక్రమణలు అవినీతి అంతులేకుండా పోయిందనేది ప్రజల అభిప్రాయం. పాదచారులు నడవడానికి వినియోగించడాని కి దోహద పడవలసిన ఫుట్పాత్లపై పాదచారులు కొందరు గొడవలకు దిగిన సందర్భాలు లేకపోలేదు. పట్టణంలోని వెంగళరావు నగర్ కాలనీ నుంచి హనుమాన్ నగర్ బ్రిడ్జి వరకు ఫుట్పాత్లపై వ్యాపారాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఫుట్ పాత్ లపై వ్యాపారం అంటే చిరు వ్యాపారులు సంపన్నులు కాదు. బడుగు బలహీన వెనుకబడిన వర్గాల పేద మధ్యతరగతి వారు అధికంగా ఉన్నారు. నియోజకవర్గానికి కేంద్రం కనుక వివిధ ప్రాంతాల నుండి ప్రజలు వస్తూపోతూ కొనుగోలు చేస్తుంటారు.స్థానిక బస్టాండ్ సెంటర్ బాలాజీ థియేటర్ సెంటర్ రింగ్ సెంటర్ లోని కొంతమంది చిరువ్యాపారుల పట్ల అమానుషంగా ప్రవర్తించిన సంఘటనలు లేకపోలేదు. ఇక పోతే ఇటీవల కాలంలో ఫుట్పాత్లపై నిర్వహిస్తున్న ఇడ్లీ బండి వద్ద టిఫిన్ తీసుకెళ్తూ నాసిరకం తో నిర్మించిన డివైడర్ అంచు పగిలి ఒక వ్యక్తి లారీ క్రిందపడి విగత జీవుడై న సంగతి తెలిసిందే. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో బయటి ప్రపంచానికి తెలియని సంఘటనలు కోకొల్లలు. ఇవన్నీ సంబంధిత మున్సిపాలిటీ అధికారులు కనుసన్నల్లోనే జరుగుతున్నాయని ప్రచారం లేకపోలేదు.ఇదిలా ఉండగా కేవలం ఇందులో ఒక మునిసిపాలిటీ అధికారులనే పాత్రధారులుగా చెప్పటం సరికాదు మరి నగరం నడిబొడ్డున ఇంత జరుగుతున్నా సంబంధిత ఆర్ అండ్ బి అధికారుల మౌనం వెనుక మతలబు ఏంటని పరిశీలకులు ప్రశ్నిస్తున్నారు.పురపాలక సంఘం ఆర్ అండ్ బి మరియు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఇదంతా జరుగుతుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. అందుకే సంబంధిత అధికారులు అధికార యంత్రాంగం దృష్టి సారించి జరిగిన ఘటనలను మరచి మున్ముందు తీసుకోవాల్సిన వాటిపై దృష్టి సారించాలని ప్రజలు విశ్లేషకులు పరిశీలకు లుఅభిప్రాయపడుతున్నారు. లేనిచో మున్ముందు జరుగు మరెన్నో పరిణామాలకు పై వారందరితో పాటు పాలకులు సైతం బాధ్యత వహించాల్సి వస్తుంది.

# అటవీ పులులు అంచనా..........

- టైగర్ సెన్సెస్
- పులులు అటవీ పరిరక్షణ

ఆంధ్రప్రదేశ్ :ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ 2006 కోసం ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ డిసెంబర్ ఒకటి నుండి సన్నద్ధమవుతుంది, ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా పులుల సంఖ్య అంచిన మరియు అటవీ ఆరోగ్యాన్ని విశ్లేషించడానికి నిర్వహించే అతిపెద్ద వన్య ప్రాణులు పులులు సర్వే , పులులు అటవీ పరిరక్షణకు సూచక జాతులుగా ఉండి, పర్యావరణ సమతుల్యత కొనసాగించడానికి అత్యంత ప్రాముఖ్యం, కాగా ఏలూరు అటవీ విభాగంలోని పాపికొండలు నేషనల్ పార్క్ నార్త్ ఈస్ట్రన్ గాడ్స్ లో పులులు సంరక్షణకుచివరి ప్రధాన అంశముగా ఉండటం తో పాటు తెలంగాణ, చతిస్గడ్, ఒడిశా రాష్ట్రాలు పులులు నివాసాలను కలిపే ముఖ్యమైన కారిడా పని చేస్తుంది, గత కొన్ని ఏండ్ల నుంచి ఏలూరు విభాగంలోనీ పాపికొండ నేషనల్ పార్క్ ప్రాంతంలో ఉన్న ఉడతవల్లి, కొవ్వాడ, గడ్డపల్లి, పరిసరాల్లో పులులు సంచారం గుర్తించింది,2026 విజయవంతంగా నిర్వహించేందుకు ఏలూరు విభాగం పూర్తిగా ఉందని, పులులు సంరక్షణ, ఆరోగ్యము కొరకు ,జిల్లా ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు, ప్రకటనలో భాగంగా..చర్చ: ప్రతినిధి కుక్కునూరు మండల కేంద్రంలో అటవీశాఖ అధికారులు ప్రకటన తెలియజేశారు. డిసెంబర్ 1 తేదీ నుండి ప్రారంభమయ్యే చూచి సర్వేను నిర్ణీత షెడ్యూల్లో ప్రకారం చేపట్టేందుకు సిబ్బందిని సమీక్షించి, తగు సూచనలు జారీ చేసి ఉన్నారు. కాగా ఫ్రంట్ లైన్ సిబ్బందికి శిక్షణ అందించడంలో కూడా అటుశేఖరిస్తుందని ఏలూరు జిల్లా టివిశాఖ అధికారులు తెలిపారు.

## బహిరంగ సభను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్



చర్చ:- హుస్నాబాద్: నియోజకవర్గ కేంద్రంలో శనివారం రోజున మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారుడిసెంబర్ 3 వ తేదీన హుస్నాబాద్ పట్టణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పర్యటన సందర్భంగా అక్కన్న పేట రోడ్డు వద్ద బహిరంగ సభ స్థలాన్ని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ .సభకు బద్రత ఏర్పాట్లు,వచ్చిన ప్రజలకు ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు ,పార్కింగ్ సౌకర్యం తదితర వాటిపై పలు సూచనలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్..సభ ఏర్పాట్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు..ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా ఇప్పటివరకు చేసిన అభివృద్ధి భవిష్యత్తులో చేయాల్సిన కార్యక్రమంలో పై గౌరవ ముఖ్యమంత్రి గారు హుస్నాబాద్ నియోజకవర్గంలో డిసెంబర్ మూడవ తేదీన పర్యటిస్తున్నారు.అందుకు సంబంధించిన బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది.సభకు అందరూ తరలిరావాలని కోరుతున్నముఖ్యమంత్రి గారు హుస్నాబాద్ నియోజకవర్గానికి సంబంధించి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారు.ఈ ప్రాంత ఆకాంక్షలు ఇతర సమస్యలు నెరవేర్చే విధంగా ఈ పర్యటన ఉంటుంది..

హుస్నాబాద్ నియోజకవర్గ నాలో జిల్లాలకు కేంద్రంగా ఉంది.హుస్నాబాద్ ప్రాంతాన్ని విద్యా, వైద్యం,పారిశ్రామికీకరణ , ఉపాధి అవకాశాలు కల్పన,ఇరిగేషన్ ఇలా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నాం..ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి గారితో పాటు కేబినెట్ మంత్రులు అంతా వస్తున్నారు.హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలంతా పేరు పేరు నా విజ్ఞప్తి చేస్తున్న.. సభకు వచ్చి విజయవంతం చేయాలని కోరుతున్న..

# కాంగ్రెస్ సర్కార్ బీసీ రిజర్వేషన్లు తగ్గిస్తూ జారీ చేసిన జీవో 46 పై భగ్గుమన్న బిజె పి శ్రేణులు

- రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బిజెపి ఆందోళన....జీవో ప్రతుల దహనం... ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు




చర్చ :- కరీంనగర్ :బీసీ రిజర్వేషన్లు తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 46 పై కరీంనగర్ బిజెపి శ్రేణులు భగ్గుమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు అడిచర్ల రాజు ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి , జీవో 46 ప్రతులను దహనం చేశారు. ఈ ప్రోగ్రాం లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్ , ఓబీసీ రాష్ట్ర నాయకులు అడిచర్ల రాజు లు మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ చేసిన వాగ్దానాలన్నీ నీటి మూటలేనని స్పష్టంగా బీసీ సమాజానికి అర్థమైందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పేరిట కాంగ్రెస్ ఇన్నాళ్లు రాజకీయ డ్రామాలు చేసిందని , నేడు జీవో 46 జారీ చేసి బీసీలకు రిజర్వేషన్లను తగ్గించి కాంగ్రెస్ సర్కార్ బీసీ ప్రజానీకాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు . 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రస్తుతం స్థానిక సంస్థల్లో బీసీలకు కేవలం 22 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం దారుణం అన్నారు. దీంతో ప్రస్తుత గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిపారు. జీవో 46 ను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, లేకపోతే జరగబోయే ఎన్నికల్లో బీసీలు రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుజ్జ శ్రీనివాస్, బండ రమణారెడ్డి ,ఏన్నం ప్రకాష్ , నరహరి లక్ష్మారెడ్డి ,గుంజేటి శివకుమార్, శానగొండ వాసు, నాంపల్లి శ్రీనివాస్, మాసం గణేష్, అవదుర్తి శ్రీనివాస్ ,తిరుపతి సుధాకర్ పటేల్ ,హరి ప్రసాద్ పటేల్ ,ఎడ్ల ప్రసన్న , రంగు సంపత్ గౌడ్, కట్ట రాజు , వొద్నలా కోటేశ్వర్ బోయిని శ్రీనివాస్, పైడి ప్రసాద్ పర్వతం మల్లేశం, బత్తిని మహేష్, అజయ్ ,నారాయణ, తిరుమల్ రెడ్డి, కచ్చకాయల, రాజేంద్రప్రసాద్, గుంటుక శంకర్ లతోపాటు వివిధ మోర్చా బాధ్యులు, కరీంనగర్ జోన్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ ఫెయిర్‌లో సెయింట్ మేరీస్ విద్యార్థుల ప్రతిభ










చర్చ, కొత్తగూడెం:జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా కొత్తగూడెం పట్టణం పోస్టాఫీస్ సెంటర్‌లోని సెయింట్ మేరీస్ హైస్కూల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ 2025 26లో ఆ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఆరోగ్యం పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణ, వ్యర్థ నిర్వహణ అంశాలపై విద్యార్థులు ప్రదర్శించిన వినూత్న నమూనాలు సందర్శకుల్ని ఆకట్టుకున్నాయి. జూని యర్స్ విభాగంలో 'కార్బన్ ప్యూరిఫికేషన్' మోడల్‌తో పాల్గొన్న 7వ తరగతి ఎం.డి.అమతుల్లా సారా ద్వితీయ బహుమతి సాధించింది. ఈ ప్రాజెక్ట్‌కు సి హెచ్.సవిత గైడ్ టీచర్‌గా మార్గనిర్దేశం చేశారు. 8వ తరగతి విద్యార్థి ఎస్. శారూన్ వాటర్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్ట్‌తో ప్రశంసలు అందుకోగా గైడ్ టీచర్‌గా కె. స్రవంతి వ్యవహరించారు. సీనియర్ విభాగంలో 'స్మార్ట్ సిటీ వ్యర్థ నిర్వహణ' శీర్షికతో 9వ తరగతి విద్యార్థిని భూమిక మూడో బహుమతి దక్కించుకుంది. ఈ ప్రాజెక్ట్‌కు సంధ్య గైడ్ టీచర్‌గా వ్యవహరించారు. పర్యావరణ పరిరక్షణపై 'లెట్స్ గ్రీన్ అవర్ ఎన్విరాన్మెంట్' మోడల్‌ను రూపొందించిన 6వ తరగతి విద్యార్థిని నైనిక రజువా ప్రదర్శన అందరి దృష్టిని ఆకర్షించింది. నైనికను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రత్యేకంగా అభినందించారు. గైడ్ టీచర్‌గా సిహెచ్. సవిత ఉన్నారు. విద్యా ర్థులు చూపిన సృజనాత్మకత, శ్రద్ధ ప్రశంసనీయమని పాఠశాల హెచ్‌ఎం సిస్టర్ రూబి, సిస్టర్ నిర్మల అభినందించారు.

# మీ మెదడు ఎల్లప్పుడూ యాక్టివ్‌గా ఉండాలన్నా.. చురుగ్గా పనిచేయాలన్నా..



కంప్యూటర్‌కు హార్డ్ డిస్క్ ఎలాగో మన శరీరానికి మెదడు అలాగ పనిచేస్తుందని వైద్య నిపుణులు చెబుతుంటారు. అయితే వాస్తవానికి కంప్యూటర్ హార్డ్ డిస్క్ కన్నా మెదడు ఇంకా ఎక్కువ పనులనే నిర్వహిస్తుంది. కేవలం మెమొరీ స్టోరేజ్ కోసం మాత్రమే కాదు, భావోద్వేగాలను నియంత్రించడానికి, ఆలోచనా శక్తికి, చర్యలు, ప్రతిచర్యలకు ఇలా అనేక రకాల క్రియలను నిర్వహించేందుకు మెదడు నిరంతరం పని చేస్తూనే ఉంటుంది. అయితే మెదడు యాక్టివ్‌గా ఉండే విధానాన్ని బట్టి వ్యక్తి తెలివితేటలు, ప్రతిభాపాటవాలు మారుతాయి. కొందరి మెదడు మరీ అతి యాక్టివ్ గా పనిచేస్తుంది. అలాంటి వారి మేధస్సు అధికంగా ఉంటుంది. వారు అన్నింట్లోనూ రాణిస్తారు. ఇక మెదడు యాక్టివ్‌గా ఉండాలన్నా, తెలివితేటలు పెరగాలన్నా మనం రోజూ కొన్ని రకాల పనులను చేయాల్సి ఉంటుంది. అలాగే పలు ఆహారాలను కూడా తీసుకోవాలి. దీని వల్ల మెదడును చురుగ్గా పనిచేసేలా చేయవచ్చు.మెదడు చురుగ్గా పనిచేయాలంటే రోజూ గణిత సంబంధ సమ స్యలను పరిష్కరిస్తుండాలి. అలాగే పజిల్స్ పూర్తి చేయాలి. మెదడుకు మేత పెట్టే ప్రశ్నలకు సమా ధానాలను రాబట్టాలి. ఈ విధంగా చేయడం వల్ల మెదడు పనితీరు మెరుగు పడి యాక్టివ్ గా మారుతుంది. ఉత్తేజంగా పనిచేస్తారు. అలాగే ఎవరికి ఉన్న హాబీలను రోజూ వారు పూర్తి చేయాలి. అంటే ఉదాహరణకు పెయింటింగ్, సంగీతం వినడం, పుస్తకాలను చదవడం, ప్రకృతిలో గడపడం వంటివన్నమాట. ఈ హాబీలను రోజూ పాటిస్తుంటే మెదడుకు ప్రశాంతత లభిస్తుంది. దీంతో మెదడు చురుగ్గా పనిచేస్తుంది. ఇక మెదడు ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ వీలైనంత సేపు వ్యాయా మం చేయాల్సి ఉంటుంది. వ్యాయామం వల్ల శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. మెదడుకు రక్తం సరిగ్గా సరఫరా అవుతుంది. దీంతో మెదడు యాక్టివ్‌గా మారుతుంది. చురుగ్గా పనిచేస్తారు.

క్యాలరీలు, వ్యాధులు..ఇక నిత్యం మన శరీరానికి కావల్సిన ఆహారం మోతాదు కన్నా కాస్త తక్కువ మోతాదులో ఆహారాన్ని తినాలి. అంటే రోజూ ఒక వ్యక్తి సుమారుగా 2వేల క్యాలరీల శక్తినిచ్చే ఆహారాన్ని తింటుంటే కాస్త తక్కువగా.. అంటే.. సుమారుగా 1800 లేదా 1900 క్యాలరీల శక్తినిచ్చే ఆహారాన్ని తినాలన్నమాట. దీని వల్ల కూడా మెదడు యాక్టివ్‌గా ఉంటుందని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. దీని వల్ల మెదడు వయస్సు తగ్గుతుందట. అంటే మెదడు కూడా యవ్వనంగా ఉంటుందని చెబుతున్నారు. ఇక ప్రస్తుతం చాలా మంది హైబీపీ, డయాబెటిస్ వంటి వ్యాధులతో బాధపడుతున్నారు. కానీ ఈ వ్యాధులను నియంత్రణలో ఉంచుకుంటే లేదా రాకుండా చూసుకుంటే అలాంటి వారి మెదడు కూడా యాక్టివ్‌గా ఉంటుందని పరిశోధకులు చెబుతున్నారు.ఆహారాలు..మద్యం సేవించడం, పొగ తాగడం మానడం వల్ల కూడా మెదడు యాక్టివ్‌నెస్ పెరుగుతుంది. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. మెదడు చురుగ్గా ఉండాలంటే మనస్సును ఎల్లప్పుడూ ప్రశాంతంగా ఉండేలా చూసు కోవాలి. కోపం పనికిరాదు. దీని వల్ల మెదడు ఆరోగ్యంగా ఉండడమే కాదు, జ్ఞాపక శక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. ఇక నిత్యం తగి నన్ని గంటలపాటు నిద్రించడం, తలకు ఎలాంటి దెబ్బలు లేదా గాయాలు తగలకుండా చూస ుకోవడం వంటి పనుల వల్ల కూడా మెదడు చురుగ్గా పనిచేస్తుంది. ఇక మెదడు ఆరోగ్యానికి పలు ఆహారాలు కూడా దోహదం చేస్తాయి. ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉండే ఆహారాలను తింటున్నా కూడా మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. ముఖ్యంగా బాదం పప్పు, జీడిపప్పు, వాల్ నట్స్, పిస్తా, అవిసె గింజలు, చియా విత్తనాలు, గుమ్మడి విత్తనాలు, పొద్దు తిరుగుడు మారుతుంది.

# బాల్య దశ బహుమూల్యమైనది





జీవిత అంటే వలయం. రకరకాల అనుభవాల బొంత. అనేకమైన అనుభవాల సమాహారం. ఒక్క మాటలో చెప్పాలంటే, సర్కిల్. ఉదాహరణకు ప్రతిరోజు ఉదయం ఉల్లాసంగా, మధ్యా హ్నం మందంగా సాయంత్రం మరలా చక్కగా, రాత్రిళ్ళు మాత్రం కాస్తంత ఆందోళనతో ఉంటాయి. ఇదే దాదాపు రోజు రొటీన్ (సర్కిల్). తెలివిగలవారు ముందు చూపుతో వ్యవహరిస్తూ అన్నింటినీ సర్దుకుంటూ సద్వినియోగపరచుకుంటారు. వారు రేపటి పనిని నేడే చేస్తారు. ఈరోజు పనిని ఇప్పుడే చేస్తారు. అలాగే రాత్రివేళ కలుగు ఆందోళనలను, అసౌకర్యములను ముందే పసిగట్టి వాటికి పరిష్కారములను పగటివేళ్లలోనే కనుగొంటారు. వారి వద్ద పెండింగ్ అనే ప్రశ్న ఉండదు. అందుకే వారు పనిమంతులు, విజ్ఞులు. ఇక జీవితంలో ఆయా దశలను ప్రతివారు విధిగా అనుభవిస్తూ దాటిపోవాల్సి ఉంటుంది. సాధారణంగా జీవితంలోని దశలు (5) ఐదు చెప్పవచ్చు. అవి శైషవదశ, బాల్యదశ, కౌమారదశ, వయోజనదశ, వృద్ధాప్యదశ అనునవి. ఈ దశల్లో దేని ప్రత్యేకతలు దానికుంటాయి. అయితే మరింతగా ముఖ్యమైనవిగా బాల్యదశ, కౌమారదశలుగా చెప్పవచ్చు. ఇవి జీవితానికి చక్కని టర్నింగ్ పాయింట్ వంటివి. ఈ దశలను మరింతగా విశ్లేషిస్తే మరిన్ని ఉపదశలను గమనించగలము. ఏ దశకు ఉండాల్సిన కర్మలు ఆ దశకు టాయి. అయితే అన్ని దశలు సవ్యంగా దాటబడుతూ పెరుగుదల- వికాస లు కరెక్ట్ గా సహ సంబంధంలో గమనించబడినప్పుడే ఆ దశకు ఆపై జీవితానికి సార్థకత చేకూరుతుంది.మొదటి దశ అయిన శైశవంలో గృహవాతావరణం- తల్లిదండ్రుల తోడ్పడులనేవి ముఖ్యం. ఈ దశలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్దాసక్తులను తమ చిన్నారుల పట్ల ప్రదర్శించాలి. ముఖ్యంగా తల్లి. ఎందుకనగా తల్లి ఒడి మొదటి బడి కనుక, ఈ దశలో పిల్లల పెరుగుదల- వికాసంలు గృహ వాతావరణంతో ఇమిడిపోతూ సహసంబంధాన్ని కలిగి ఉంటాయి.శైశవ దశ (0 నుండి 2) పెరుగుదలలో క్లిష్టమైన దశ. పెరుగుదల త్వరితగిన జరుగుతుంది. పెరుగుదలలో అనుపాత మార్పులు గమనించబడతాయి. కళ్ళతోనే గుర్తిస్తుంటారు. చలనాత్మక కార్యక్రమాలు ప్రారంభమవుతుంటాయి. డిపెండెంట్ గ ఉంటారు. తదుపరి బాల్య దశ (3 నుండి 11) ఇది విద్యార్థిగా పాఠశాలకు పోకముందు మరియు విద్యా ప్రారంభమునకు ఉండే దశ. భౌతికంగా పెరుగుదల కనిపిస్తుంది. తమ పనులు తాము చేసుకుంటూ ఆటపాటలకు ప్రాధాన్యత ఇస్తుంటారు. శరీరం బలిష్టంగా తయారవుతూ పెరుగుదల అనుపాతంలో గమనించబడుతుంది. శాశ్వత దంతాలు వస్తాయి. ఈ బాల్యదశలోని ప్రాథమిక చదువు ప్రారంభమవుతుంది. చదువుతోపాటు విధిగా సంస్కారం, మంచి అలవాట్లు, చేయదగిన పనులు, చేయకూడని పనులు, నీతి కథలు ద్వారా నీతులు, నిజాయితీ విలువలను వివరిస్తూ నేర్పించాలి. ఎందుకంటే ఈ బాల్య దశలో వేయబడే పునాదులే పటిష్టతను చూపుతూ ఆ తదుపరి దశలకు తగు మార్గనిర్దేశకం చేస్తాయి. చిన్ననాట వేసిన బీజాలే పెద్దయినాక ఫలిస్తాయి. మంచివైతే ఉపయోగపడతాయి. చెడువైతే నాశనం చేస్తాయి. కావున తల్లిదండ్రులు, గురువులు, సిబ్లింగ్స్, పీర్స్, పిల్లల మనస్సులో /మెదడుల్లో చక్కని బీజాలు నాటబడేలా ప్రత్యేక శ్రద్దాసక్తులను విధిగా ప్రదర్శించాలి. ఈ దశలో గమనించబడే లోపాలే తదుపరి భవిష్యత్తులో తమ తమ ప్రభావాల్ని చూపిస్తుంటాయి. ఉదాహరణకు ఒక చిన్న కథ (సంఘటన). ఇది కథ కాదు యదార్థ గాథ. ఒక గజదొంగకు ఉరిశిక్ష వేయబడిన క్రమంలో ఆ శిక్షను అమలుపరిచే ముందు మీ చివరి కోరిక ఏంటి? అని అడుగుతారు. దానికి అతడు మా తల్లిని చూడాలని ఉంది అంటాడు. ఆయన చివరి కోరిక మేరకు అతని తల్లిని పిలిపిస్తారు. తల్లిని చూసిన వెంటనే సదరు దొంగ వీరంగం వేస్తూ రక్కుతాడు. దీంతో ఖంగుతిన్న అధికారులు వాడి నుంచి తల్లిని విడిపిస్తారు. ఒక ఉన్నతాధికారి వాడిని గద్దిస్తూ, ఏరా! తల్లిని చూడాలని ఉందంటే పిలిపించాం. ఇలాగేనా నీవు ప్రవర్తించేది అంటూ గదమాయిస్తాడు. దీంతో సదరు వ్యక్తి వెక్కి వెక్కి ఏడుస్తూ... సార్, నా బాల్య దశలో పక్కింటి వాళ్ల నుండి చిన్నచిన్న వస్తువులు దొంగలించి తెచ్చేవాడిని, ఆనాడు మా అమ్మ ఏమీ అనేది కాదు. అదే అలవాటుగ మారి, ఇప్పుడు ఈ ఘోరమైన స్థితిలో ఉన్నాను. ఆనాడే, మా అమ్మ, దొంగతనం తప్పు, పాపం, నేరం, ఇతరులవి ఏవీ ఆశించవద్దు అని బోధిస్తే ఈరోజు నాకీ దుర్గతి పట్టేది కాదు కదా అంటాడు. ఏడుస్తాడు. ఇది వాస్తవ సంఘటన, అందుకే చిన్ననాటి బాల్య దశలోనే మంచి నైతిక విలువలను, అలవాట్లను నేర్పించాలి. చక్కని సంప్రదాయాలు, సంస్కృతి పట్ల అవగాహన కలిగించాలి. చిన్నప్రాయంలోనే మంచి బీజాలు నాటాలి. ఇంకో ఉదాహరణ, గతంలో ప్రభుత్వం సర్వేల్లో భాగంగా అనేక ఇండ్లను సందర్శించిన వేళ... ఒక ఇంటికి వెళ్లి అక్కడ కనిపించిన బాలుని, బాబు ఈ ఇల్లు మీదేనా? ఇంట్లో ఎవరైనా పెద్దోళ్ళు ఉన్నారా? అని ప్రశ్నిస్తే, ఆ బాలుని జవాబు, అవును ఈ ఇల్లు మాదే మా పెద్దోళ్ళతో నీకేం పని అంటూ చాలా దురుసుగా జవాబిచ్చాడు. ఆ క్రమంలోనే మరో ఇంటికి వెళ్లి ఇవే ప్రశ్నలను అడిగినప్పుడు అక్కడి అబ్బాయి- సార్ ఈ ఇల్లు మాదే, అమ్మనాన్న ఇద్దరు ఉన్నారు. రండి కూర్చోండి అంటూ మర్యాదగ ప్రవర్తించాడు. ఇదీ వ్యత్యాసం. ఈలాంటి వన్నీ పిల్లల పెంపకంతోనే ఇవన్నీ ముడిపడి ఉంటాయి. అందుచే, బాల్యదశలోనే విధిగా అన్ని ప్రాథమిక విషయాలను వివరంగా నేర్పించాలి. అయితే అన్ని దశల్లోనూ వ్యక్తి పెరుగుదల - వికాసం పరిణితి ఈ మూడు అంశాలు విద్యతోనే ముడిపడి ఉంటాయి. క్లుప్తంగా చెప్పాలంటే- పుట్టుక నుండి చావు వరకు మార్పులు వాటంతట అవే జరుగుతుంటాయి. ఈ మార్పులపైనే విద్య తన ప్రభావాన్ని చూపిస్తూనే ఉంటుంది. సరైన విద్యా విలువలు చోటు చేసుకుంటే మార్పులు గుణాత్మకంగా గమనించబడుతుంటాయి. పెరుగుదల పరిమాణాత్మక రూపంలో... వికాసం గుణాత్మక రూపంలో గమనించబడాలి. రెండింటికి సహసంబందం ఉండి తీరాలి. బాల్యదశలో శారీరక పెరుగుదలతో పాటు- పరిపక్వత - ఆరోగ్యంలలో పురోభివృద్ధి గమనించబడుతుంది. బాల్యంలో బలంగా చురుకుగా ఉంటూ తమ తమ సామర్థ్యాలను, నైపుణ్యాలను ప్రదర్శిస్తుంటారు. అందుచే, బాల్యదశలోనే సరైన రీతుల్లో వారి పెంపకం జరగాలి. వారు భవిష్యత్తులో నడువవలసిన మార్గాన్ని, అనుసరించాల్సిన విధానాల గూర్చి సరైన మార్గదర్శకం చేయాలి. చిన్ననాట వేసిన బీజాలు పెద్దయ్యాక ఫలిస్తాయి. కనుక బాల్యదశతో లింకప్ తో ఉన్నవారంతా ప్రత్యేక



శ్రద్ధాసక్తులను ప్రదర్శించాలి. మొక్కగా ఉన్నప్పుడే సరిచేస్తూ సవ్యంగా పెంచాలి. అప్పుడే ఉత్తమ పౌరులు సమాజానికి అందించబడుతుంటారు.

డాక్టర్ ఎం. ప్రభు దయాల్ కొత్తగూడెం
పూర్వ ప్రిన్సిపాల్ గిరిజన విద్యా కళాశాల - భద్రాచలం
మాజీ సెనేట్ మెంబర్, కాకతీయ విశ్వవిద్యాలయం- వరంగల్
జీవిత సభ్యుడు - ఐపటిఈ

# పది పై పరేషాన్ ఆ టీచర్లకు పరీక్షే



**హైదరాబాద్ :** పదో తరగతి పరీక్షలు జిల్లాలోని ప్రైవేట్ ఉపాధ్యాయులకు సవాల్‌గా మారాయి. ప్రతి సబ్జెక్టులో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని పలు విద్యాసంస్థల యాజమాన్యాలు ఆదేశాలు జారీచే స్తున్న తరుణంలో టీచర్లు సతమతమవుతున్నారు. తరగతి గదిలో పాఠాలు బోధిస్తుండడంతోపాటు విద్యార్థులు ఇంటికి వెళ్లిన తర్వాత వారితో ఫోన్‌లో మాట్లాడడం, సందేహాలను నివృత్తి చేయడం లాంటివి చేస్తుండడం ఆసక్తికరంగా మారింది. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి వార్షిక పరీక్షల షెడ్యూల్‌ను ఎస్ఎస్‌సీ బోర్డు కొన్ని రోజుల క్రితం విడుదల చేసింది. వచ్చే ఏడాది మార్చి 27 నుంచి ఏప్రిల్ 2 వరకు నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. దీంతో అటు పాఠశాలలో, ఇటు ఇంటిలో విద్యార్థులపై టీచర్లు, తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించారు.సబ్జెక్టుల్లో ఫెయిలైతే చర్యలు పదో తరగతి పరీక్షలు విద్యార్థుల కంటే వారికి పాఠాలు బోధించే టీచర్లకే సవాల్‌గా మారినట్లు కనిపిస్తోంది. ఇందుకు పలు పాఠశాలల్లో యాజమాన్యాలు పెడుతున్న కండీషన్లే ఉదాహరణగా నిలుస్తున్నాయి. సబ్జెక్టుల్లో వందశాతం పాస్‌కావడంతో పాటు విద్యార్థులు బైకి బై మార్కులు సాధించేందుకు కృషి చేసిన టీచర్లకు ప్రత్యేక బహుమతులు ఇస్తామని, వేతనాల పెంపు కచ్చితంగా చేస్తామని హామీ ఇస్తున్నారు.విద్యార్థులు ఫెయిలైతే అందుకు బాధ్యులను చేస్తూ చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నట్లు తెలిసింది. ప్రైవేట్ టీచర్లకు ఆయా యాజమాన్యాలు జారీ చేసిన హెచ్చరికల మాదిరిగానే విద్యాశాఖాధికారులూ సర్కారు ఉపాధ్యాయులకు సూచిస్తున్నారు. పదో తరగతిలో వందశాతం ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలన్నారు.

# కేసీఆర్ అన్ని పార్టీలతో జై తెలంగాణ అనిపించారు




**హైదరాబాద్ :** తెలంగాణ భవన్‌లో జరిగిన దీక్షా దివస్ వేడుకల్లో మాజీ మంత్రి , ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ నేతలు, శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి, జయశంకర్ సార్‌కు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుదూ. .అహిం సా మార్గంలో గాంధీ దేశానికి స్వాతం త్ర్యం తీసుకొచ్చారు.ప్రత్యేక రాష్ట్రం తీసుకు రావడం ఒక చరిత్ర. 1969 లోనే తెలం గాణ ఉద్యమం పురుడుపోసుకుంది . 2001లో కేసీఆర్ నాయకత్వంలో ఏర్పాటై న బీఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణ ఏర్పడిం దన్నారు. తెలంగాణ సాధించాలనే సంకల్పం, చిత్తశుద్ధితో కేసీఆర్ పోరాడా రు. కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి మన రాష్ట్రం తెలంగాణ సాధించుకోవాలనే తపనతో కేసీఆర్ పోరాడారు. కేసీఆర్ అన్ని పార్టీలతో జై తెలంగాణ అనిపించారు. కేసీఆర్ పుణ్యంతోనే అనేకమందికి పదవులు వరించాయని%ూ% అవి కేసీఆర్ భిక్ష అని అన్నారు.కేసీఆర్ భిక్ష అని మర్చిపోకండి.కేసీఆర్ నిర్మించిన సెక్రటేరియట్, కమాండ్ కంట్రోల్ సెంటల్, ప్రగతి భవన్‌లో ఎలా ఉంటున్నారని ప్రశ్నించారు. భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌ది. పేదల ఆకలి తీర్చాలని అన్నపూర్ణ కేంద్రాలను ప్రారంభిస్తే.. ఇందిరా క్యాంటీన్లుగా మార్చారు. కేసీఆర్ ప్రభుత్వం బతుకమ్మ చీరలు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ చీరలు పేరుతో పంచుతుంది. మీరు ఇప్పుడు ఎక్కిన గద్దెలు, పదవులు కేసీఆర్ భిక్ష అని మర్చిపోకండని హితవు పలికారు.కేసీఆర్ ప్రాణత్యాగానికి పాల్పడితే తెలంగాణ వచ్చింది.మా నీళ్లు, నిధులు, నియామకాలు మాకే కావాలి అంటూ పోరాడి సాధించుకున్న తెలంగాణలో అనేక అభివ ృద్ధి పనులు చేసుకున్నాం. కేసీఆర్ మళ్లీ రావాలి.. అని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు కేసీఆర్ ఒక చరిత్ర . మాయ మాటలు, మోసం హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, కాంగ్రెస్ అన్నింటా విఫలమైందని మండిపడ్డారు.

# తెలంగాణకు చరిత్ర కేసీఆర్



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 29 :** తెలంగాణ చరిత్ర కేసీఆర్ అని, దానిని ఎవరు చెరపలేరని బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌లో శనివారం నిర్వహించిన దీక్ష దివస్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా ప్రగతి మైదానంలో అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాధనలో సింగరేణి కార్మికులు కూడా కీలక పాత్ర పోషించారన్నారు. నాడు కేసార్ తెచ్చిన తెలంగాణ వల్లే నేడు ఎంతో మంది నాయకులు ప్రజా ప్రతినిధులుగా పదవులు అనుభవిస్తున్నారని అది కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాలన్నారు. కేసీఆర్ లేని తెలంగాణ ఎవరూ చూడలేరన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. బీసీలను మోసం చేసి రిజర్వేషన్లకి అడ్డుపడ్డారని దమ్ముంటే ఎంపీటీసీ ఎన్నికలకైనా బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని, పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టాలన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చూపెడతామని, అందుకు కార్యకర్తలంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు మాట్లాడుతూ.. కేసీఆర్ చేసిన అంకుటిత దీక్ష వల్లే మనకు తెలంగాణ వచ్చిందన్నారు. ఎంతోమంది నాయకులు తెలంగాణ కోసం కష్టపడినా చివరికి సాధించలేకపోయారని, కానీ అది కేసీఆర్ వల్లే సాధ్యమైందన్నారు. కేసీఆర్ తెలంగాణ తీసుకురావడం వల్లే ఈరోజు ముఖ్యమంత్రి స్థానంలో రేవంత్ రెడ్డి ఉన్నారని, లేకుంటే ఇలాంటి పదవులు వచ్చేవా అని ఆయన ప్రశ్నించారు.మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చ నాగేశ్వర్‌రావు, హరిప్రియ, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షుడు దిండిగల రాజేందర్ మాట్లాడుతూ.. కేసీఆర్ ఉద్యమం, తెలంగాణ సాధన గురించి ప్రస్తావించారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చూపెడతామని హామీ ఇచ్చారు. అనంతరం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్ర మంలో భద్రాచలం ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్, పాల్వంచ నాయకులు మంతపురి రాజు గౌడ్, కొట్టి వెంకటేశ్వర్లు, కాంపెల్లి కనకేశ్, సింధు, తపస్వి, సంకుబాపన అనుదీప్, బత్తుల వీరయ్య, పొగరు రాజశేఖర్, నవతన్, మాజీ ఎంపీపీలు సోనా, బాధావత్ శాంతి, అరుణ పాల్గొన్నారు.

# డాక్టర్‌ను ట్రాప్ చేసిన సైబర్ కేటుగాళ్లు రూ.14 కోట్లు స్వాహా



**హైదరాబాద్, నవంబర్ 29:**

సైబర్ నేరగాళ్ల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. సైబర్ మోసాలను అడ్డుకునేందుకు పోలీసులు ఎన్నో రకాలు చర్యలు తీసుకున్నప్పటికీ సైబర్ నేరగాళ్లు తమ పని తాము చేసుకుపో తూనే ఉన్నారు. ప్రజలను మోసం చేస్తూ భారీగా డబ్బులను కొట్టేస్తున్నారు. తమ మాయ మాటలతో ప్రజల బ్యాంకు ఖాతాల్లోని డబ్బులను ఈజీగా సొంతం చేసుకుంటున్నారు. యాప్‌లను, కొత్త లింక్‌లను ఓపెన్ చేయొద్దని, ఓటీపీలు చెప్పవద్దని పోలీసులు పదే పదే చెబుతున్నారు. అయినా కూడా సైబర్ నేరగాళ్లు రోజుకో రకం మోసాలకు తెరతీస్తున్నారు. తాజాగా తెలంగాణలో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. ఓ డాక్టర్.. సైబర్ నేరగాళ్ల వలలో పడి పెద్ద మొత్తంలో నగదును పోగుట్టుకున్నాడు. వివరాల్లోకి వెళ్లితే.మొదట డాక్టర్ దానిని పట్టించుకోకపోవడంతో ట్యాక్స్ పే చేయాల్సిందే అంటూ అతడిపై సైబర్ నేరగాళ్లు తీవ్ర ఒత్తడి తీసుకొచ్చారు. ఇక డబ్బులు భారీగా వస్తాయంటే ఎవరు ఊరుకుంటారు చెప్పండి.అలాగే డాక్టర్ కూడా వచ్చే డబ్బు కోసం ఉన్న డబ్బును సైబర్ నేరగాళ్లకు దారాదత్తం చేశాడు. తాను ట్యాక్స్ పే చేసినప్పటికీ అవతలి నుంచి ఎలాంటి నగదు రాకపోవడంతో మోసపోయినట్లు గుర్తించాడు. వెంటనే సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు బాధితుడు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన సైబర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. డాక్టర్‌కు వచ్చిన మెసేజ్ ఎక్కడి నుంచి వచ్చింది?... ఎవరు పంపారు? అనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఏది ఏమైనా సైబర్ నేరగాళ్ల వలలో పడి భారీ మొత్తంలో నగదును పోగుట్టుకోవద్దని ప్రజలకు సైబర్ పోలీసులు మరోసారి హెచ్చరించారు.

# దుష్ట చతుష్టయానికి లై డిటెక్టర్ పరీక్షలు చేస్తే నిజాలన్నీ బయటకు వస్తయ్




**హైదరాబాద్, నవంబర్ 29:** దుష్ట చతుష్టయానికి లై డిటెక్టర్ టెస్ట్ చేస్తే హిల్ట్ పాలసీలో నిజాలన్నీ బయటకు వస్తయ్ బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. హిల్ట్ పాలసీపై చర్చకు రావాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సవాల్ విసిరిన బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పూర్తి ఆధారాలతో శనివారం పలు ఫైల్స్‌తో మీడియా పాయింట్‌కు వచ్చారు. ఈ సందర్భంగా చర్చల కోసం ఏర్పాట్లు చేసి మంత్రి కోసం నిరీక్షించారు. ఈ సందర్భంగా కొంత సేపు హైడ్రామా చోటు చేసుకుంది. రూ.6.30లక్షల కోట్లు కొల్లగొట్టేందుకు రాత్రికి రాత్రే ప్రభుత్వం జీవోను తీసుకువచ్చిందని.. చెప్పినట్లుగానే రుజువు చేసేందుకు అసెంబ్లీలో ఫైల్స్‌కు తీసుకువచ్చానన్నారు. అయితే, చైర్లకు వేసిన మంత్రుల ఫ్లేర్లను అసెంబ్లీ సిబ్బంది తొలగించారు.దాంతో ఉత్తమ్, భట్టి ఎప్పుడు వస్తారో కనుక్కొని చెప్పాలని సిబ్బందికి చెప్పగా. తమకు సంబంధం లేదని చెప్పి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ నాయకులకు అవగాహన లేదని చెప్పిన ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఛాలెంజ్ చేస్తే చర్చకు రాలేదని విమర్శించారు. భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు కూడా ఎవరూ రాలేదన్నారు. సబ్ కమిటీ వేస్తే మినిట్స్, దాని విషయాలు బయటప ఎట్టరా? అంటూ ప్రశ్నించారు. దుష్ట చతుష్టయం (భట్టి, శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, జూపల్లి) లై డిటెక్టర్ టెస్టులు చేస్తే అవే నిజాలు బయటకు వస్తాయన్నారు. దీనిపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేస్తే ఎవరూ రాలేదన్నారు. గతంలో ఇండస్ట్రియల్ కోసం కేటాయించిన భూములను మాయం చేస్తున్నారని.. గతంలో ఎవరికి అలకేట్ చేశారో వాళ్లకే దారాదత్తం చెయ్యడం వెనక ఉద్దేశం ఏంటో ప్రభుత్వం చెప్పాలన్నారు.స్వార్థం కోసం లక్షల కోట్ల ప్రభుత్వ ధనం కొల్లగొడుతున్నారని.. కేంద్ర అధిష్టానానికి కమిషన్ ఇవ్వడం కోసమే ఈ స్కామ్‌కు తెరలేపారని.. దీనిపై బీజేపీ పోరాడుతుందన్నారు. నిజంగా ప్రభుత్వం ప్రజల మేలు కోరేదైతే రూ.6,30,000 కోట్ల ఆస్తిని కేవలం రూ.5వేల కోట్లకు ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు. రాత్రికి రాత్రే దొంగలా ఎందుకు జీవోను తీసుకువచ్చారని నిలదీశారు. సబ్ కమిటీ నిర్ణయం తీసుకుంటే సిఫారసు ప్రకారం ఎందుకు ముందుకు వెళ్లలేదని ప్రశ్నించారు. ఇండస్ట్రియల్ ఏరియాలో ప్రజలు ఆవాసాలు ఏర్పరచుకుంటే.. అక్కడ ఉన్న కెమికల్ వ్యర్థాల కారణంగా ప్రజలకు నష్టం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి ఒక రియల్టర్‌గా, మంత్రులు మోసగాళ్లలా వ్యవహరిస్తున్నారని.. ప్రజాస్వామ్యంలో చర్చకు తావివ్వకుండా ప్రజల ఆస్తి కొల్లగొట్టడం అప్రజాస్వామికమన్నారు. హిల్ట్‌పై ఛాలెంజ్ చేస్తే ఎందుకు చర్చకు ఒక్క వ్యక్తి రాలేదని.. అంటే తప్పు ఒప్పుకున ట్లేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుంభకోణాలపై ప్రశ్నించాలని రాష్ట్రంలోని ఎమ్మెల్యేలను కోరారు.

# ఐబొమ్మలన్నీ అక్కడి నుంచి తీసుకున్నవే గుట్టు విప్పేసిన రవి



**హైదరాబాద్:** ఐబొమ్మ రవి రెండో విడత కస్టడీ ముగిసింది. ఈ క్రమంలో అతను పోలీసుల ముందు సంచలన విషయాలు వెల్లడించాడు. రవి మెయిల్ అకౌంట్స్ రిట్రైవ్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు.. ఐబొమ్మ, బప్పం వెబ్‌సైట్స్‌లో 21వేలకు పైగా సినిమాలను గుర్తించారు. పైరసీ వెబ్‌సైట్స్ నుంచి సినిమాలు రికార్డింగ్ చేసినట్టు గుర్తించారు. ఓటీటీలో వచ్చే సినిమాలను కూడా రికార్డింగ్ చేసినట్టు రవి అంగీకరించినట్లు తెలిసింది. రికార్డింగ్ చేసిన ఆడియోలు, వీడియోల క్వాలిటీ పెంచేందుకు.. కరేబియన్ దీవుల్లో ఔట్‌సోర్సింగ్ వారితో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది.పైరసీ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ గురించి రవి పోలీసులకు వివరించాడు. తాను నిర్వహించిన వెబ్‌సైట్లపై కూడా క్లారిటీ ఇచ్చాడు. ఐబొమ్మ పూర్తిపేరు ఇంటర్నెట్ బొమ్మగా వెల్లడించాడు. విశాఖలో సినిమాను బొమ్మగా పిలిచేవాళ్లమని.. బొమ్మను ఇంటర్నెట్‌లో చూపిస్తున్నందుకే ఐబొమ్మ అని పేరు పెట్టినట్లు చెప్పాడు. మరో వెబ్‌సైట్‌కు బలపం పేరు పెట్టాలని భావించినట్లు తెలిపాడు. అయితే డొమైన్‌లో సాంకేతిక సమస్యతో %ూ% అక్షరం తీసి బప్పంగా మార్చినట్లు వివరించాడు. తాను అప్‌లోడ్ చేసిన సినిమాలన్నీ టెలిగ్రామ్ నుంచి తీసుకున్నవే అని రవి అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.

## ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ పదవీకాలం పొడిగింపు



**అమరావతి, నవంబర్ 29:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ పదవి కాలం మరో మూడు నెలలు పొడిగిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. వాస్తవానికి ఈ నెలాఖరుతో విజయానంద్ పదవీకాలం ముగియనుంది. అయితే, అతని పదవీకాలం మరో మూడు నెలలు పొడిగించాలని కోరుతూ కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసిందిఏపీ ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవి కాలాన్ని కేంద్రం మరో మూడు నెలలు పొడిగించింది. కొద్దిసేపటి క్రితం దీనికి సంబంధించిన ఉత్తర్వులను కేంద్రం జారీ చేసిందిఆంధ్రప్రదేశ్ ఎనర్జీ రంగంలో 14 సంవత్సరాల అనుభవం కలిగిన అధికారి విజయానంద్. 2024 డిసెంబర్‌లో ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన ఆయన, 'ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ-2024' రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ పాలసీ రాష్ట్రాన్ని 160 రెన్యూవబుల్ ఎనర్జీ హబ్‌గా మార్చే లక్ష్యాన్ని పెట్టుకుంది. అలాగే, తుఫానుల సమయంలో ఎనర్జీ సరఫరాను నిర్వహించడంలో ఆయన తీరుకు ప్రశంసలు అందుకున్నారు.

## విశాఖకు గూగుల్ పెద్ద గేమ్ ఛేంజర్



**తిరుమల:** విశాఖపట్నంకు గూగుల్ సంస్థ రావడంతో పెద్ద గేమ్ ఛేంజర్‌గా మారబోతోందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుఅన్నారు. సినీనటులు శ్రీకాంత్, అశోక్‌తో కలిసి శుక్రవారం ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ... గతంలో మైక్రోసాఫ్ట్ సంస్థ హైదరాబాద్‌కు వచ్చినప్పుడు అద్భుతమైన మార్పులు జరిగాయని గుర్తు చేశారు. సైబరాబాద్ వంటి నగరం ఏర్పాటు కావడంలో మైక్రోసాఫ్ట్ కీలకంగా వ్యవహరించిందన్నారు.ఇదే తరహాలో గూగుల్ రాకతో విశాఖపట్నం కూడా ప్రపంచగుర్తింపు నగరంగా అభివృద్ధి చెందబోతోందన్నారు. రిలయన్స్, టీసీఎస్ వంటి అనేక సంస్థలు విశాఖవైపు చూస్తున్నాయన్నారు. కాగా, ఏపీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఏవీ శేషసాయి కూడా శ్రీవారిని దర్శించుకున్నారు.

## తిరుమల శ్రీవారి ఆదాయం ఎంతంటే



**తిరుమల :** కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామి కొలువుదీరిన తిరుమల ( ) లో భక్తుల రద్దీ కొనసాగుతుంది. నిన్న వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామిదర్శనానికి 18 కంపార్టుమెంట్లలో వ వేచి ఉన్నారు. టోకెన్లు లేని భక్తులకు 10 గంటల్లో సర్వదర్శనం ( అవుతుందని ఆలయ అధికారులు వివరించారు.శుక్రవారం 70,044 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా 25,559 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.47 కోట్లు ఆదాయం వచ్చిందని వెల్లడించారు.అన్నప్రసాదం ట్రస్టుకు రూ. కోటి విరాళం ..తెనాలికి చెందిన రామకృష్ణ కిలారి అనే భక్తుడు టీటీడీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకు రూ. కోటి విరాళం గా అందించారు. ఈ మేరకు దాత తిరుపతిలోని పద్మావతి అతిథి గృహంలోఅదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.

## సీపీఎం నేత పెంచలయ్య హత్య కేసు




**నెల్లూరు, నవంబరు29 :** సీపీఎం నేత పెంచలయ్య హత్య కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రజానాట్యమండలి రూరల్ డివిజన్ అధ్యక్షుడుగా పనిచేస్తున్నారు పెంచలయ్య. ఈ కేసుకు సంబంధించి నెల్లూరు రూరల్ డీఎస్పీ శ్రీనివాసరావు కీలక విషయాలు వెల్లడించారు. పెంచలయ్య తన కుమారుడితో కలిసి బైకుపై వెళ్తుండగా పది మంది అటకాయించారని.. వారందరూ మూడు బైకులతో వెంబడించారని తెలిపారు. పాతకక్షలు, గంజాయికి వ్యతిరేకంగా పెంచలయ్య పోరాటం చేశారని గుర్తుచేశారు. అలాగే ఓ ఆలయ నిర్వాహణపై గొడవలు కూడా ఆయన హత్యకు కారణమని వివరించారు. అరవ కామాక్షమ్మతో పాటు నిందితులపై రౌడీషీట్లు, పాత కేసులు ఉన్నాయని తెలిపారు. ఆ కేసుల్లో వారికి బెయిల్ రద్దు అయ్యేలా చూస్తామని చెప్పుకొచ్చారు. ఓ నిందితుడు జేమ్స్ కత్తితో పోలీసులపై దాడి చేశారని.. ఈ క్రమంలో ఆదినారాయణ అనే పోలీసు కానిస్టేబుల్‌కు తీవ్రగాయమైందని తెలిపారు. త్రుటిలో ఆయనకు ప్రాణాపాయం తప్పిందని అన్నారు. నిందితుడు నుంచి ప్రాణాలను రక్షించుకునే క్రమంలో సీఐ వేణు మొదట ఒక రౌండ్ గాల్లోకి కాల్పులు జరిపారని నెల్లూరు రూరల్ డీఎస్పీ శ్రీనివాసరావు పేర్కొన్నారు.కామాక్షమ్మపై పలు కేసులు.'పెంచలయ్య కేసులో వైసీపీ నేత అరవ కామాక్షమ్మ, ఆమె గ్యాంగు ఉన్నారు. వైసీపీలో అరవ కామాక్షమ్మ, ఆమె గ్యాంగ్ సభ్యులు కీలక భూమిక పోషించారు. కామాక్షమ్మపై గతంలో హత్యాయత్నం, గంజాయి, ఇళ్లల్లో, రైల్వేలో దొంగతనాల కేసులు, రౌడీషీట్స్ ఉన్నాయి. వైసీపీ ఎస్సీ సెల్ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు పాలకీర్తి రవి సహకారంతో కామాక్షమ్మ నేరాలకు పాల్పడుతున్నారు. కామాక్షమ్మ యాక్షన్ ప్లాన్‌ను ముఖ్య అనుచరుడు జేమ్స్ అమలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే కామాక్షమ్మ గ్యాంగ్, వైసీపీ నేత పాలకీర్తి రవి అరాచకాలను గట్టిగా పెంచలయ్య నిలదీశారు. వారి అరాచకాలను నిలదీయడంతో నెల రోజుల వ్యవధిలోనే పెంచలయ్యని దారుణంగా హత్య చేశారు. గంజాయి విక్రయాలు, వినియోగాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు పెంచలయ్య. ఆయన హత్య కేసులో నిందితులుగా వైసీపీ నేతలు కామాక్షమ్మ, రవి, జేమ్స్, మరికొందరు ఉన్నారు' అని నెల్లూరు రూరల్ డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.హత్యకు గురైన పెంచలయ్య మృతదేహాన్ని నెల్లూరు జీజీహెచ్‌లో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు కోటంరెడ్డి. సీపీఎం పార్టీతో పాటు, తాము పెంచలయ్య కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.

## వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నాం



**అమరావతి, నవంబర్ 29:** సీఎం చంద్రబాబు సూచనల మేరకు రాజధాని రైతులపై త్రిసభ్య కమిటీ సమావేశం జరిగిందని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.(శనివారం) రాయపూడి సీఆర్డీఏ కార్యాలయంలో రాజధాని రైతు కమిటీ సభ్యులు, సీఆర్డీఏ అధికారులతో త్రీ మెన్ కమిటీ సభ్యులు భేటీ అయ్యారు. రాజధాని రైతుల సమస్యలపై చర్చించారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. 1286 ప్లాట్లకు వీధి పోటు సమస్యలు ఉన్నాయని.. వాస్తు ప్రకారం కొన్ని ఇబ్బందులు వచ్చాయని తెలిపారు.156 మంది రైతులకు వాస్తు ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. ఒక వేళ వాస్తు బాలేని రైతులు తమకు వేరే చోట కావాలని చెప్తే కేటాయిస్తారని అన్నారు. రైతులకు పెన్షన్, హెల్త్ కార్డు సమస్యలు ఉన్నాయని.. ఒక నెలలోనే పరిష్కారం అవుతాయని వెల్లడించారు. లంక భూములు, అసైన్డ్ భూముల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టామన్నారు. భూ త్యాగాలు చేసిన రైతుల సమస్యలు పరిష్కరించకుండా డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. సీఆర్డీఏ అధికారులు, సిబ్బందిపై వస్తున్న ఫిర్యాదులపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. త్వరలోనే ఆ దిశగా కార్యచరణ రూపొందిస్తామని ప్రకటించారు. రైతు సమస్యల పరిష్కారంలో తొలుత కొంత గ్యాప్ వచ్చిందని.. అయితే తనతో సమావేశం తర్వాత అన్నింటిపైనా స్పష్టత వచ్చిందని వెల్లడించారు.రైతులు కూడా ఆనందంగా ఉన్నారన్నారు. రెండో దశ భూ సమీకరణ ఉపయోగాలపై రైతులకు వివరించినట్లు చెప్పారు. మునిస్పాలిటీగా అమరావతి మిగిలిపోకుండా మహానగరంగా అభివృద్ధి చెందితే ఎలాంటి ఫలితాలు ఉంటాయో రైతులు అర్థం చేసుకున్నారన్నారు.అసైన్డ్ ల్యాండ్‌ను మిగిలిన భూములతో సెపరేట్ చేసి క్యాబినెట్‌లో చర్చిస్తామని అన్నారు. ప్రతి రెండు వారాలకు అందరి రైతుల సమస్యలు వింటామని కేంద్రమంత్రి పెమ్మసాని తెలిపారు.ఆ భూముల విషయంలో ఇబ్బంది లేదు: నారాయణ అమరావతి రాజధాని రైతుల సమస్యలను త్రి సభ్య కమిటీ ఎప్పటికప్పుడు తెలుసుకుం టోందని మంత్రి నారాయణ అన్నారు. గ్రామ కంఠాల్లో ఇచ్చిన భూములు, జరీబు, నాన్ జరీబు అన్ని భూములపై దృష్టి పెడతామని చెప్పారు. వచ్చే క్యాబినెట్‌లో అసైన్డ్ భూములు, లంక భూములపై చర్చించను న్నట్లు తెలిపారు. అమరావతి రాజధాని గ్రామాల్లో హెచ్‌డీ లైన్స్, ఇతర మౌలిక వసతులపై దృష్టి పెట్టామన్నారు. గ్రామకంఠాల్లో ఎవరికైతే ప్లాట్లు ఇచ్చారో వాటిపై ఉన్న అనుమానాల నేపథ్యంలో అన్ని వెరిఫై చేయమని అధికారులకు చెప్పినట్లు తెలిపారు.లంక భూముల విషయంలో ప్రస్తుతానికి ఇబ్బంది లేదన్నారు. ఆర్ అండ్ బి రోడ్‌లకు సంబంధించి పరిహారం తక్షణం వచ్చేలా సీఆర్డీఏ చూస్తుందన్నారు. ఆర్ అండ్ బి ఇవ్వాల్సిన పరిహారాన్ని సీఆర్డీఏ ముందుగా చెల్లిస్తుందన్నారు. ఉదయం 9 గంటలకు సమావేశమంటూ సమయమిచ్చామని.. అయితే కొందరు రైతుల ఆలస్యంగా వచ్చారని తెలిపారు. వచ్చే సమావేశం నాటికి అందరినీ పిలుస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## ఆ జిల్లాలను అలర్ట్ చేయండి దిత్వా తుఫానుపై అధికారులతో హోంమంత్రి



అమరావతి, నవంబర్ 29: నైరుతి బంగాళాఖాతంలో దిత్వా తుఫాను నేపథ్యంలో విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత (శనివారం) సమీక్ష నిర్వహించారు. తుఫాను తీవ్రతను బట్టి ఎప్పటికప్పుడు అంచనా వేసి ప్రభావిత జిల్లాలను అలర్ట్ చేయాలని అధికారులను ఆదేశించారు. సహాయక చర్యలకు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపించాలన్నారు. రేపు, ఎల్లుండి ప్రకాశం, నెల్లూరు, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్ష సూచన ఉందని హోంమంత్రికి అధికారులు వివరించారు. దీంతో ఆయా జిల్లాల కలెక్టర్లతో అనిత ఫోన్లో మాట్లాడారు. ముందస్తు జాగ్రత్త చర్యలు పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాను సమాచారాన్ని ఎప్పటికప్పుడు కిందిస్థాయి అధికారులకు, ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కంట్రోల్ రూమ్‌లను 24/7 కొనసాగించాలని ఆదేశించారు. విపత్తుల సంస్థ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 సంప్రందించాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్ళల్లో ఉండే వారిని గుర్తించి ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశాలు జారీ చేశారు.అవసరమైతే ప్రజలను సహాయక శిబిరాలకు తరలించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. విరిగిన చెట్లు తొలగించడం , విద్యుత్తు అంతరాయం జరిగితే పునరుద్ధరణ పనులు వెంటనే జరిగేలా ఏర్పాటు చేయాలని తెలిపారు. భారీ వర్షాలు కురుస్తున్నపుడు వీలైనంత వరకు ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని హోంమంత్రి సూచనలు చేశారు. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బలమైన ఈదురుగాలుల వీచేప్పుడు చెట్లు, హోర్డింగ్స్ వద్ద ఉండవద్దని ప్రజలు హోంమంత్రి అనిత కీలక సూచనలు చేశారు.

## కర్నూలు రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు విచారం



**అమరావతి, నవంబర్ 29:** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కోటేకల్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మరో ముగ్గురికి అత్యవసర వైద్య సహాయం అందించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇక.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ, రేంజ్ ఐజీలు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నారు. మృతి చెందిన ఐదుగురు కర్ణాటకలోని కోలార్ జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్టు సీఎం చంద్రబాబుకు అధికారులు తెలిపారు.మంత్రి అచ్చెన్నాయుడు ఆరాకర్నూలు జిల్లా రోడ్డు ప్రమాదంపై మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆరా తీశారు. కోటేకల్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ఐదుగురు చనిపోవడం.. మృతుల్లో చిన్నారులు ఉండటంపై విచారం వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రమాదంలో మృతి చెందిన వారికి సంతాపం తెలుపుతూ.. వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. ప్రయాణికులు ప్రయాణ సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రయాణికుల భద్రతా ప్రమాణాలపై కఠిన చర్యలు తీసుకునేలా అధికారులకు మరోసారి మంత్రి ఆదేశాలు జారీ చేశారు. రోడ్లపై ప్రయాణికుల నిర్లక్ష్యానికి తావు లేకుండా పర్యవేక్షణ పెంచాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచనలు చేశారు.మంత్రుల దిగ్భ్రాంతి కర్నూలు రోడ్డు ప్రమాద ఘటనపై మంత్రులు టీజీ భరత్, నిమ్మల రామానాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంపై అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రులు ఆదేశించారు. ఈ ఘటన జరగడం ఎంతో బాధాకరమని.. మృతుల కుటుంబాలకు మంత్రులు టీజీ భరత్, నిమ్మల రామానాయుడు సంతాపం తెలిపారు.

## ఇన్ఫర్మేషన్ యాక్ట్‌తో సాధికారత కల్పన



చిత్తూరు: దేశ పౌరులకు సాధికారత కల్పించడమే ఇన్ఫర్మేషన్ యాక్ట్- 2005 ముఖ్య ఉద్దేశమని డీఆర్ఓ కే.మోహన్ రావు పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని ప్రత్యేక సమావేశ మందిరంలో ఇన్ఫర్మేషన్ యాక్ట్ -2005 అనే అంశంపై జిల్లా అధికారులతో అవేర్నెస్ ప్రోగ్రాంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డీఆర్ఓ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశ ప్రజలకు వివిధ ప్రభుత్వ సంస్థల యంత్రాంగాలకు సంబంధిం చిన సమాచారాన్ని తెలుసుకునే హక్కు సమాచార హక్కు చట్టం కల్పించడం జరిగిందని తెలిపారు. సమాచార హక్కుకు సంబంధించిన నియమ నిబంధనలు విధివిధానాలను ఈ చట్టం నిర్దేశిస్తుంది. ఈ చట్టంలో ఆరు భాగాలు 31 సెక్షన్లు ఉన్నాయని తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సహాయ ప్రజా సమాచార అధికారి (ఏపీఐఓ) ప్రజా సమాచార అధికారి (పీఐఓ), అపిలేట్ అధికారి పేర్లను ప్రతీ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టానికి సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయాలని, అలాగే సమాచార హక్కు చట్టానికి సంబంధించి రిజిస్టర్లను నిర్వహించాలని తెలిపారు. గతంలో లేకపోయినా ఇప్పటినుండి అయినా కార్యాలయంలో బోర్డులను, రిజిస్టర్లను పక్కాగా నిర్వహించేలా చూడాలని ఆదేశించారు.అనంతరం రిటైర్డ్ తహసీల్దార్ రఘుపతి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 కింద ఎవరైనా ఏదైనా అడగవచ్చునని, దానికి సంబంధించి ఐదు రోజులలో వివరణ ఇవ్వాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ నియంత్రణలోని కార్యాలయాలు సెక్షన్ టు పరిధిలోకి వస్తాయని తెలిపారు. సమాచారం హక్కు చట్టం అనగా రికార్డులు పత్రాలు అభిప్రాయాలు సలహాలు ఉత్తర్వులు డేటా అమలులో ఉన్న మరి చట్టం ప్రకారం ప్రభుత్వ యంత్రాంగం సంపాదించదగిన ఏ ప్రైవేటు సంస్థకు సంబంధించిన సమాచారమైన సెక్షన్ (2) ఎఫ్ కింద వస్తుందని తెలిపారు. పౌర సమాచార అధికారి నుండి నిర్ణీత సమయంలో సమాచారం అందని మరియు పౌర సమాచార అధికారి తీసుకున్న నిర్ణయంతో అసంతృప్తి చెందినవారు ఈ కాల పరిమితి ముగింపు తర్వాత లేక నిర్ణయం అందిన 30 రోజులలో సదరు పౌర సమాచార అధికారికి యంత్రములో సీనియర్ హోదాలో ఉన్న అధికారికి మొదటి ఆపిల్పు సెక్షన్ 19 (1) కింద అప్పీల్ ను సమర్పించుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఎమ్మార్వోలు, సమాచార హక్కు చట్టం 2005 చూస్తున్న అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పరకామణి కేసు త్వరలోనే దుష్ట చతుష్టయం జైలుకెళ్లడం ఖాయం



**తిరుపతి, నవంబర్ 29:** తిరుమల పరకామణి కేసుకు సంబంధించి టీడీపీ నేత, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. పరకామణి కేసు రాజీ తీర్మానం జరిగిన పాలకమండలి సమావేశంలో ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పక్కన కూర్చుని ఉన్న భూమన కరుణాకర్ రెడ్డి ఫోటోను ఈ సందర్భంగా పట్టాభి బయటపెట్టారు. నిజమైన దుష్ట చతుష్టయం వైవీ సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి, చెవిరెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిలే అంటూ కామెంట్స్ చేశారు. చోరీ బయటపడిన ఏప్రిల్ 19 నుంచే ఆ కేసును నీరు గార్చటానికి వీరందరూ పూనుకున్నారని ఆరోపించారు. అందుకే కేసు పెట్టేప్పుడే 379, 381 మాత్రమే పెట్టారని.. సెక్షన్ 409ని ఉద్దేశపూర్వకంగా పెట్టలేదని మండిపడ్డారు.జగన్ మోహన్ రెడ్డికి, వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడైన తిరుమల వన్ టౌన్ సీఐ కీలక పాత్ర పోషించారని ఆరోపించారు. ఏప్రిల్ 29న దొంగతనం బయటపడితే. మే 12న, మే 18న ఆస్తులు రాయించుకున్నారని. మే 30న చార్జిషీట్ వేశారన్నారు. జూన్ 19న టీటీడీ పాలకమండలి సమావేశంలో టేబుల్ అజెండాగా పెట్టారని ఆయన తెలిపారు. చార్జిషీట్ వేయక ముందే ఆస్తులు ఎలా రాయించుకుంటారని ప్రశ్నించారు. పరకామణి చోరీ వెనుక వీరు లేకపోతే... ఇంత త్వరత్వరగా ఎందుకు స్పందించారని నిలదీశారు. టీటీడీ రూల్ నెంబర్ 159 ప్రకారం ఆస్తులు రాయించుకోవాలంటే 30 రోజుల ముందు పత్రికల్లో ప్రకటన ఇవ్వాలని. అలా ఏమీ జరగలేదని చెప్పుకొచ్చారు. టీటీడీ ఛైర్మన్‌గా భూమన కరుణాకర్ రెడ్డి అయిన వెంటనే లోక్ అదాలత్‌లో రాజీకి తీర్మానం చేశారని పట్టాభి అన్నారు.అలాగే.. భూమన కరుణాకర్ రెడ్డి, భూమన అభినయ్ రెడ్డి ఆస్తులు 2004లో తుడా ఛైర్మన్, 2006లో టీటీడీ ఛైర్మన్ కాక ముందు ఎంత? ఆ తరువాత ఎంత అనే వివరాలను మీడియా సమావేశంలో పట్టాభి వెల్లడించారు. 2004కు ముందు రెండు చిన్న ప్లాట్లు ఉన్న భూమన కరుణాకర్ రెడ్డికి ఆ తరువాత కోట్ల రూపాయలు విలువ చేసే ఎకరాలకు ఎకరాలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. భూమన కరుణాకర్ రెడ్డి, అభియనయ్ రెడ్డిల ఎన్నికల అఫిడవిట్‌లో ఆస్తులు కొన్న సంవత్సరాలను చూడమ ంటూ మీడియాకు చూపించారు.అబద్ధాలను తడబడకుండా చెప్పే వైసీపీ స్కూళ్లకు ప్రిన్సిపాల్ జగన్ మోహన్ రెడ్డి అని... ఆయన శిక్షణలో వీరంతా తడబడకుండా అబద్ధాలు చెప్పటంలో దిట్టలు అయ్యారంటూ ఎద్దేవా చేశారు. పరకామణి కేసులో ఫిర్యాదుదారుడు సతీష్ హత్యవెనుక భూమన పాత్ర ఉందని... నిజాలు బయటకు రాకూడదనే అతన్ని హత్య చేశారని ఆరోపించారు. అతి త్వరలోనే ఘోరానికి పాల్పడిన దుష్టచతుష్టయం జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. 'భూమన నువ్వు నైలు నదిలో ఉన్న ముసళ్లను కాదు... జైలు సెల్‌లో దోమలను, సెల్‌లోని గోడలకు ఉన్న బల్లులను లెక్కిస్తువులే సిద్ధంగా ఉండు' అంటూ పట్టాభి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# హిట్‌మ్యాన్ విధ్వంసం షురూ 3 మ్యాచ్‌లలో 11 రికార్డులు

హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ మరోసారి మైదానంలోకి దిగడానికి సిద్ధమవుతున్నాడు. నవంబర్ 30 నుంచి ప్రారంభమవుతున్న సౌతాఫ్రికా వన్డే సిరీస్‌లో ఓపెనర్‌గా తనదైన శైలిలో రాణించడానికి రోహిత్ సిద్ధంగా ఉన్నాడు. రాంచీలో ఇప్పటికే తీవ్రంగా ప్రాక్టీస్ చేసిన రోహిత్, ఆస్ట్రేలి యాతో జరిగిన గత వన్డే సిరీస్ లాగే ఈ సిరీస్‌లో కూడా మెరుపులు మెరిపించే అవకాశం ఉంది. కేవలం మూడు మ్యాచ్‌ల ఈ వన్డే సిరీస్ రోహిత్ శర్మకు ఎంతో ప్రత్యేకంగా నిలవనుంది. ఎందుకంటే ఈ సిరీస్‌లో ఏకంగా 5 మెయిన్ రికార్డులు, 11 అద్భుతమైన ఘనతలు సాధించే అవకాశం ఉంది.టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ రాబోయే సౌతాఫ్రికా వన్డే సిరీస్‌లో ఏకంగా 5 ముఖ్యమైన ప్రపంచ రికార్డులను అధిగమించే అవకాశం ఉంది. ఈ సిరీస్‌లో 98 పరుగులు చేస్తే, రోహిత్ అంతర్జాతీయ క్రికెట్‌లో 20,000 పరుగులు పూర్తి చేసిన ఆటగాళ్ల జాబితాలో చేరతాడు.




అలాగే, వన్డే ఫార్మాట్‌లో అత్యధిక సిక్సర్లు (351) కొట్టిన పాకిస్తాన్ దిగ్గజం షాహిద్ అఫ్రిది రికార్డును బద్దలు కొట్టడానికి రోహిత్‌కు కేవలం 7 సిక్సర్లు మాత్రమే అవసరం. ఓపెనర్‌గా ఇప్పటివరకు 15,787 పరుగులు చేసిన రోహిత్, మరో 213 పరుగులు చేస్తే 16,000 పరుగుల మార్క్‌ను చేరుకుంటాడు. ముఖ్యంగా ఓపెనర్‌గా క్రిస్ గేల్ (338 సిక్సర్లు) రికార్డును అధిగమించడానికి 8 సిక్సర్లు, ఓపెనర్‌గా అత్యధిక వన్డే సెంచరీలు సాధించిన ఏకైక భారతీయుడిగా నిలవడానికి ఒక సెంచరీ అవసరం.ఈ సిరీస్‌లో రోహిత్ శర్మ స్వదేశంలో, సౌతాఫ్రికాపై అనేక అరుదైన ఘనతలు సాధించగలడు. సౌతాఫ్రికా పై మరో 27 పరుగులు చేస్తే, ఆ జట్టుపై 2,000 అంతర్జాతీయ పరుగులు పూర్తి చేస్తాడు. అలాగే ఈ జట్టుపై అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డుకు మరో 7 సిక్సర్లు దూరంలో ఉన్నాడు. భారత గడ్డపై వన్డే ఫార్మాట్‌లో 5,000 పరుగులు పూర్తి చేయడానికి రోహిత్‌కు 133 పరుగులు అవసరం. ఈ ఘనత సాధించిన మూడో భారతీయ ఆటగాడు అవుతాడు.హిట్ మ్యాన్ జట్టు విజయాలలో కూడా తన మార్క్ చూపించబోతున్నాడు. భారత్ గెలిచిన అంతర్జాతీయ మ్యాచ్‌లలో 12,000 పరుగులు పూర్తి చేయడానికి అతనికి కేవలం 30 పరుగులు అవసరం. ఈ ఘనత సాధించిన తొలి ఆసియా ఓపెనర్ అవుతాడు. అంతేకాకుండా, సౌతాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా దేశాలపై వన్డేల్లో 5,000 పరుగులు పూర్తి చేయడానికి రోహిత్ 36 పరుగులు దూరంలో మాత్రమే ఉన్నాడు. ఈ రికార్డులన్నీ ఈ సిరీస్‌ను రోహిత్ శర్మకు ఒక చారిత్రక ఘట్టంగా మార్చనున్నాయి.

# మరోసారి విఫలమైన అభిషేక్ శర్మ పంజాబ్ ఓటమి

ప్రపంచ నంబర్ వన్ టీ20 బ్యాటర్ అభిషేక్ శర్మ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2025)లో మరోసారి విఫలమ య్యారు. పంజాబ్ జట్టుకు నాయకత్వం వహిస్తున్న అభిషేక్ శర్మ.. వరుసగా రెండవ మ్యాచ్‌లో బ్యాటింగ్‌తో ఆకట్టు కోలేక పోయాడు. శుక్రవారం (నవంబర్ 28) హైద రాబాద్‌లోని జింఖానా మైదానంలో హర్యానాతో జరిగిన మ్యాచ్ లో.. 208 పరుగుల లక్ష్య ఛేదనలో అతను భారీ స్కోర్ చేయాల్సి ఉండగా కేవలం 6 పరుగులకే ఔటయ్యాడు. ఇక పూర్తి వివరాల్లోకి వెళ్తే..దేశవాళీ టి20 క్రికెట్ టోర్నమెంట్ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2025లో హర్యా నా జట్టు 'సూపర్ ఓవర్'లో పంజాబ్‌పై విజయం సాధించింది. పంజాబ్ కెప్టెన్ అభిషేక్ శర్మను విజయవంతంగా అడ్డు కున్న హర్యానా జట్టు ఈ టోర్నీలో తొలి విజ యాన్ని ఖాతాలో వేసుకుంది. 'సూపర్ ఓవర్' లో తొలు త బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ జట్టును హర్యానా పేస్ బౌలర్ అన్షుల్ కంబోజ్ హడలెత్తిం చాడు. మూడు బంతుల్లో ఒక పరుగు మాత్రమే



ఇచ్చి అభిషేక్ శర్మ (0), సాన్‌వీర్ సింగ్ (0)లను అవుట్ చేశాడు. దీంతో రెండు పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన హర్యానా తొలి బంతికే నిషాంత్ (4 నాటౌట్) ఫోర్ కొట్టడంతో విజయం సాధించి ంది.అంతకుముందు టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన హర్యానా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 207 పరుగులు చేసింది. కెప్టెన్ అంకిత్ కుమార్ (26 బంతుల్లో 51), నిశాంత్ (32 బంతుల్లో 61) అర్ధశతకాలతో రాణించారు. పంజాబ్ బౌలర్లలో అశ్వని కుమార్ 3 వికెట్లు పడగొట్టాడు. అనంతరం ఛేదనలో పంజాబ్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి సరిగ్గా 207 పరుగులు చేసింది. దీంతో మ్యాచ్ సూపర్ ఓవర్ కు వెళ్లింది. పంజాబ్ బ్యాటర్లలో ఓపెనర్ అభిషేక్ శర్మ (6) విఫలం కాగా... అన్‌మోల్‌ప్రీత్ సింగ్ (37 బంతుల్లో 81) ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. హర్యానా బౌలర్లలో అన్షుల్ కంబోజ్, యుజువేంద్ర చహల్, సామంత్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. ఈ మ్యాచ్ లోనే రెండుసార్లు అభిషేక్‌ను అవుట్ చేయడంతో పాటు పరుగులు కట్టడి చేసిన హర్యానా బౌలర్ అన్షుల్ కంబోజ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

# గంభీర్ ఎమోషనల్ అయితే కష్టమే

సౌతాఫ్రికాతో జరిగిన సొంతగడ్డపై టెస్ట్ సిరీస్‌లో భారత్ 0-2తో వైట్‌వాష్ కావడంతో, శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని టెస్ట్ జట్టు ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ భవిష్యత్తుపై తీవ్ర చర్చ జరుగుతోంది. టీమిండియా అన్ని విభాగాల్లో విఫలమవడంతో, గంభీర్ కోచింగ్ శైలిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో సౌతాఫ్రికా దిగ్గజ ఆటగాడు ఏబీ డివిలియర్స్, రవిచంద్రన్ అశ్విన్‌తో తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆటగాడిగా గంభీర్ ఎమోషనల్ అవతార్ తనకు తెలుసని, కోచ్‌గా కూడా డ్రెస్సింగ్ రూంలో అదే భావోద్వేగాలను కొనసాగిస్తే అది జట్టుకు మంచిది కాదని డివిలియర్స్ బాంబ్ పేల్చారు. సౌతాఫ్రికా తరఫున ఆడిన గొప్ప ఆటగాళ్లలో



ఒకరైన ఏబీ డివిలియర్స్, కోచ్‌గా గౌతమ్ గంభీర్ నాయకత్వ శైలి గురించి తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. "భారత జట్టు గురించి చెప్పాలంటే ఇది నిజంగా కష్టం. నాయకత్వ విషయంలో (గౌతమ్ గంభీర్) ఎలా ఉంటారో నాకు తెలియదు. ఆటగాడిగా అతను చాలా ఎమోషనల్ వ్యక్తి అని నాకు తెలుసు. ఒకవేళ డ్రెస్సింగ్ రూమ్‌లో కోచ్‌గా కూడా అతను అదే విధంగా ఎమోషనల్‌గా ఉంటే, అది సాధారణంగా జట్టుకు మంచిది కాదు" అని డివిలియర్స్ అన్నారు.అయితే తెరవెనుక గంభీర్ ఎలాంటి కోచ్ లేదా నాయకుడు అనే విషయం తనకు తెలియదని, ఏది సరైనది, ఏది తప్పు అని చెప్పలేనని కూడా డివిలియర్స్ స్పష్టం చేశారు. సౌతాఫ్రికాతో జరిగిన సొంతగడ్డపై టెస్ట్ సిరీస్‌లో భారత్ 0-2తో వైట్‌వాష్ కావడంతో, శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని టెస్ట్ జట్టు ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ భవిష్యత్తుపై తీవ్ర చర్చ జరుగుతోంది. టీమిండియా అన్ని విభాగాల్లో విఫలమవడంతో, గంభీర్ కోచింగ్ శైలిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.సౌతాఫ్రికాతో జరిగిన సొంతగడ్డపై టెస్ట్ సిరీస్‌లో భారత్ 0-2తో వైట్‌వాష్ కావడంతో, శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని టెస్ట్ జట్టు ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ భవిష్యత్తుపై తీవ్ర చర్చ జరుగుతోంది. టీమిండియా అన్ని విభాగాల్లో విఫలమవడంతో, గంభీర్ కోచింగ్ శైలిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.కొంతమంది ఆటగాళ్లకు మాజీ ఆటగాడు కోచ్‌గా ఉండటం సౌకర్యంగా ఉంటుంది, మరికొందరికి ఆటకు సంబంధం లేని అనుభవజ్ఞుడైన కోచ్ కంఫర్ట్‌గా ఉంటారని ఆయన వివరించారు. రవిచంద్రన్ అశ్విన్, గంభీర్, సౌతాఫ్రికా కోచ్ శుక్రి కాన్రాడ్?ల విభిన్న కోచింగ్ శైలులే సిరీస్ ఫలితాన్ని ప్రభావితం చేశాయా అని డివిలియర్స్‌ను అడిగారు. "ఇది కష్టమైన ప్రశ్న, ఎందుకంటే నేను శుక్రి కింద ఎప్పుడూ ఆడలేదు అలాగే గౌతమ్ గంభీర్, మోర్నే మోర్కెల్, ర్యాన్ టెన్ డోస్చేట్ ఉన్న భారత డ్రెస్సింగ్ రూమ్‌లో కూడా నేను లేను. టీమ్‌లో అది గొప్పగా కనిపిస్తుంది, కానీ తెరవెనుక పరిస్థితి ఎలా ఉందో నాకు తెలియదు" అని డివిలియర్స్ చెప్పారు.తాను గ్యారీ కిర్‌స్టన్ వంటి మాజీ ఆటగాడి కింద ఆడటం చాలా ఇష్టమని, ఇది కొందరు ఆటగాళ్లకు ఉత్సాహం ఇస్తుందని డివిలియర్స్ తెలిపారు. భారత జట్టు అన్ని విభాగాల్లో పదేపదే తప్పులు చేయడంతో సౌతాఫ్రికా చేతిలో ఘోరంగా ఓటమి పాలైంది. ఈ ఓటమి నేపథ్యంలో గౌతమ్ గంభీర్ కోచింగ్ శైలి, జట్టు ఎంపికపై నిరంతరంగా విమర్శలు కొనసాగుతున్నాయి.

# ఈక్విటీగా రీట్స్ పునఃవర్గీకరించిన సెబీ


రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్స్ (రీట్స్)ను ఈక్విటీ సంబంధిత సాధనాలుగా శుక్రవారం మార్కెట్ రెగ్యులేటర్ సెబీ పునఃవర్గీకరించింది. వచ్చే ఏడాది మొదలు ఈ మార్పు అమల్లోకి రానున్నది. మ్యూచువల్ ఫండ్స్ (ఎంఎఫ్), స్పెషలైజ్డ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్ (ఎస్ఐఎఫ్‌లు) ద్వారా మరింత ఎక్కువమంది రీట్స్ పెట్టుబడుల్లో భాగం కావాలన్న లక్ష్యమే సెబీ నిర్ణయం వెనుక కనిపిస్తున్నది. అయినప్పటికీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్స్ (ఇన్విట్స్) మాత్రం హైబ్రిడ్ సాధనాలుగానే కొనసాగనున్నాయి. 'జనవరి 1, 2026 నుంచి మ్యూచువల్ ఫండ్స్, స్పెషలైజ్డ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్ ద్వారా రీట్స్‌లోకి వెళ్లే పెట్టుబడులు.. ఈక్విటీ సంబంధిత సాధనాల్లోకి వచ్చిన పెట్టుబడులుగానే పరిగణిస్తారు' అని ఓ తాజా సర్క్యులర్‌లో సెబీ పేర్కొన్నది.కాగా, డిసెంబర్ 31దాకా డెట్ స్కీములు, ఎస్ఐఎఫ్ వ్యూహాల ద్వారా వచ్చే రీట్ పెట్టుబడులకు జనవరి 1 నుంచి వచ్చే మార్పు నుంచి




మినహాయింపు ఉండనున్నది. ఈ పెట్టుబడులను ప్రస్తుత నిబంధనల ప్రకారమే చూస్తామని సెబీ వెల్లడించింది. అయితే ఏఎంసీలు మార్కెట్ పరిస్థితులనుబట్టి, మదుపరుల ప్రయోజనాల ఆధారంగా క్రమేణా ఆ పెట్టుబడులను ఉపసంహరించుకోవచ్చు. ఈ మేరకు అప్‌డేట్ అయిన స్క్రిప్ వర్గీకరణ జాబితాను మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీ యాంఫీ తమ భాగస్వాములందరికీ తెలియజేయనున్నది. ఇక వచ్చే ఏడాది జూలై 1 నుంచి ఈక్విటీ సూచీలకు రీట్స్ కూడా తోడవనున్నాయన్న సంగతి విదితమే.సామాజిక మాధ్యమాల్లో.అన్ని రెగ్యులేటెడ్ సంస్థలు, వారి ఏజెంట్లు తమతమ సామాజిక మాధ్యమాల్లోని హోమ్ పేజీపై నమోదిత పేరు, రిజిస్ట్రేషన్ నెంబర్లను తప్పకుండా ప్రముఖంగా చూపాలని సెబీ స్పష్టం చేసింది. కొన్ని అక్రమాలకు దారితీస్తుండటంతోనే ఈ మేరకు ఆయా సంస్థలకు సూచించింది. సోషల్ మీడియాపై వచ్చే సమాచారం సెబీ రెగ్యులేటెడ్ వ్యక్తులదా? లేక అన్‌రిజిస్టర్డ్ వ్యక్తులదా? అని తెలుసుకోవాల్సిన అవసరాన్ని గుర్తించే సెబీ ఈ ప్రతిపాదనల్ని చేసినట్టు చెప్తున్నారు. ఇన్వెస్టర్లు తప్పుదోవపట్టకుండా కూడా ఇది పనికొస్తుందని సెబీ భావిస్తున్నది. ఇక మదుపరుల ప్రయోజనాలకు పెద్దపీట వేయడంలో రాజీపడే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా సెబీ తెలిపింది.డ్రోన్‌ఆచార్యపై నిషేధంఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) ప్రొసీడింగ్స్ దుర్వినియోగం, మోసపూరిత కార్పొరేట్ ప్రకటనలకుగాను డ్రోన్‌ఆచార్య ఏరియల్ ఇన్నోవేషన్స్ లిమిటెడ్ (డీఏఐఎల్), దాని ప్రమోటర్లు, మరికొందరిని సెక్యూరిటీస్ మార్కెట్ల నుంచి రెండేండ్లదాకా సెబీ నిషేధించింది. అంతేగాకుండా రూ.75 లక్షలదాకా జరిమానాలనూ విధించింది. కంపెనీ ప్రమోటర్లుగానేగాక, ఎండీగా ఉన్న ప్రతీక్ శ్రీవాత్సవ, సీఎఫ్‌వోగా ఉన్న నిఖితా శ్రీవాత్సవపై రూ.20 లక్షల చొప్పున ఫైన్ పడింది. ఇక డీఏఐఎల్‌తోపాటు , ఇన్‌స్టాఫిన్ ఫైనాన్షియల్ అడ్వైజర్స్ ఎల్‌ఎల్‌పీ, సందీప్ ఘూటేలపై రూ.10 లక్షల చొప్పున జరిమానా వేసింది. మరో రూ.5 లక్షల ఫైన్ మైక్రో ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్‌పై సెబీ విధించింది. 2022 డిసెంబర్ 23న బీఎస్ఈ ఎస్ఎంఈ వేదికపై డీఏఐఎల్ ఈక్విటీ షేర్లు నమోదయ్యాయి. ఐపీవో ద్వారా రూ.33.96 కోట్లను ఇన్వెస్టర్ల నుంచి ఈ సంస్థ సమీకరించింది. అయితే మదుపరులు షేర్లను కొనేందుకు తప్పుడు ప్రకటనలు ఇచ్చారని, తద్వారా లేని డిమాండ్‌ను సృష్టించారని సెబీ అంటున్నది.

# కాస్త పెట్టుబడి పెట్టగలిగితే భారీ డిమాండ్

మీ దగ్గర రూ.5 నుంచి రూ.10 లక్షల పెట్టుబడి పెట్టే అంత సామర్థ్యం ఉంటే.. మంచి డిమాండ్ ఉన్న ఓ బిజినెస్ ఐడియా గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. చాలా మంది దగ్గర డబ్బు ఉంటుంది. కానీ, ఏ బిజినెస్ చేయాలో అవగాహన ఉండదు. దాదాపు ప్రతి పనికి అనుభవం ఉండాలి. ఆ పనిలో ఒక స్థాయికి చేరుకున్న తర్వాత వ్యాపారం చేయాలంటారు. కానీ, కొన్ని వ్యాపారాలకు అలాంటి అనుభవం అవసరం లేదు. అందులో ఒకటి సెంట్రింగ్ బిజినెస్.నిర్మాణ రంగం ఎప్పుడూ మూడు పువ్వులు ఆరు గాయాలుగా కళకళలాడుతూ ఉంటుంది. ఆ రంగంలో ఒక భాగంగా ఉండే సెంట్రింగ్ చేస్తూ రెండు చేతులా సంపాదించుకోవచ్చు. పైగా ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇళ్లు కూడా




లబ్ధిదారులకు మంజూరు కావడంతో దాదాపు ప్రతి చోటా కొత్త ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం అయ్యాయి. కొత్తగా సెంట్రింగ్ బిజినెస్ మొదలు పెట్టాలంటే ఇదే సరైన సమయం. ఎందుకంటే ఇప్పటికే ఉన్న సెంట్రింగ్ సెక్టార్ డిమాండ్‌ను తీర్చలేకపోతుంది. సెంట్రింగ్ లేక చాలా ఇళ్ల నిర్మాణం ఆలస్యం అవుతోంది.అందుకే ఓ రూ.5 లక్షలతో నాలుగు గదుల ఇంటికి సరిపడా సెంట్రింగ్ మెటీరియల్ (ఐరన్ షీట్లు, పిల్లర్ బాక్సులు, కర్రలు) కొనుగోలు చేసి, ఓ మంచి సెంట్రింగ్ మేస్త్రీ, కొంత మంది హెల్పర్స్‌ను మాట్లాడుకొని.. సెంట్రింగ్ బిజినెస్ మొదలుపెట్టొచ్చు. మీరు చేయాల్సిందల్లా.. ఇంటి యజమానితో కాంట్రా క్ట్ మాట్లాడు కోవడం, మేస్త్రీ, హెల్పర్స్‌కు రోజువారి వేతనాలు ఇస్తే సరిపోతుంది. కొన్ని నెలల్లోనే మీ పెట్టుబడి వచ్చేసి, ఆ తర్వాత లాభాలు పొందవచ్చు. పైగా మీరు కొన్న సెంట్రింగ్ మెటీరియల్ పాడైయ్యేది కాదు. ముందు ఒక ఇంటికి సరిపడ మెటీరియల్ కొని, ఆ తర్వాత వచ్చే రాబడితో మెటీరియల్ పెంచుకుంటూ పోతే సెంట్రింగ్ సామ్రాజ్యాన్ని స్థాపించవచ్చు.

# క్రెడిట్ కార్డ్ స్కామ్‌తో పోగొట్టుకున్న డబ్బులు పొందడం ఎలా

డిజిటల్ చెల్లింపులు పెరగడం, రోజువారీ ఖర్చుల కోసం ఎక్కువ మంది కార్డులపై ఆధారపడటం వలన క్రెడిట్ కార్డ్ స్కామ్‌లు సర్వసాధారణం అయిపోతున్నాయి. చాలా మంది తమ డబ్బును నష్టపోతున్నారు. అలాంటి సమయాల్లో ఆర్బీఐ నిబంధనలు అనుసరిస్తూ.. కొన్ని పద్ధతులు పాటిస్తే పోగొట్టుకున్న డబ్బు తిరిగి మీ చేతికి వచ్చే అవకాశం ఉంది. ఇంతకీ ఏం చేయాలంటే.కార్డ్‌ను వెంటనే బ్లాక్ చేయండి క్రెడిట్ కార్డ్ స్కామ్ జరిగిందని మీరు గమనిస్తే ఫస్ట్ చేయాల్సిన పని తదుపరి నష్టాన్ని ఆపడం. మీరు అనుమానాస్పద లావాదేవీని చూసిన వెంటనే మీ క్రెడిట్ కార్డును బ్లాక్ చేయండి. మీరు దీన్ని బ్యాంక్ మొబైల్ యాప్, నెట్ బ్యాంకింగ్ పేజీ లేదా 24ఐ7 కస్టమర్ కేర్ నంబర్ ద్వారా సులభంగా చేయవచ్చు.ఫిర్యాదు దాఖలు చేయండి కార్డ్ బ్లాక్ చేసిన తరువాత మోసపూరిత లావాదేవీ గురించి మీ బ్యాంకుకు తెలియజేయండి. చాలా బ్యాంకులు వివాద ఫారమ్




నింపమని మిమ్మల్ని అడుగుతాయి. ఈ ఫారమ్‌లో సాధారణంగా లావాదేవీ మొత్తం, తేదీ, , మీరు చెల్లింపును ఆమోదించలేదని నిర్ధారించే రాతపూర్వక ప్రకటన వంటి వివరాలు అవసరం. దర్యాప్తు ప్రారంభించడానికి ఈ దశ చాలా అవసరం.అన్ని అధికారిక ప్లాట్‌ఫామ్‌లపై ఫిర్యాదులు చేయండిమీ కేసును బలోపేతం చేయడానికి, మీ ఫిర్యాదును అన్ని అధికారిక మార్గాల్లో నమోదు చేయండి. ఇందులో బ్యాంక్ కస్టమర్ కేర్, ఫిర్యాదు నిర్వహణ వ్యవస్థ, మీ సమీప పోలీస్ స్టేషన్‌లో అధికారిక నమోదు చేయండి. క్రెడిట్ కార్డ్ మోసాల వల్ల డబ్బు పోతే, %=దీ×% నిబంధనల ప్రకారం దాన్ని తిరిగి పొందవచ్చు. వెంటనే కార్డును బ్లాక్ చేసి, బ్యాంకుకు ఫిర్యాదు చేయండి. అనంతరం %=దీ×% ఫిర్యాదు నిర్వహణ వ్యవస్థ, పోలీసులకు తెలియజేయండి. అన్ని లావాదేవీ రికార్డులను భద్రపరచడం ద్వారా మీ డబ్బును తిరిగి పొందే అవకాశాలు పెరుగుతాయి.సమయం, తేదీ, మొత్తం, మోసం ఎలా జరిగింది వంటి వివరాలను అందించడం వలన వేగవంతమైన చర్య తీసుకోవడానికి సహాయపడుతుంది.ప్రతి రికార్డును సేవ్ చేయండిమోసానికి సంబంధించిన ప్రతి సమాచారాన్ని సేవ్ చేయండి. ఇందులో టెక్స్ట్ అలర్ట్‌లు, కాపీలు, లావాదేవీ స్క్రీన్‌షాట్‌లు, బ్యాంకుతో ఇమెయిల్‌లు ఉంటాయి. ఈ రికార్డులు మీ క్లెయిమ్‌కు మద్దతు ఇవ్వడంలో, బ్యాంక్ నిబంధనలు, నియమాలను బట్టి మీ డబ్బును తిరిగి పొందడంలో సహాయపడతాయి.

# ‘డిస్కవర్ ఆంధ్ర’ డాక్యుమెంటరీ

## సాయి దుర్గా తేజ్, నవదీప్ సారథ్యంలో డాక్యుమెంటరీ రూపకల్పన

**ప్రాజెక్టుకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, అటవీ శాఖ పూర్తి సహకారం**

**మన సంస్కృతి, ప్రకృతిని కాపాడుకోవాలని పిలుపునిచ్చిన సాయి తేజ్**




ఆంధ్రప్రదేశ్‌లోని అద్భుతమైన ప్రకృతి అందాలు, అటవీ సంపదను ప్రపంచానికి పరిచయం చేసే లక్ష్యంతో ‘డిస్కవర్ ఆంధ్ర’ అనే డాక్యుమెంటరీ తెరకెక్కుతోంది. శ్రీకాంత్ మన్నెపురి దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాజెక్టుకు సుప్రీం హీరో సాయి దుర్గా తేజ్, యంగ్ హీరో నవదీప్ సారథ్యం వహిస్తున్నారు. ఏపీ అటవీ శాఖ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహకారంతో రూపొందుతున్న ఈ డాక్యుమెంటరీ టైటిల్ గ్లింప్స్‌ను తాజాగా విడుదల చేశారు.
ఈ సందర్భంగా సాయి దుర్గా తేజ్ మాట్లాడుతూ, మన సంస్కృతిని, ప్రకృతిని మనమే కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని పిలుపునిచ్చారు. “మన చుట్టూ ఇన్ని అద్భుతాలు ఉన్నాయా అని ఈ డాక్యుమెంటరీ చూస్తే తప్పక అనిపిస్తుంది. పర్యావరణ పరిరక్షణ కోసం 2020లో ‘గ్రీన్ పాస్’ అనే ఎన్జీవో ప్రారంభించాను. నా ‘రిపబ్లిక్’ సినిమాలో కూడా ఇదే అంశాన్ని చర్చించాం. ఈ డాక్యుమెంటరీకి మణిశర్మ మ్యూజిక్ అందించడం సంతోషంగా ఉంది. ఇలాంటి మంచి ప్రయత్నాలకు ప్రేక్షకులు, మీడియా మద్దతుగా నిలవాలి” అని కోరారు.
హీరో నవదీప్ మాట్లాడుతూ.. ఈ డాక్యుమెంటరీకి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహకారం ఎలా లభించిందో వివరించారు. “ఆంధ్రలోని వైల్డ్‌లైఫ్‌ను ప్రపంచానికి చూపించాలనే తన కోరికను సాయి తేజ్ నాతో పంచుకున్నారు. నేను వెంటనే ఈ విషయాన్ని పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకెళ్లాను. ఆయన తక్షణమే స్పందించి, ప్రాజెక్టుకు అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించేలా చూశారు. 72 నిమిషాల నిడివితో శ్రీకాంత్ రూపొందించిన ఈ డాక్యుమెంటరీ చూసి మన రాష్ట్రంలో ఇన్ని అద్భుతాలు ఉన్నాయా అని అందరూ ఆశ్చర్యపోతారు” అని తెలిపారు.
పడాల సురేందర్ రెడ్డి, శ్రావ్య కూనం సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ డాక్యుమెంటరీ, ఏపీలోని అద్భుతమైన ప్రాంతాలను వెలుగులోకి తీసుకురావాలనే లక్ష్యంతో రూపొందుతోంది.

# ఆంధ్రా కింగ్ నువ్వే అనగానే టెన్షన్ పడ్డాను: ఉపేంద్ర



రామ్ పోతినేని కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం %-%ఆంధ్రా కింగ్ తాలూకా%-%. ఈనెల 28న విడుదలైన ఈ చిత్రం విమర్శకుల నుండి సానుకూల సమీక్షలను అందుకుంది. మహేష్ బాబు పి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో శాండల్‌వుడ్ స్టార్ ఉపేంద్ర కీలక పాత్రలో నటించారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. ఈరోజు హైదరాబాద్‌లో నిర్మాతలు విజయోత్సవ సభను నిర్వహించారు.సక్సెస్ మీట్ లో ఉపేంద్ర మాట్లాడుతూ.. తనపై తెలుగు ప్రజల అపారమైన ప్రేమాభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపేంద్ర మాట్లాడుతూ -%--%ఈ ఆఫర్ రాగానే థ్రిల్లయ్యాను. ఎందుకంటే ఇది బలమైన భావోద్వేగాలతో నిండి ఉంది. నాకు ఉన్న ఏకైక ఆందోళన టైటిల్ గురించి. నేను ఆంధ్రా కింగ్ అని మేకర్స్ అన్నారు. దానికి టెన్షన్ పడ్డాను. నేను %-%ఆంధ్రా కింగ్%-% ఎలా కాగలను? కానీ నేను వచ్చినప్పుడల్లా ఇక్కడి ప్రజలు నన్ను ముక్తకంఠంతో స్వాగతించారు, అందుకే నేను కింగ్‌లా ఫీలయ్యాను. తెలుగు ప్రేక్షకులు పెద్ద హృదయం కలిగి ఉన్నారు. గత 25 సంవత్సరాలుగా నాకు ఈ హృదయపూర్వక స్వాగతం లభిస్తున్నందుకు ఆనందంగా ఉన్నాను%--% అన్నారు.ఇలాంటి అవకాశం కల్పించిన మైత్రి మూవీ మేకర్స్ కు నేను నిజంగా కృతజ్ఞుడను అని ఉపేంద్ర అన్నారు. నా సహ నటులు, సాంకేతిక నిపుణులకు ధన్యవాదాలు. నా అభిమానులు సాగర్, మహాలక్ష్మి (రామ్-భాగ్యశ్రీ) లకు ఆయన బ్లెస్సింగ్స్ అందించారు. ప్రస్తుతం రామ్ , భాగ్యశ్రీ అమెరికాలో ఈ సినిమాను ప్రమోట్ చేస్తున్నారు.. కానీ నేను ఇక్కడే ఉన్నాను అని కూడా తెలిపారు. నిజానికి నేను స్టార్ ని కదా నన్ను యుఎస్ కి పంపాలి అంటూ సరదాగా జోక్ చేసారు ఉప్పీ.

# అనుకోకుండా వచ్చిన ఆఫర్..

## నా జీవితాన్నే మార్చేసింది: కృతి శెట్టి



‘ఉప్పెన’ చిత్రంతో తొలి సినిమాకే ఓవర్‌నైట్ స్టార్‌గా మారిన నటి కృతి శెట్టి, తాను సినీ రంగంలోకి అనుకోకుండా ఎలా అడుగుపెట్టిందీ ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఒకప్పుడు వరుస ఆఫర్లతో దూసుకెళ్లిన ఆమె, ప్రస్తుతం ఫ్లాపులతో సతమతమవుతూ తమిళ చిత్రాలపై దృష్టి సారించారు.తన కెరీర్ ఆరంభం గురించి కృతి మాట్లాడుతూ... “నేనొక కమర్షియల్ యాడ్ ఆడిషన్ కోసం స్టూడియోకి వెళ్లాను. ఆడిషన్ తర్వాత నన్ను తీసుకెళ్లడానికి నాన్న రావాల్సి ఉండగా, ఆయనకు కాస్త ఆలస్యమైంది. ఆ ఖాళీ సమయంలో పక్కనే ఉన్న మరో స్టూడియోలోకి వెళ్లాను. అక్కడ ఒక సినిమా ఆడిషన్స్ జరుగుతున్నాయి. నన్ను చూసిన యూనిట్ సభ్యులు సినిమాల్లో నటిస్తావా? అని అడిగారు. ఏం చెప్పాలో తెలియక మా అమ్మ నంబర్ ఇచ్చి వచ్చేశాను. వాళ్లు అమ్మకు ఫోన్ చేసి ఆడిషన్‌కు పిలిచారు. అలా అనుకోకుండా నాకు ‘ఉప్పెన’ సినిమాలో హీరోయిన్‌గా అవకాశం వచ్చింది. అంతా ఓ కలలా జరిగిపోయింది” అని వివరించారు.‘ఉప్పెన’ బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత కృతి శెట్టికి అవకాశాలు వెల్లువెత్తాయి. నానితో ‘శ్యామ్ సింగ రాయ్’, నాగచైతన్యతో ‘బంగార్రాజు’ చిత్రాలు పర్వాలేదనిపించినా, ఆ తర్వాత వచ్చిన ‘ది వారియర్’, ‘మాచర్ల నియోజకవర్గం’, ‘కస్టడీ’, ‘మనమే’ వంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా పడ్డాయి. దీంతో ఆమె కెరీర్ గ్రాఫ్ ఒక్కసారిగా పడిపోయింది. ప్రస్తుతం కొంత గ్యాప్ తీసుకున్న కృతి, కోలీవుడ్‌లో రెండు ప్రాజెక్టులతో బిజీగా ఉంది. ‘వా వాతియార్’, ‘లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ’ అనే చిత్రాల్లో నటిస్తోంది. ఈ సినిమాలపై తమిళ పరిశ్రమలో మంచి అంచనాలున్నాయి. ఈ చిత్రాలతోనైనా కృతి శెట్టి తిరిగి విజయాల బాట పడుతుందేమోనని ఆమె అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# వివరణ ఇచ్చినా కాజోల్ ను వదలని నెటిజన్లు...




బాలీవుడ్ నటి కాజోల్ వివాదంలో చిక్కుకున్నారు. ఓ టాక్ షోలో ఆమె పెళ్లి బంధంపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. పెళ్లికి కూడా ఎక్స్‌పైరీ డేట్ ఉండాలని, అవసరమైతే రెన్యూవల్ చేసుకునే ఆప్షన్ కూడా ఉంటే బాగుంటుందని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.
వివరాల్లోకి వెళ్తే, ఓ ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫార్మ్ కోసం కాజోల్, ట్వింకిల్ ఖన్నా కలిసి ఓ చర్చా కార్యక్రమానికి హోస్టులుగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల ప్రసారమైన ఎపిసోడ్‌కు నటులు విక్కీ కౌశల్, కృతి సనన్ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాజోల్.. “నచ్చని వారితో బలవంతంగా జీవించడం ఎందుకు? పెళ్లికి కూడా గడువు తేదీ ఉండాలి కదా” అని వ్యాఖ్యానించారు. దీనికి ట్వింకిల్ మద్దతు పలకగా, విక్కీ, కృతి మాత్రం ఈ అభిప్రాయాన్ని వ్యతిరేకించారు.ఈ వ్యాఖ్యలు క్షణాల్లో వైరల్ కావడంతో నెటిజన్లు కాజోల్, ట్వింకిల్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. వివాహ బంధం విలువను తగ్గించేలా మాట్లాడటం సరికాదని, బాధ్యతగల స్థానంలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సమాజంపై చెడు ప్రభావం చూపుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.విమర్శలు పెరగడంతో కాజోల్, ట్వింకిల్ స్పందించారు. షోలో సరదాగా జరిగిన సంభాషణను సీరియస్‌గా తీసుకోవద్దని కాజోల్ కోరారు. ఇది కేవలం హాస్యం కోసమేనని, మొదటి ఎపిసోడ్ నుంచే డిస్క్లైమర్ ఇస్తున్నామని ట్వింకిల్ వివరణ ఇచ్చారు. అయితే, వారి వివరణను కూడా నెటిజన్లు అంగీకరించడం లేదు. ముందు మాట్లాడి, తర్వాత సరదా అనడం సరికాదని, పబ్లిక్ ప్లాట్‌ఫార్మ్‌లపై మాట్లాడేటప్పుడు బాధ్యతగా ఉండాలని హితవు పలుకుతున్నారు.





# కార్తి అన్నగారు వస్తారు

## టీజర్.. ఎనర్జీ అదిరింది..!

కోలీవుడ్ స్టార్ కార్తి హీరోగా వస్తున్న కొత్త సినిమా టీజర్ రిలీజైంది. ఈ సినిమాకు తమిళ్ లో వా వాతియార్ అనే టైటిల్ పెట్టగా తెలుగులో అన్నగారు వస్తారు అనే పేరుని ఫిక్స్ చేశారు. నలన్ కుమారస్వామి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ వా వాతియార్ అదే అన్నగారు వస్తారు సినిమాను స్టూడియో గ్రీన్ బ్యానర్ లో కే.యి జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. అన్నగారు వస్తారు సినిమాలో కార్తి సరసన కృతి శెట్టి హీరోయిన్ గా నటిస్తుంది. సంతోష్ నారాయణన్ మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమా టీజర్ ని ఒక సాంగ్ బిట్ రూపంలో రిలీజ్ చేశారు.సినిమాలో పోలీస్ గా నటిస్తున్న కార్తీ అలా కార్ దిగి రాగానే అతనికి వెల్కం చెబుతున్న సందర్భంలో వెనుక మ్యూజిక్.. కార్తి గ్రేస్ ఫుల్ స్టెప్స్ అబ్బా ఫ్యాన్స్ కి అయితే సూపర్ అనిపించేస్తుంది.

# అఖండ-2 టీజర్ కు అదిరిపోయే రెస్పాన్స్




నటసింహం నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కలయికలో రూపొందుతున్న భారీ చిత్రం ‘అఖండ 2’ నుంచి పవర్ఫుల్ టీజర్ విడుదలైంది. ‘అఖండ 2 మ్యాసివ్ తాండవం’ పేరుతో విడుదలైన ఈ టీజర్‌కు ప్రేక్షకుల నుంచి, ముఖ్యంగా అభిమానుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. సోషల్ మీడియాలో ఈ టీజర్ ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉంది.
“చెడు ఎక్కడ జరిగినా దేవుడు ఏదో ఒక రూపంలో ప్రత్యక్షమవుతాడు.. బీ బ్రేవ్” అంటూ బాలకృష్ణ తనదైన శైలిలో చెప్పిన డైలాగ్ టీజర్‌కు హైలైట్‌గా నిలిచింది. టీజర్‌లోని యాక్షన్ సన్నివేశాలు, విజువల్స్, నేపథ్య సంగీతం సినిమాపై అంచనాలను భారీగా పెంచాయి. గతంలో సంచలన విజయం సాధించిన ‘అఖండ’ చిత్రానికి సీక్వెల్‌గా ఈ సినిమా తెరకెక్కుతోంది.

# నోబుల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో అల్లు అర్జున్ కూతురు అర్హ

## యంగెస్ట్ చెస్ ట్రైనర్‌గా నోబుల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ గారాలపట్టి అల్లు అర్హ చిన్న వయసులోనే అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. యంగెస్ట్ చెస్ ట్రైనర్‌గా అసాధారణ ప్రతిభ కనబరిచి నోబుల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించుకుంది. ఈ వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళ్తే, అల్లు అర్హ 30 చెస్ పజిల్స్‌ను పరిష్కరించడంలో ఏకంగా 50 మంది విద్యార్థులకు విజయవంతంగా శిక్షణ ఇచ్చింది.

Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com